# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




'ఒకే ఒక్కడు రేవంత్ రెడ్డి' పుస్తకావిష్కరణ


సంపుటి:13 | సంచిక:169 | శుక్రవారం | నవంబర్ 08, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana




## ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరించిన వైసీపీ !

**కృష్ణా-గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు**

**ఎన్నికలు ధర్మబద్ధంగా జరిగే అవకాశం లేదన్న పేర్ని నాని**

**అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలు బహిష్కరిస్తున్నామని ప్రకటన**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- ఎమ్మెల్సీ ఎన్నికలపై వైసీపీ నాయకత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కృష్ణా-గుంటూరు, తూర్పుగోదావరి-పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. దీనిపై మాజీ మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని ప్రకటిం చారు. ఎన్నికలు ధర్మబద్ధంగా జరిగే అవకాశం కనిపించడంలేదని వ్యాఖ్యానించారు. ఓటర్లు ప్రశాంతంగా బయటికి వచ్చి ఓటేసే పరిస్థితి లేదని అన్నారు. ఏపీలో అప్రజాస్వామిక పాలన నెలకొందని, కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణించాయని విమర్శిం చారు. ఈ నేపథ్యంలో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయరాదని వైసీపీ నిర్ణయించుకుం దని పేర్ని నాని స్పష్టం చేశారు.

# తప్పు చేయనప్పుడు తడబాటు దేనికి..?

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

" ఔను నిజం, ఔను నిజం ఔను నిజం, నీవన్నది,నీవన్నది, నీవన్నది,నీవన్నది నిజం, నిజంలేదు సుఖం, లేదు సుఖం,లేదు సుఖం జగత్తులో!బ్రదుకు వృథా, చదువు వృథా,కవిత వృథా! వృథా, వృథా!మనమంతా బానిసలం,గానుగలం, పీనుగలం!వెనుక దగా, ముందు దగా,కుడి యెడమల దగా, దగా!మనదీ ఒక బతుకేనా?కుక్కల వలె, నక్కల వలె!మనదీ ఒక బతుకేనా?సందులలో పందులవలె!నిజం సుమీ, నిజం సుమీ,నీవన్నది నిజం సుమీ! "

అని మహాప్రస్థానం లో శ్రీశ్రీ అన్నట్లు బెజవాడ ప్రెస్ క్లబ్ పరిస్థితి తయారైంది.





కొంతమంది స్వార్ధ పరుల స్వప్రయోజనాల కోసం సమాజంలో ఎంతో ఉన్నతంగా ఉండాల్సిన జర్నలిజాన్ని నీచమైన స్థితికి దిగజార్చి వేస్తున్నారు.ఈ ప్రక్రియలో కొంతమంది మేధావులు కూడా వీరి ఉచ్చులో పడి రొచ్చు పూసుకుని రోడ్డెక్కే పరిస్థితి తీసుకవస్తున్నారు.రాష్ట్ర విభజనకు ముందు వీరి దురాఘాతం బైటికి కనిపించక పోయింది.

రాష్ట్ర విభజన తరువాత జర్నలిస్టుల సంఘాల పేరుతో సంచులు నింపుకునే పరిస్థితి ఏర్పడింది. కారణం కుల మత వర్గ భేదాభిప్రాయాలు తెరమీదికి తెచ్చి కులాల కుంపట్ల మాటున కొంపలు కూల్చే పనులు చేస్తూ కోట్ల రూపాయల డబ్బు జర్నలిస్టుల సంక్షేమం కోసం ఖర్చు చేయకుండానే ప్రభుత్వాల కు బజాయిలు పడ్డారు.విభజన జరిగి పది సంవత్సరాలు జరిగిన రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏ సంఘం సక్రమంగా పనిచేసిందంటే ఎవరూ కూడా నోరుమే మొదపని స్థితి ఉంది.

ఇక సంఘాల పేరుతో గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అందిరిని సంక నాకిస్తూ వారు మాత్రం సన్మాలు సత్కరించటం చేస్తూ చంకలు గుద్దుకుని మెల్లగా సర్దుబాటు చేసుకుంటూ ఎవడైనా వేలెత్తి చూపితే వాడిది చిన్నది నాది పెద్దది మా తాతలు నేతులు నాకారు మేముకుడా అదే నాకుతున్నాం అంటూ మూతులు నాక్కుంటూ


మిగతా 2లో


**ఏపీ లో తెలంగాణ వారిదే పెత్తనమా..**
**తెలంగాణ లో ఏపీ వారిని అడుగుపెట్టనిస్తారా..**
**ఇదేనా ప్రెస్ క్లబ్ వ్యవహారం...**
**ప్రెస్ క్లబ్ అంటే కొందరిదా అందరిదా ..**
**ఓ వైపు ప్రెస్ మరో వైపు కుల సంఘాలుండొచ్చా..**
**వారు మాత్రమే సభ్యులా మిగిలిన వారు సభ్యులు కాదా ..**
**వారికేమైన ప్రత్యేక రాజ్యాంగం ఉందా..**
**లేక వారే నిర్ణయాధికారులా..**
**రెండు కోట్ల బకాయిలు ఎవరు కట్టాలి..**
**రాబడి ఎవరి ఏలుబడికి వెళ్ళింది..**
**చిన్న పత్రికలు అయితే వారు చెప్పిందే చిత్త మనాలా ..**
**దమ్ముంటే ఓ పత్రిక నడుపుతారా..**
**చిన్న పత్రికలు అంటే చిన్న చూపా..**
**మీరు మీ సభ్యులంతా నేషనల్, ఇంటర్నేషనల్ నా..**
**జగన్ వద్దు ..ఆ పాలసీలు కావాలి ..**
**ఇదే కదా కూటమిలో కుట్రలు..**
**చంద్రబాబు కు మచ్చతెచ్చేది ఇలానే కదా..**
**ప్రభుత్వం మారినా ..కొత్త సీసాలో పాత సార లానేనా..**
**ఇదేమి చిత్తశుద్ధి... ఇదేమి పెద్దరికం..**
**ఛీ.. ఛీ..సిగ్గుతెచ్చుకోండి ఇక నైనా...**

# రాష్ట్రంలో చీకటి పాలన నడుస్తోంది

**అన్నీ వ్యవస్థలు నాశనం అయ్యాయి..**

**అమ్మకు నిల్ నాన్నకు పుల్ ..**

**డీజీపీ పదవికోసం ఇలా అయితే ఎలా..**

**ఉపముఖ్యమంత్రే లా అండ్ ఆర్డర్ లేదంటుంటే...**

**రెడ్ బుక్ మీదగ్గరే కాదు అందరి దగ్గర ఉంది..**

**మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి**

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం తాడేపల్లి లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"– ఇలాంటి అన్యాయమైన పరిస్థితి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత చూడలేదు. ఇవాళ రాష్ట్రంలో చీకటి రోజులు నడుస్తున్నాయి.– ఎన్నికల్లో ఏం చెప్పారు? ఏం చేస్తున్నారు? రెండింటికీ సంబంధం లేకుండా పోయింది. అందుకని ప్రశ్నిం చే గొంతు ఉండకూడదని భావిస్తున్నారు.– అధికారంలోకి వస్తే సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ అన్నారు. 5 నెలలు గడిచాయి. సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ రెండూ లేవు. ప్రతి ఒక్క వర్గాన్ని మోసం చేశారు. 5 నెలలుగా ఈ ప్రభుత్వం మోసం చేయని సెక్షన్ ఏదీ లేదు. ప్రతి సెక్షన్‌ను మోసం చేయడమే కాకుండా, అన్ని వ్యవస్థలను నీరుగార్చారు. వ్యవస్థలను నాశనం చేశారు. ప్రతి క్వార్టర్ ముగియ గానే, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలి. కానీ మూడు క్వార్టర్లు వచ్చాయి. పిల్లలకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ .. విద్యాదీవెన ఇవ్వలేదు. పిల్లలు రోడ్డెక్కుతున్నారు. – కేవలం ఫీజు మాత్రమే కాకుండా, వసతి దీవెన ఇచ్చేవాళ్లం. విద్యా సంవత్సరం ముందు, ప్రతి ఏటా ఏప్రిల్‌లో ఇచ్చేవాళ్లం. ఇంకా విద్యా వ్యవస్థను నాశనం చేశారు. సీబీఎస్‌ఈ క్లోజ్ చేశారు. గోరుముద్ద పూర్తిగా



నిర్వీర్యం అయిపోయింది.– అమ్మ ఒడి గాలికెగిరిపోయింది. విద్యా వ్యవస్థ నీరుగారిపోయింది.వైద్య రంగాన్ని నాశనం చేశారు. ఆరోగ్యశ్రీ కింద బకాయిలు రూ.2400 కోట్లు దాటాయి.– 108, 104 సర్వీసులు నడవడం లేదు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ గాలికెగిరిపోయింది. గవర్నమెంట్ ఆస్పత్రుల్లో మందులు ఉన్నాయా? లేదా? పట్టించుకునే నాధుడే లేడు. ప్రతి రంగంలో కూడా.. విద్య, వైద్యం, వ్యవసాయం.. అన్నింటా సేవలు లేవు. పారదర్శకత ఊసే లేకుండా పోయింది.


మిగతా 2లో


# విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదు



**అయిదేళ్ల పాలనలో పోలవరంను ముంచారు..**

**అభివృద్ధిని అటకెక్కించారు**

**తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు**

**విద్యుత్ అంటూ ఏకంగా లక్షా 20వేల కోట్లు అప్పు చేశారు**

**భావ ప్రకటన అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ లు తనను, పవన్, అనితను సైతం వదలడం లేదు**

**ఇక వారందరి తాటా తీస్తాం**

**హద్దుదాటిన ప్రతిఒక్కరి అంతు చూడటం పక్కా**

**తాళ్లయిపాలెంలో జీఐఎస్ సబ్ స్టేషన్ సభలో చంద్రబాబు**

2

రాష్ట్రంలో విద్యుత్ శాఖలో రూ.6 వేల కోట్ల విలువైన పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ క్రమంలో అమరావతిలో విద్యుత్ సరఫరా కోసం 400/220 కేవీ గ్యాస్ ఇన్సు లేటెడ్ సబ్ స్టేషన్ (జీఐఎస్) సిఎం ప్రారంభించారు. రాష్ట్రంలో తొలిసారిగా తాళ్లాయపాలెంలో ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ ద్వారా 220/440 కేవీ ఏర్పాటు చేశారు. రాజధాని పునర్‌నిర్మాణంపై చేసే క్రమంలో అమరావతిలో నిలిచిపోయిన నిర్మాణాలను చంద్రబాబు ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో పలు ప్రాజెక్టులను వర్చువల్ గా ప్రారంభించారు. మొత్తంగా ఐదు సబ్‌స్టేషన్ల ప్రారంభించగా, మరో 14 సబ్‌స్టేషన్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సిఎం చంద్రబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవి, కందుల దుర్గేష్, నాదెండ్ల మనోహర్, గుమ్మిడి సంధ్యారాణి, స్థానిక ఎం ఎల్ ఏ తెనాలి శ్రావణ్ కుమార్ ట్రాన్స్ కో సిఎండీ విజయానంద్ లు పాల్గొన్నారు.



## సోషల్ మీడియా బాధితుల్లో నేనూ ఉన్నా: షర్మిల

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:- సమాజానికి మంచి చేసేది సోషల్ మీడియా అని.. అలాంటి వ్యవస్థను కొందరు సైకోలు, సైకో పార్టీలతో కలిసి భ్రష్టు పట్టించారని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులపై తీవ్ర దుమారం రేగుతున్న వేళ ఆమెకు ట్విట్టర్ వేదికగా స్పందించారు. మానవ సంబంధాలు, రక్త సంబంధాలు మరిచి మృగాలుగా మారారని విమర్శించారు.


మిగతా 2లో


## పవన్ తో హోం మంత్రి అనిత భేటి



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత ముఖ్యమంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఫేక్ పోస్టులపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, హోం శాఖ తీసుకుంటున్న చర్యలను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దృష్టికి అనిత తీసుకెళ్లారు.చిన్నారులు, మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఆడబిడ్డలకు అన్యాయం చేసిన వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చినట్లు అనిత తెలిపారు. జన సంక్షేమం, శ్రేయస్సు కోసం ప్రతిక్షణం పరిశ్రమించే ప్రజా ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమని నేతలు చర్చించుకున్నారు.

తానూ ఫేక్ పోస్టు బాధితురాలునే అంటూ అనిత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో అన్నారు. అదే విధంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ వివరాలను సైతం సీఎం చంద్రబాబుతో పవన్ కల్యాణ్ చర్చించారు. హోమ్ మంత్రి అనిత, మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ఈ భేటీలో పాల్గొన్నారు.

ప్రజాభూమి

## 'ఒకే ఒక్కడు రేవంత్ రెడ్డి' పుస్తకావిష్కరణ

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో 'ఒకే ఒక్కడు ఎనుముల రేవంత్ రెడ్డి' పుస్తకాన్ని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ రచయిత వేణుగోపాల్ రెడ్డి రాశారు. ఆవిష్కరణ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి విలక్షణమైన నాయకుడు అన్నారు. చిన్న వయస్సులోనే రాజకీయాల్లో డైనమిక్ లీడర్‌గా ఎదిగిన వ్యక్తి అని కొనియాడారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, నిర్బంధ పాలన చేస్తున్న కేసీఆర్‌పై పోరాటం చేసిన వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు.ఆయన పుట్టిన రోజు సందర్భంగా 'ఒకే ఒక్కడు...' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్నట్లు చెప్పారు. టీపీసీసీ తరఫున మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రికి ముందస్తుగా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పారు. రేవంత్ రెడ్డి నిండ నూరేళ్లు జీవించాలని... సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉండాలని ఆకాంక్షించారు.

# తప్పు చేయనప్పుడు తడబాటు దేనికి..?

మొదటిపేజీ తరువాయి

నాది ఇంత గొప్ప అని వాపు ను చూసి బలుపు అనుకుంటూ బధనాం చేస్తుంటే పట్టించు కునే నాధుడు కరువయ్యారు.ఈ నేపథ్యంలో వీరి ఆగడాలు చూసి భరించలేని కొంతమంది జర్నలిస్టులు పోరాటాలు చేస్తుంటే సిగ్గు ఎగ్గు లేకుం డా తమ తప్పులు కప్పిపుచ్చుకునేందుకే వారు చిన్న పత్రికలు ప్రింటింగ్ లేదు..ఇలా వల్లే మాలిన మాటలు చెబుతూ వంచనకు దిగుతున్న వీరిని చూస్తే గురివింద కింద ఉన్న నలుపు ను మరిచినట్లు ఉంది కదా అని అవాక్కవతున్నారు కొందరు. పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... " అని చెప్పారు అనాటి పెద్దలు. ఎడిటరైనవాడు బిడియము చూపుచో ధాటి తగ్గు వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా' అంటూ తోటి రచయితలనూ, భావి సంపాదకులనూ హెచ్చరించిన యోధులున్నారు. ముఖ్యంగా జర్నలిజం రంగంలోకి అడుగుపెట్టే వారు నిజాయతీగా, నిర్భీతిగా ఉండాలని కోరిన పాత్రికేయుడు నార్ల. "నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్చువాని కంటే తక్కువ వాడురా" అని కుండ బద్దలుగొట్టి నట్లు చెప్పడం నార్లవారికే చెల్లింది. “ఏ ఎండకు ఆ గొడుగు పట్ట నేర్చినవాడు ఏమైనా కావచ్చు నేమో కానీ, నిజమైన ఎడిటర్ కానేకా డు.” అని నిష్కర్షగా చెప్పేవారు నార్ల. మరి ఇంత టి ప్రామాణికం ఉన్న పత్రికా వ్యవస్థ లో ఉంటూ పనికిమాలిన అక్షర జ్ఞానం లేని అవివేకులాగా మాట్లాడటం అంటే వీరంత మేధావులో అర్థమవు తుంది.

జీతాలు తీసుకుంటూ ఏదో ఒక కథనం రాసుకుని ఆహా ఓహో అని గొప్పలు పోవ డం కాదు ఏదయితే మీకు చిల్లర గా ,చిన్న చూ పుగా కనిపిస్తుందో అదే అలాంటి పత్రిక అనుమతి పొంది ఆగకుండా పిడిఎఫ్ తీస్తే తెలుస్తుంది. మునుపటికి ఒక సామెత ఉందట... పొలం లో ఎద్దు దుక్కి దున్ని అలసిపోతుంటే ఎక్కడో ఏదో ఊగిసలాడుతున్నది ఆయాస పడిందట అలా ఉంది కొంతమంది మేధావులమని చంకలు గుద్దుకునే సంఘాల నేతల తీరు. ఇకపోతే ప్రెస్ క్లబ్ ఇప్పటికే గబ్బుపట్టి గలీజు గా ఉంటే తెలంగాణ పెద్దల పెత్తనం మళ్లీ. సరే మీ యూని యన్ పెద్దలు మీకు అండగా ఉన్నారు కాబట్టి మీరు సలామ్ కొట్టడంలో తప్పులేదు. మీకు దమ్ము ఉంటే తెలంగాణ ప్రెస్ క్లబ్ లో మీకు చోటు దక్కించుకోండి అంటే అబ్బే మాకెందుకు మాది పెద్ద గబ్బుపట్టిన క్లబ్ ఉందిగా అంటూ బీరాలకు పోవడం. ఇదేమి సంస్కారం అంటే అది అంతే అని భుజాలు తడుముకోవడం.

ఇవన్నీ చూసి తలలు పట్టుకుంటున్న సమాచార శాఖ మంత్రి ఇంత సమాచారం ఉందా ఉంటూ అవా క్కవ తున్నారు. ఇదిలా ఉండగా కూటమి ప్రభు త్వం వచ్చింది కొత్త విధానాన్ని అమలు చేసి జర్నలిస్టుల కు భద్రత కోసం తప్పనిసరి చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు అంటుంటే పాత ప్రభుత్వ విధానాలు బాగున్నా యని అధికారులు చెబుతుంటే ఇంకా వీరంతా వైసీపీ ప్రభుత్వ జమానాలో నే ఉన్నారా లేక ఇంకేదయిన ఉందా అన్నది అర్థం కావడం లేదు.

మొత్తానికి ఎన్నో ఏళ్ళు పోరాటం చేస్తున్న ప్రెస్ క్లబ్ సాధన సమితి సభ్యుల కృషి ఎట్టకేలకు పలించి గబ్బుపట్టిన ప్రెస్ క్లబ్ ను ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తోందని చెప్పడం సంతో సించ దగ్గ విషయం గా చెప్పాలి.

# విద్యుత్ చార్జీలు పెంచే ప్రసక్తే లేదు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి

అమరావతిని జగన్ ఎడారిగా మార్చేశారని మండిపడ్డారు ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబు. పోలవరం డయా ఫ్రామ్ వాల్ ను నాశనం చేశారని, ఎక్కడ దొరికితే అక్కడ రూ.10లక్షల కోట్లు అప్పు తెచ్చారన్నారు. 20ఏళ్ళు మద్యం తాకట్టు పెట్టి అప్పు చేశారని అన్నారు. అమరావతి లోని తాళ్లయిపాలెంలో జీఐఎస్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. దీంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా రూ.5407 కోట్లతో నిర్మించిన సబ్ స్టేషన్లను వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు, చిత్తూరు, నంద్యాల, శ్రీ సత్య సాయి, శ్రీకాకుళం, అనకాపల్లి, కృష్ణా, ప్రకాశం, తిరుపతి, కడప జిల్లాల్లో విద్యుత్ సబ్ స్టేషన్లను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభిం చారు. సీఆర్డీయే పరిధిలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తాళ్ళాయపాలెంలో 400 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్‌ను నిర్మించారు. ఆర్థిక అభివృద్ధి సాధించడంలో 24×7 గంటలు విద్యుత్ సరఫరా కీలక పాత్ర పోషించనుంది. అనంతరం మాట్లా డుతూ... వైసీపీ అధినేత జగన్ ను ఉద్దేశిం చి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. 2019లో వచ్చిన ప్రభుత్వం విధ్వంసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లు సీఎంగా జగన్ చేసిన పాపాలతో నేడు ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోందని పేర్కొన్నారు. జగన్ దుర్మార్గ పాలనతో రాష్ట్రం వెనకబడిందన్నారు. వైసీపీ పాపాలకు జనం బలవుతున్నారన్నారు. జగన్ చేసిన పాపాలకు బదులుగా ఓటర్లు ఎన్నికల్లో వాతలు పెట్టి ఇంటికి పంపించారన్నారు. దుర్మార్గులకు అధికారం ఇవ్వడమే ప్రజలు చేసిన తప్పన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను గత వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందని, దీంతో కేంద్రం నిధులు ఇవ్వని పరిస్థితిని తీసుకొచ్చారన్నారు. పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను నాశనం చేశారని చంద్ర బాబు విమర్శించారు. జగన్ అరాచక పాలనతో పోలవరం వెనక్కి వెళ్లిందన్నారు. రాష్ట్రంలో రహదారులను గోతుల మయం చేశారన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి గత వైసీపీ ప్రభుత్వం ప్రజల సొమ్మును దోచుకుందని ఆరోపించారు. తాను సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి విద్యుత్తు ఛార్జీలు పెరగవని తాను హామీ ఇస్తున్నట్లు తెలిపారు చంద్రబాబు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగానే ఇటీవల విద్యుత్తు ఛార్జీలు పెరిగాయన్నారు. పేదలపై విద్యుత్ భారానికి కారణం గత ప్రభుత్వమేనని అన్నారు. ఒక్క యూనిట్ విద్యుత్ కూడా వాడకుండానే వేల కోట్లు చెల్లించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్ళలో విద్యుత్ సంస్థల్లో రూ.1 లక్ష 20వేల కోట్లు అప్పు చేశారన్నారు. 9సార్లు కరెంటు చార్జీలు పెంచి రూ.36వేల కోట్లు భారం వేశారన్నారు. పోలవరం, కృష్ణపట్నం పవర్ ప్లాంట్లను నిర్వీర్యం చేశారని.. ఐదేళ్ళలో విద్యుత్ సంస్థల్లో రూ.1 లక్ష 20వేల కోట్లు అప్పు చేశారన్నారు.1998 లోనే తాను విద్యుత్ సంస్కరణలు తీసుకు వచ్చానని గుర్తు చేశారు. తలసరి కరెంటు వినియోగం పెంచాలని సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలని అన్నారు. ప్రస్తుతం ఎలాంటి విద్యుత్ సమస్యలు లేకుండా అమరావతిలో సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అప్పట్లో ఇంటర్ నెట్ కు కూడా తానే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చానని చెప్పారు. ప్రస్తుతం ఫోన్ ప్రతిఒక్కరి దగ్గర ఉందని కానీ దాని గురించి కూడా తానే మొదటిసారి ప్రస్తా వించానని అన్నారు. తన తరవాతనే అందరూ మాట్లాడారన్నారు.ప్రస్తుతం టెక్నాలజీ అభివృద్ధి చెందిందని చెప్పారు. తిరుపతిలో తనపై యాక్సిడెంట్ జరిగిన నాడు టెక్నాలజీ లేదని చెప్పారు. కానీ ఇప్పుడు మీడియాతో పాటూ సోషల్ మీడియా కూడా ఉందని అన్నారు. సోషల్ మీడియాకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని మండిపడ్డారు. కుటుంబ సభ్యుల గురించి అసభ్య పదజాలంతో దూషిస్తున్నారన్నారు. తన కుటుంబాన్ని అసెంబ్లీలో దూషిస్తే మొట్టమొదటిసారి తాను కన్నీళ్లు పెట్టుకున్నానన్నారు. ఒకప్పుడు విలువలు ఉండేవని ఇప్పుడు అవేమీ లేవని అన్నారు. అనిత ఓ అడబిడ్డ ఆమె గురించి, పవన్ పిల్లల గురించి కూడా మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. మదం ఎక్కువై ఇలాత చేస్తున్నారని ఎవ్వరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

# సోషల్ మీడియా బాధితుల్లో నేనూ ఉన్నా

మొదటిపేజీ తరువాయి

'తల్లి, చెల్లి అనే ఇంగిత జ్ఞానం లేకుండా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. ప్రశ్నించే మహిళలపై అసభ్యకర పోస్టులతో రాక్షసానందం పొందారు. సోషల్ మీడియా సైకో బాధితుల్లో నేను కూడా ఉన్నా. అసభ్యకర పోస్టులతో పరువు, ప్రతిష్ఠ దెబ్బతీసే పోస్టులు పెట్టారు. అలాంటి పైశాచిక ఆనందం పొందే సైకోలపై కఠిన చర్యలు తీసుకోవాలి. నాతో సహా నా తల్లి విజయమ్మ, సునీతలపై విచ్చలవిడిగా పోస్టులు పెట్టారు.

నేను వైఎస్ రాజశేఖర్ రెడ్డికే పుట్టలేదని అవమానించారు. నా ఇంటి పేరు కూడా మార్చి శునకానందం పొందారు. నాపై అసభ్యకర పోస్టులు పెట్టిన వర్రా రవీంద్రరెడ్డిపై కేసు పెట్టాను. సైకోలా పోస్టులు పెట్టిన అతని అరెస్టును స్వాగతిస్తున్నా. దారుణమైన పోస్టులు పెట్టే వారు ఏ పార్టీలో ఉన్నా అంతు చూడాలి.' అంటూ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో చీకటి పాలన నడుస్తోంది

మొదటిపేజీ తరువాయి

మళ్లీ జన్మభూమి కమిటీలు వచ్చేశాయి. దాదాపు లక్షన్నర పెన్షన్లు తీసేశారు. కొత్త పెన్షన్ల నమోదు లేదు.అలా అన్ని రకాలుగా ప్రభుత్వం ఫెయిల్. గతంలో ఎప్పుడూ చూడని పరిస్థితి. లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించిపోయింది. 5 నెలల్లో 91 అత్యాచారాలు. ఏడుగురు చనిపోయారు.సాక్షాత్తూ టీడీపీ కార్యకర్తలు ఆ పనులు చేస్తున్నా, కంట్రోల్ చేయకుండా, ప్రభుత్వం సపోర్ట్ చేస్తోంది. వరసగా అన్ని ఘటనలు జరుగుతుంటే, వాటిని ప్రశ్నిస్తున్న.. సమాజంలో ఉన్న మనలాంటి వాళ్లు మొదలుపెడితే.. సమాజస్పృహ ఉన్న వారు ప్రభుత్వాన్ని నిలదీస్తూ, ప్రశ్నిస్తే ఏం జరుగుతుందో చూడండి.ప్రశ్నించే స్వరం వినబడితే చాలు. ఇల్లీగల్ కేసులు. అరెస్టులు. ఇల్లీగల్ డిటెన్షన్స్. విజయవాడలో వరద సహాయ పనుల్లో ప్రభుత్వం ఫెయిలైందని ప్రశ్నిస్తే, కేసులు నమోదు. కోటి యాభై లక్షల మందికి ఫుడ్ మీద వందల కోట్లు ఖర్చు. క్యాండిళ్లు, మొబైల్ జనరేటర్లు, అగ్గిపెట్టెల ఖర్చు రూ.23 కోట్లు. ప్రశ్నిస్తే చాలు ఇల్లీగల్ డిటెన్షన్స్. మహిళలపై అత్యాచారాలు, హత్యలు.. ప్రశ్నిస్తే ఇల్లీగల్ డిటెన్షన్. ఇసుక ఫ్రీ అన్నారు. రేటు మాత్రం డబుల్. ఎవరి జేబులోకి ఇది వెళ్తోంది అంటే ఇల్లీగల్ డిటెన్షన్. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు మద్యం అమ్మితే, దాన్ని ప్రశ్నిస్తే ఇల్లీగల్ డిటెన్షన్. కరెంటు ఛార్జీలు 5 ఏళ్లు పెంచబోమన్నారు. కానీ, ఇప్పటికే రూ.6 వేల కోట్ల భారం. వచ్చే నెల రూ.1100 కోట్ల భారం. ప్రశ్నిస్తే ఇల్లీగల్ డిటెన్షన్. అధికారంలోకి వస్తే, ప్రభుత్వ సంపద పెంచుతామన్నారు. ప్రశ్నిస్తే ఇల్లీగల్ డిటెన్షన్స్. మూడు పోర్టులు దాదాపు పూర్తయ్యే దశలో ఉన్నాయి. వాటినీ అమ్మేసే ప్రయత్నం. ప్రశ్నిస్తే ఇల్లీగల్ డిటెన్షన్.‘విద్య వద్దు. మద్యం ముద్దు’. ‘నాన్నకు ఫుల్. అమ్మకు నిల్’.. అని ఒక పిల్లవాడు పోస్ట్ చేస్తే.. ఇల్లీగల్ డిటెన్షన్. ఇందులో ఏం తప్పుంది? అయితే అది చంద్రబాబు, ఆయన అభిమానులు మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉందని కేసు నమోదు చేశారు.‘జనసేన నేతలతో బలవంతంగా కాళ్లు పట్టించుకుంటున్న టీడీపీ నేతలు. ఇది అన్ని టీవీల్లో వచ్చింది. దాన్ని వారు పాపం ఫార్వర్డ్ చేస్తే, కేసు పెట్టారు.అన్యాయంగా కేసులు పెడుతు న్నారు. అరెస్టులు చేస్తున్నారు. వారం రోజులుగా దాదాపు 101 మందికి పైనే కేసు పెట్టారు. మామూలుగా ఏడేళ్లలోపు శిక్ష పడే కేసులకు సంబంధించి, సుప్రీంకోర్టు ఆదేశాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. 41–ఏ కింద నోటీసు ఇచ్చి విచారణ చేయాలని. నోటీసు ఇచ్చిన తర్వాత, నిజంగా అరెస్టు చేయాలంటే, ముందుగా వారెంట్ ఇష్యూ చేయాలి. తర్వాత మెజిస్ట్రేట్ పర్మిషన్ తీసుకోవాలి. ఇది సుప్రీంకోర్టు ఆర్డర్. ఏడేళ్లలోపు శిక్షపడే ప్రతి కేసు ఆ పద్ధతిలో దర్యాప్తు చేయాల్సి ఉంది. కానీ, ఈరోజు ఏం చేస్తున్నారు? ఇల్లీగల్ డిటెన్షన్ చేస్తున్నారు. కేవలం 41–ఏ నోటీస్ ఇవ్వాలి. ఆ తర్వాత కూడా కావాలనుకుంటే, జడ్జి వద్ద వాదించాలి. అక్కణ్నుంచి ఆర్డర్ తీసుకురావాలి. కానీ, ఈరోజు ఏం చేస్తున్నారు? ఎవరు ప్రభుత్వాన్ని ప్రశ్నించినా, రాత్రి పొద్దుపోయిన తర్వాత లేదా తెల్లవారుజామున ఇళ్ల నుంచి ఎత్తుకొస్తున్నారు. ఒక వ్యక్తి మీద ఏకకాలంలో పలు స్టేషన్లలో టీడీపీ సానుభూతిపరులతో ఫిర్యాదు చేయించి, అరెస్టు చేస్తున్నారు. ఒకవేళ వారు అందుబాటులో లేకపోతే, కుటుంబ సభ్యులను స్టేషన్‌కు తీసుకొస్తున్నారు. నిజానికి ఆ అధికారం ఎవరికీ లేదు. నేరుగా సీఎం, ఆయన కొడుకు. ఇప్పుడు డిప్యూటీ సీఎం. డీజీపీ దగ్గరుండి ఇవన్నీ చేయిస్తున్నారు. వారికి వ్యతిరేకంగా ఉన్న స్వరాల మీద కేసులు పెడుతున్నారు. ఏమన్నా అంటే, తప్పుడు రాతలు రాస్తున్నారని అంటున్నారు.మరి తప్పుడు వార్తలపై మీకు అంత కోపం వస్తే, అదే మీరు జగన్‌మీద రాస్తున్నారు.రెండేళ్ల క్రితం మా అమ్మ ప్రయాణిస్తున్న కారు టైర్లు బరస్ట్ అయితే, అది ఇప్పటిదని చూపుతూ, జగన్ వాళ్ల అమ్మను చంపాలని చూశాడని రాశారు.దీంతో అమ్మ మరో ప్రకటన ఇస్తే. అది ఫేక్‌అన్నారు. చివరకు మా అమ్మ విజయమ్మ వీడియో విడుదల చేసింది.– మరి ఇందులో టీడీపీ వారిపై కేసులు ఎందుకు పెట్టలేదు? ఎందుకు అరెస్టు చేయలేదు?. ప్రతి దాంట్లో వ్యక్తిత్వ హనన.– ఆంధ్రజ్యోతిలో ఈరోజు రాశారు. కడప ఎస్పీకి నా భార్య ఫోన్ చేసిందని రాశారు. అది ఫేక్ కదా? మరి ఆం«ధ్రజ్యోతి రాధాకృష్ణను లోపల వేయాలి? వేస్తున్నారా? అయ్యా డీజీపీ గారు, పోలీసులు.. మీకు ఒకటే చెబుతున్నా. మూడు సింహాలు మీ గుర్తు. మీ వృత్తిని కించపర్చకండి. మీ అ«ఘాయిత్యాలు చూస్తుంటే చాలా దారుణం. మీరు చేసే పనుల వల శాఖ పేరు మంటగలిసి పోతోంది.– మీరు ఎంత దారుణంగా చట్టవిరుద్ధంగా అరెస్టు చేస్తున్నారంటే.. ఎంత దారుణం అంటే.. కొన్ని ఉదాహరణలతో కేసుల ప్రస్తావన. తెలంగాణలో ఉంటున్న వారిని కూడా అరెస్టు చేస్తున్నారు. నల్లగొండ, హైదరాబాద్ నుంచి తీసుకొచ్చారు. ఇప్పటి వరకు 101 మందిపై కేసు పెట్టారు. ఆ వివరాలు అప్‌లోడ్ చేయడం లేదు. ఇది నిజంగా అరాచకం. పోలీసులు చట్టం, న్యాయంవైపు నిలబడాలి.ఇప్పుడున్న డీజీపీ, మా ప్రభుత్వంలో మంచి పొజిషన్‌లో పని చేశారు. – కానీ, ఈరోజు పదవీ వ్యామోహం కోసం దారుణంగా దిగజారారు. పాలన గాడి తప్పి, లా అండ్ ఆర్డర్ దిగజారితే.. డీజీపీ అధికార పార్టీ కార్యకర్తగా మాట్లాడుతున్నారు.– గత ప్రభుత్వంలో పోలీసులు బాగా పని చేయలేదంటున్నారు. మరి ఆ ప్రభుత్వంలో ఆయన కూడా పని చేశారు కదా?– మరి ఇప్పుడు ఈ ప్రభుత్వంలో మీరు బాగా పని చేస్తున్నారా? దాదాపు 91 మంది అత్యాచారాలు జరిగాయి? ఎందుకు ఏడుగురు చనిపోయారు?– చివరకు సోషల్ మీడియా యాక్టివిస్టులను కూడా ఇంత దారుణంగా, ఇల్లీగల్‌గా డిటెన్షన్ చేస్తున్నారు.– సుప్రీంకోర్టు ఆదేశాలను వెటకారం చేస్తూ, ఎందుకు ఇల్లీగల్ డిటెన్షన్ ఎందుకు చేస్తున్నారు?– మీ ఇష్టానుసారం, మీ ఇష్టం వచ్చినట్లుగా మీ వ్యవహారం ఉంటే.. ఒక్క విషయం గుర్తుంచుకోండి. ఈ ప్రభుత్వం ఎల్లకాలం ఉండదు.– తప్పు చేస్తుంటే మేము చూస్తూ ఊర్కోబోం. ప్రతి పోలీస్ ఆఫీసర్ తప్పు చేసిన వారిపై ప్రైవేట్ కంప్లైంట్ చేస్తాం.– ప్రతి బాధితుడు ప్రైవేట్ కంప్లైంట్ చేస్తాడు. వారికి మా పార్టీ అఫీషియల్‌గా సపోర్టు చేస్తుంది.– అధికారం ఎల్లకాలం ఉండదు. జమిలీ అంటున్నారు. ఎన్నికలు త్వరలోనే రావొచ్చు. లేదా ఉండేది నాలుగేళ్లే.– ఆ తర్వాత మా ప్రభుత్వం వస్తుంది. మీరు చేసిన ఇల్లీగల్ యాక్టివిటీస్‌ను దగ్గరుండి బయటకు తీస్తాం.– ఏదో రిటైర్ అయి వెళ్లిపోతామనుకుంటున్నారో ఏమో.. రిటైర్ అయినా పిలిపిస్తాం.– తిరుపతిలో సుబ్బారాయుడు ఉన్నాడు. ఆయన్ను చంద్రబాబు తెలంగాణ నుంచి పిలిపించుకున్నాడు. రిటైర్ కాగానే మళ్లీ తెలంగాణ వెళ్లిపోతామనుకుంటున్నాడేమో. అక్కడి నుంచి పిలిపిస్తాం. సప్త సముద్రాల అవుతల ఉన్నా కూడా పిలిపిస్తాం. ప్రతి పోలీస్ ఆఫీసర్‌కు చెబుతున్నాం. చూస్తూ ఊర్కోం. – చట్టం దగ్గర దోషులుగా నిలబెడతాం. చేసిన తప్పులన్నీ బయటకు తీస్తాం. కోర్టు ఆర్డర్ ఖాతరు చేయకుండా, ఇల్లీగల్ డిటెన్షన్స్.. ఏవీ చూస్తూ ఊర్కోం. వారొక్కరే కాదు, రెడ్‌బుక్ పెట్టుకోవడం. అది పెద్ద పని కాదు. ఇవాళ ప్రతి బాధిత కుటుంబం ఒక రెడ్‌బుక్ పెట్టుకుంటుంది. వారంతా వచ్చి తమ బాధ నాకు చెబుతారు. అప్పుడు నేను చూస్తూ ఊర్కోను. ఈ మాట నేను ప్రతి పోలీస్ సోదరుడికి చెబుతున్నాను. పోలీసులంటే గౌరవం ఉండాలి. – వ్యవస్థ బతకాలి. ఈరోజు వారుండొచ్చు. రేపు మనం రావొచ్చు. కానీ వ్యవస్థ అంటే గౌరవం ఉండాలి. వ్యవస్థ నీరు గారొద్దు. మన టోపీ మీద ఉన్న సింహాలకు గౌరవం ఇవ్వాలి. – ఈ మాదిరిగా రాజకీయ నాయకులు చెబుతున్నారని చెప్పి, తెలిసి తెలిసి తప్పు చేస్తూ ఉంటే, ప్రతి బాధితుడి ఉసురు తగులుతుంది. ఆ ఉసురు మంచిది కాదు.– తప్పులు చేయడానికి ఒత్తిడి తీసుకొస్తున్న ప్రతి పోలీస్ సోదరుడికి చెబుతున్నా.. ఇంకా తప్పులు చేయొద్దు.– సాక్షాత్తూ డిప్యూటీ సీఎం అనే వ్యక్తి.. లా అండ్ ఆర్డర్ ఈ స్థాయికి దిగజారింది అన్నారంటే.. ఆశ్చర్యం కలిగించే ఘటన. ఒక దళిత హోం మంత్రినే అంటారు.– కానీ, నిజానికి లా అండ్ ఆర్డర్ ఎవరి వద్ద ఉంటుంది. సీఎం చంద్రబాబు వద్ద కదా? మరి ప్రశ్నిస్తే ఆయన్ను కదా అనాలి?ఆమె దళితురాలు. ఏమన్నా పడుతుంది? అని అన్నావు.– నీ సొంత నియోజకవర్గం, పిఠాపురంలో టీడీపీ నాయకుడు ఒక దళిత యువతిని డంప్‌యార్డు వద్దకు తీసుకెళ్లి, అత్యాచార యత్నం చేస్తే, నువ్వేం చేశావ్?– చంద్రబాబును ప్రశ్నించే ధైర్యం లేదు? ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడే ధైర్యం అంతకన్నా లేదు. ఏమన్నా అంటే సినిమా డైలాగ్‌లు. తోలు తీస్తానంటాడు.– పోలీసులు వ్యవహరిస్తున్న తీరు.. న్యాయం, ధర్మం అనే పిల్లర్ల మధ్య పోలీసులు వ్యవహరించాలి.– దురదృష్టవశాత్తూ కొందరు పోలీసులు చంద్రబాబు చెప్పినట్లు పని చేస్తున్నారు. కానీ, పోలీసులు న్యాయం, ధర్మం వైపు ఉండాలి.– ఆ భూములకు సంబంధించి చెప్పాలంటే.. పవన్‌కళ్యాణ్ అక్కడికి మొన్న 5వ తేదీన వెళ్లాడు. అక్కడ సిమెంట్స్ కంపెనీ కోసం భూములు కొన్నాను. కంపెనీ పేరు సరస్వతి పవర్ ప్రాజెక్ట్.– పవన్‌కళ్యాణ్ అక్కడికి వెళ్లడానికి ముందే, ఆయన ఆదేశాలతో లోకల్ ఎమ్మార్వో గత అక్టోబరు 26న అక్కడికి వెళ్లి, భూములు తనిఖీ చేసి, ఏమన్నారో చూద్దాం అంటూ.. ఫోన్‌లో వీడియో ప్రదర్శించారు.– వెయ్యి చిల్లర ఎకరాలకు సంబంధించిన కథ ఆమె చెప్పింది. అవన్నీ పట్టా భూములని, అందులో కేవలం 4 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని చెప్పారు. – అయితే అది కూడా తీసుకోలేదని ఆమె స్వయంగా చెప్పారు. పైగా అందులో 2 ఎకరాలు కొండలు ఉన్నాయి. – దీనికి పవన్‌కళ్యాణ్ అక్కడికి పోవడం, ఏమేమో జరుగుతోందని మాట్లాడడం, విమర్శించడం.. ఆశ్చర్యం కలిగిస్తుంది.– పక్కనే భవ్య సిమెంట్ వాళ్లు ఎకరా రూ.50 వేలకు కొన్నారు. రూ.50 వేల నుంచి రూ.90 వేల లోపు కొన్నారు.– ఆ ధరకు వారు కొంటే, ఆ పక్కనే ఏడాది తర్వాత మనం ఎకరా రూ.3 లక్షలకు తక్కువకు కొనలేదు.– గ్రామసభ పెట్టి, రేటు ఎంత కావాలని వారినే అడగమన్నాను. ఆ సభలో రైతులు ఎకరాకు రూ.2.75 లక్షలు కావాలంటే, నేను రూ.3 లక్షలు ఇవ్వమన్నాను. ఆ ధర ఇచ్చి కొన్నాం.ఇంకా ఆ మనిషి అంటారు. ఏవో నీళ్లు అంట.– నిజంగా నేను చెడ్డవాణ్ని అయితే.. ప్రభుత్వ భూములు ఎన్నో ఉన్నాయి. మా దగ్గర అనంతపురం జిల్లాలో దివాకర్‌రెడ్డి ఉన్నారు. ఆయన తన ఇంట్లోని పనివాళ్ల పేరుతో కూడా భూమి తీసుకున్నాడు.– కానీ, నేను రైతులను సంతోషపెడుతూ, వారు అడిగిన దానికంటే ఎక్కువ ధర ఇచ్చి భూములు కొన్నాను.పవన్ ఇంకా నీళ్లు అంటాడు.– ఔను. సిమెంట్ ఫ్యాక్టరీ పెడితే, అక్కడ పని చేసే వారికి, కంపెనీకి నీళ్లు వద్దా? నిజానికి స్టీల్ ప్లాంట్ మాదిరిగా సిమెంట్ కంపెనీకి నీళ్లు అంత అవసరం ఉండదు.– అసలు ప్రభుత్వ డ్యూటీనే అది. ఎవరైనా కంపెనీ పెడితే నీరు, పవర్ ఇవ్వడం బాధ్యత.– ఇంకా మైన్స్ లీజ్ గురించి కూడా పవన్ మాట్లాడారు. నీకు నాలెడ్జ్ ఉందో లేదో నాకు తెలియదు. నీవు మంత్రివి.– 2015లో కేంద్ర ప్రభుత్వం ఒక చట్టాన్ని సవరించింది. అందులో వివరాలు ఇవీ.. అంటూ గనుల లీజ్‌కు సంబంధించిన నియమ, నిబంధనలు చదివి వినిపించారు. ఎక్కడైనా 50 ఏళ్లకు గనులు లీజ్‌కు ఇస్తారు.– నిజానికి 2014లో చంద్రబాబు సీఎం కాగానే, మైనింగ్ లీజ్‌ను క్యాన్సల్ చేస్తే, నేను కోర్టుకు వెళ్తే, ప్రభుత్వ నిర్ణయంపై కోర్టు 2015లో స్టే ఇవ్వడమే కాకుండా, 2019 నాకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. పరిశ్రమలు రావాలని అంతా అనుకుంటారు. కానీ వీరేం చేస్తున్నారు. – కంపెనీలు రావొద్దని తరిమేస్తున్నారు. పరిశ్రమలు రాకూడదని అడుగులు వేస్తున్నారు.– అక్కడ కడపలో సజ్జన్ జిందాల్ స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముందుకు వచ్చి, భూమి పూజ కూడా చేశారు. ఆయన్ను ప్రోత్సహించాల్సింది పోయి జెత్వానీని తీసుకొచ్చి, కేసులు పెట్టించారు. ఆమె వృత్తి రీత్యా నేరస్తురాలు. కానీ ఆమె ద్వారా జిందాల్‌ను బెదరగొట్టారు.– అక్కడేమో ఆర్సిల్లర్ మిట్టల్ కంపెనీ వస్తోందని తప్పుడు ప్రచారం. కానీ ఒడిషా సీఎం చెప్పారు. ఆ కంపెనీ తమ దగ్గర ఆ కంపెనీ పెడుతున్నారని.– 24 మిలియన్ టన్నుల గ్రీన్‌ఫీల్డ్ కంపెనీ. పెట్టుబడి రూ.1.04 లక్షల కోట్ల పెట్టుబడి. వారు ఇప్పటికే ఒడిషాలో ప్లాంట్ పెడుతున్నారు.– అక్కడ బీజేపీ ప్రభుత్వం. అక్కడ ఇప్పటికే పనులు మొదలయ్యాయి. – మరి అక్కడి నుంచి ఇక్కడికి వస్తారా? పైగా రూ.1.60 లక్షల కోట్లు అట. అబద్ధాలకైనా హద్దు ఉండాలి కదా?.– మైక్రోసాఫ్ వస్తోంది. బులెట్ ట్రెయిన్ వచ్చింది. ఒలింపిక్స్ మేమే నిర్వహిస్తున్నాం అని ప్రచారం. ఏమిటా మాటలు?– ఒక పక్క జిందాల్ రావడానికి సిద్ధంగా ఉన్నాడు. ఫౌండేషన్ కూడా వేస్తే, ఆయన్ను బెదరగొడుతున్నారు.– నా సరస్వతి పవర్ పనులు ఎందుకు జరగలేదు? కారణం మీరు కాదా? కోర్టుకు వెళ్లింది మీరు కాదా? ఎవరైనా కంపెనీలను ప్రోత్సహించాలి.– తన వాడైతే చాలు ప్రమోషన్. తనకు ఇంతో అంతో వస్తుంది అంటే ప్రమోషన్. తన వాడు కాకపోతే, దాన్ని ఆపేయాలి. రాకుండా చేయాలి. అక్కణ్నుంచి ఏదీ రాదంటే.. ఏదీ రాకూడదు. ఏమిటా ఆలోచన.– అసెంబ్లీ సమావేశాలకు సంబంధించి, మీరే చెప్పండి. మొదటి సమావేశాల్లోనే స్పీకర్‌ను అడిగాం. అసెంబ్లీలో ఉన్నవి రెండే కూటమిలు. ఒకటి అధికార పార్టీ. మరొకటి మాది.– మేము తప్ప మరే పార్టీ లేనప్పుడు, మా పార్టీని ప్రతిపక్ష పార్టీగా గుర్తించాలి కదా? దానికి ఒక నాయకుడు ఉంటే, ఆయన్ను ప్రతిపక్ష నేతగా గుర్తించాలి కదా? మాకు 40 శాతం ఓట్ షేర్ వచ్చింది.– మమ్మల్ని ప్రతిపక్ష పార్టీగానూ, ప్రతిపక్ష నేతగా గుర్తిస్తేనే మైక్ హక్కుగా వస్తుంది. అంటే లీడర్ ఆఫ్ ది హౌజ్ (సీఎం) తర్వాత, ప్రతిపక్ష నేతకు మైక్ ఇవ్వాలి. – అలా ఇస్తేనే ప్రజా సమస్యలు ప్రస్తావించే వీలుంటుంది. కానీ వారు అది కోరుకోవడం లేదు.– ప్రజా సమస్యలు ప్రస్తావనకు రాకూడదు అనుకుంటున్నారు కాబట్టి.. మమ్మల్ని ప్రతిపక్ష నేతగా గుర్తించబోమని అంటున్నారు.– అంటే మాకు మైక్ ఇవ్వాలన్న ఆలోచన వారికి లేదు. 175 మందిలో ఒక సభ్యుడిగా రెండు నిమిషాలు మాత్రమే ఇస్తారు. అది వారి లక్ష్యం. అందుకే అసెంబ్లీకి పోయి ఏం లాభం?– అందుకే, అదే అసెంబ్లీ రోజుల్లో.. ఒకవేళ మేము సభలో ప్రతిపక్ష పార్టీ హోదాలో ఏ విధంగా అయితే మాట్లాడతామో.. అసెంబ్లీ బయట ప్రతిరోజూ, అదే హక్కు ఉపయోగించుకుంటూ, ప్రతి రోజూ ప్రతిపక్ష పాత్ర మీడియా సమక్షంలో పోషిస్తాం.– ప్రజాస్వామ్యాన్ని గౌరవించే టీవీ ఛానళ్లను ఆహ్వానిస్తాం. వారి టైమ్ కోరుతాం. ప్రజా సమస్యలు ప్రస్తావిస్తాం.– ప్రతి రోజూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం. ప్రతి మూడో రోజు.. నేనే మీడియా ద్వారా, ఇదే చంద్రబాబు ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తాను. – ప్రజా సమస్యలపై చంద్రబాబును నిలదీస్తాను. చేతనైతే సమాధానం చెప్పమని కోరుతాను.– మీడియా ద్వారా, మీ అందరి సమక్షంలో, మీరే నా స్పీకర్లుగా.. ఇక్కడి నుంచే ప్రజల తరఫున ప్రశ్నలు అడుగుతాం.సభలో ఎవరికైనా అవకాశం ఇస్తున్నారా? నిరసన తెలిపే అవకాశం ఇస్తున్నారా?– రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం ఉందా?– గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక ఉంది. అది ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే వీలు లేదు కాబట్టి, బాయ్‌కట్ చేయాలని నిర్ణయించామని""వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.

అక్టోబర్,



ప్రజాభూమి



# నరేంద్రపట్నంలో అయ్యప్ప స్వామి లక్ష బిల్వార్చన పూజకు హాజరైన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం నరేంద్రపట్నం గ్రామంలో నిన్న బుధవారం నాడు లక్ష బిల్వార్చన పూజ ఘనంగా నిర్వహించారు,అనంతరం పడిపూజ నిర్వహించారు.అయ్యప్పస్వామి లక్ష బిల్వార్చన మరియు పడిపూజకు నరేంద్రపట్నం స్వాముల ఆహ్వానం మేరకు జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వీరు స్వామి,రామవరం ఎంపీటీసీ దొడ్డ శ్రీను,మాదారపు వీరబాబు, రాజనాల శ్రీను, సూరపరెడ్డి నరేష్,కాయల మణికంఠ,గంధం శ్రీనివాస్,బచ్చుల రాజు,ఇతరులు ఉన్నారు

# తిరుమలలో పలువురితో సమావేశాలు నిర్వహిస్తున్న టీటీడీ పాలకమండలి సభ్యులు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



కాకినాడ జిల్లా, తిరుపతి జిల్తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ తిరుమలలో పలువురి మర్యాదపూర్వకంగా కలిసి సమావేశాలు నిర్వహిస్తున్నారు. టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడును, టీటీడీ దేవస్థానం జేఈవో వెంకయ్య చౌదరిని, కుప్పంకు చెందిన టిటిడి పాలక మండల సభ్యులు శాంతా రామ్ ను తదితరులు కలవడం జరిగింది. తిరుమలలో మంత్రాలయం పీఠాధిపతులు ను కలిసి ఆశీస్సులు తీసుకున్న జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం పాలకమండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరిస్తానని తెలియజేశారు.

# కత్తిపూడిలో సర్వీసు రోడ్డను ఆక్రమణలు తొలగింపు

ప్రజాభూమి శంఖవరం :



శంఖవరం మండలంలోని కత్తిపూడిలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న సర్వీసు రోడ్డు స్థానిక దుకాణదారుల ఆక్రమణలో ఉండడంతో టోల్ ప్లాజా సిబ్బంది గురువారం ఖాళీ చేయించారు. కత్తిపూడిలోని శంఖవరం జంక్షన్ వద్ద గల సర్వీసు రోడ్డు నుండి ఒక వైపు కాకినాడకు వెళ్ళే రహదారి గానూ, మరో వైపు రౌతులపూడి వెళ్ళే రహదారిగానూ ఉంది. అయితే ఈ సర్వీసు రోడ్డు నిరంతరం ట్రాఫిక్ లో చిక్కుకుని వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో టోల్ ప్లాజా సిబ్బంది ఈ సర్వీసు రోడ్డుపై దృష్టి సారించి, ఖాళీ చేయించడం శుభ పరిణామమని గ్రామస్తులతోపాటు వాహన చోదకులు టోల్ ప్లాజా సిబ్బందిని అభినందిస్తున్నారు.

# కాకినాడ జిల్లా అగ్నిమాపక శాఖ అధికారిగా పి.వెంకట సాయి రాజేష్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



2022లో గ్రూప్-1కు ఎంపికైన శ్రీకాకుళం చెందిన పి.వెంకట సాయి రాజేష్ శిక్షణ పూర్తి చేసుకోవడంతో తొలిసారిగా ఆయనను రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ జిల్లా అగ్నిమాపక శాఖ అధికారిగా ఉత్తర్వులు జారీచేయడంతో గురువారం కాకినాడ అగ్నిమాపక శాఖ కార్యాలయంలో డీఎఫ్ఓగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డీఎఫ్ఓ పి.వెంకట సాయి రాజేష్ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాలను మర్యాదపూర్వకంగా కలిశారు.

# మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శిశు రక్షణ పై అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నందు పిఠాపురం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శిశు రక్షణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలో గర్భిణీలకు రోగులకు శిశు రక్షణ పై అవగాహన కల్పించి వాళ్ళకి ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని తెలియజేశారు. అక్రమ రవాణా చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు వారు తీసుకోవలసిన ఆహారపు అలవాట్లు గురించి అవగాహన కల్పించారు. శిశు వులకు తల్లిపాలే శ్రేష్టమని తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని సూచించారు తల్లిపాలు తాగడం వల్ల జరిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సర్వీసెస్ సభ్యులు కే నూకరాజు, ఏ గీత ,వైద్యులు పి పూజిత, ఎస్ సబీనా, ఎస్ పని తేజ ,వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ యు. కొత్తపల్లి మండలంలోప్రతి ఒక్కరూ క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని నాగులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రీఛాశర్మ,గౌరీ అన్నారు గురువారం నాగులపల్లి గ్రామంలో గ్రామస్తులకు అవగాహన కల్పించేందుకు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందస్తు పరీక్షలు ద్వారా క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు స్క్రీనింగ్ తో క్యాన్సర్ పై విజయం సాధించవచ్చని తెలిపారు ఇంటి వద్దకు వచ్చి 18 సంవత్సరాలు నిండిన వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు నిర్లక్ష్యం, సందేహించకుండా వైద్య పరీక్షలు చేసుకుంటే ముందస్తుగా రోగాలను అరికట్టడానికి వీలుగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది జ్యోతి రత్నకుమారి, పి ఝాన్సీ,ఆగ్నేస్ మిరియం, ఆశస్, కాకరాపల్లి గంగాధర్ శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, నాగు తదితరు సిబ్బంది పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనిదినాలు సంఖ్య పెంచాలి.. -జిల్లా కలెక్టర్ షణ్మోహన్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



జిల్లాలో ఉపాధి హామీ పని దినాల సంఖ్య పెంచడంతోపాటు గ్రౌండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లో హౌసింగ్, ఉపాధి హామీ పథకం పని దినాలు సంఖ్య, సీసీ రోడ్లు, సీసీ డ్రైన్స్ గ్రౌండింగ్ పనులు, అంగన్వాడి కేంద్రాలు తాగు నీరు, మరుగుదొడ్లు వసతులు ఏర్పాటు, క్లోరినేషన్ పనులు, డంపింగ్ యార్డులకు అనువైన ప్రదేశాలు గుర్తింపు, మధ్యాహ్నం భోజనం నాణ్యత తనిఖీ, ఆర్వో ప్లాంట్లు పనితిరు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో కలిసి క్షేత్రస్థాయిలో వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఏపీడీ, ఏపీవో, డీఈ, ఈఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పని దినాలు సంఖ్య పెంచేందుకు కృషి చేయాలన్నారు. సీసీ రోడ్లు, సీసీ డ్రైన్స్ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రౌండ్ లింక్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రతి గృహం మార్చి నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. గృహ నిర్మాణ పనులు ప్రతివారం స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చూడాల న్నారు. పజీఆర్ఎస్ లో అందిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి సక్రమమైన పరిష్కా రాలు అందివ్వాల న్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో మంచినీటి ట్యాంకుల క్లోరినేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో వెంటనే తాగు నీరు, మరుగుదొడ్లు వసతులు కల్పించాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, జెడ్పీ సీఈవో వీవీవీ ఎస్.లక్ష్మణరావు, డీపీవో వి.రవికుమారు, సీపీవో పీ.త్రినాథ్, డీఆర్డీఏ ఇంన్చార్జ్ పీడీ కె శ్రీరమణి, మెప్మా పీడీ బి.ప్రియంవద, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఏపీఈడబ్ల్యూ ఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 4న విజయవాడలో జరుగు ప్రజా హక్కుల సభను జయప్రదం చేయండి

## - సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



మతతత్వ రాజకీయాలు చేస్తున్న ఎన్డిఏ కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలని,గత ఎన్నికలలో ఎన్డిఏ కూటమి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2024 డిసెంబర్ 4 న సిపిఐ (ఎంఎల్)లిబరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో జరుగు ప్రజా హక్కుల సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ గురువారం ఏలేశ్వరం పట్టణంలో సిపిఐ(ఎంఎల్ ) లిబరేషన్ పార్టీ కార్యకర్తలు షాపు షాపుకి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు.ఈ ప్రచారంలో పాల్గొన్న పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఏగుపాటి అర్జునరావు మాట్లాడుతూ కేంద్రంలో ఎన్.డి.ఏ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి మతతత్వ రాజకీయాలను కొనసాగిస్తుందని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రాధాన్యత పేరుతో ఆర్ఎస్ఎస్ సభ్యుల్ని కీలకమైన ఉన్నత పదవుల్లో నింపడానికి ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఉన్నత చదువులు చదివిన యువతతో నిరుద్యోగం పెరిగిపోతుంటే ప్రభుత్వరంగ సంస్థలలో వున్న ఖాళీలను భర్తీ చేయకుండా ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలన సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు "పీపుల్స్ సిక్స్" లాంటి డిమాండ్స్ ను అమలు చేయడంతో పాటు రోడ్లు వేసి ఇతర మౌలిక అవసరాలను తీర్చాలని, నిత్యావసర వస్తువులతో పాటు నిర్మాణ రంగ మెటీరియల్ కూడ విపరీతంగా పెరిగి పోవడంతో సామాన్యులు సొంత ఇంటిని నిర్మించుకునే స్థాయిలో లేరని,ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన పేదలకు ఇళ్ల స్థలం కేటాయించి, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, కొత్తగా పెళ్ళైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు,జాబ్ కార్డులు ఇవ్వాలని,జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 200 రోజులు పూర్తిగా పని కల్పించి,రూ.600/- లు వేతనం ఇవ్వాలని, అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేయాలని, 18 సంవత్సరాల దాటిన ప్రతి మహిళకు 1500 రూపాయలు ఇవ్వాలని, గ్యాస్ ఏజెన్సీల గోడౌన్ల వద్దే డబ్బులు చెల్లించకుండానే ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల పరిష్కారానికై 2024 డిసెంబర్ 4న రాష్ట్ర రాజధాని విజయవాడలో జరుగు ప్రజా హక్కుల సభలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గొడుగు సత్యనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు జగ్గంపూడి రాజబాబు,ఏ. వెంకటేశ్వరరావు,మహిళా సంఘం (ఐప్వా) నాయకులు రొబ్బల సంకురమ్మ,కిలాడి నాగమణి,అంతిరెడ్డి రత్నం, యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం విద్యుత్తు నిత్యవసరాల భారం ప్రజలపై మోపారు.

**విద్యుత్ ఛార్జీలు తగ్గించి నిత్యవసర వస్తువుల ధరలు నియంత్రించాలి సిపిఎం జనరల్ బాడీ లో ప్రభుత్వానికి డిమాండ్**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



సిపిఎం జనరల్ బాడీ సమావేశం స్థానిక లారీ యూనియన్ ఆఫీసులో గురువారం పాకలపాటి సోమరాజు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంకి సిపిఎం జిల్లా నాయకులుదువ్వా శేషు బాబ్జి హాజరయ్యారు. ఈ సమావేశానికి ముందుగా సిపిఎం జెండా ఆవిష్కరణ పాకలపాటి సోమరాజు చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి చిత్రపటానికి పూలమాల వేసిన నివాళ్ళు హర్పించడం జరిగింది . ఈ సందర్భంగా శేషుబాబ్జీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ బారాలు, నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెంచాయని దీనివల్ల సామాన్య ప్రజలు,కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ఓ పక్క ఉపాధి లేకపోవడంతో కుటుంబాల గడపడం కష్టమవుతున్నాయని ఈ భారాలు సరికాదని అన్నారు. ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా కొత్త పరిశ్రమ ఒకటైన రాలేదని, ఉన్న పరిశ్రమలను మూసివేయడం సరికాదని తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని తగు చర్యలు తీసుకొని మూసివేస్తున్న పరిశ్రమలను కొన సాగించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇసుక ఉచితంగా ఇస్తామని ప్రభుత్వం చెప్పు కొచ్చిందని కానీ ఇప్పటికీ ఇసుక ప్రజలకు అందు బాటులో రాలేదని తక్షణమే ఇసుక అందుబాటులోకి తీసుకురావాలని నిర్మాణ కార్మికుల ఉపాధిని కాపాడాలని అన్నారు . అనంతరం సిపిఎం కన్వీనర్ గా రొంగల ఈశ్వరరావు ను ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది.కమిటీ సభ్యులుగా పాకలపాటి సోమరాజు, పిల్లా రాంబాబు ,నిట్ల శ్రీను ఎన్నిక కావడం జరిగింది .ఈ కార్యక్రమంలో పొసపల్లి రమణ, టి.శివదుర్గ,ఆర్.సత్యనారాయణ, జి.వెంకట్రావు, వి.దొంగబాబు ,ఎస్.బాలమ్మ, ఆర్.బాలత్రిపుర సుందరి పాల్గొన్నారు.

# గ్రామంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్.

ప్రజా భూమి జగ్గంపేట



గ్రామంలోని ప్రజలు సైబర్ నేరాలు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జగ్గంపేట సీఐ వైర్ కే శ్రీనివాస్ అన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో గురువారం స్థానిక సచివాలయంలో గ్రామస్తులతో జగ్గంపేట ఎస్సై టీ.రఘునాథరావు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగ్గంపేట సీఐ వైర్ కే శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ వైర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ రామవరం గ్రామం జాతీయ రహదారిని ఆనుకుని ఉన్నందున గ్రామస్తులంతా రోడ్డు దాటే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. ప్రస్తుతం సైబర్ నేరగాలు గ్రామాలలోని ప్రజలకు సెల్ఫోన్ ద్వారా లింకులు పంపించి మీయొక్క ఎకౌంట్లో నగదును దోచుకుంటున్నారని ప్రతి ఒక్కరూ సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా, అపరిచిత వ్యక్తులు పంపించే ఆన్లైన్, వాట్సప్ లింకులను క్లిక్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా డిజిటల్ అరెస్టులో, ఆన్లైన్ వస్తువుల కొనుగోలు, ఆన్లైన్ మోసాల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు.అదేవిధంగా గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా గ్రామస్తులంతా చూసుకోవాలన్నారు..ముఖ్యంగా నిషేధిత పదార్థాలైన గంజాయి, నాటు సారా, ఇతర మత్తు పదార్థాలను తయారుచేసిన, అమ్మిన, రవాణా చేస్తున్న జగ్గంపేట సీఐ 9440796529, జగ్గంపేట ఎస్సై 9440796569 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు...ఈ కార్యక్రమంలో జగ్గంపేట పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు,

# దండు భాస్కరావును పలకరించిన ముద్రగడ పద్మనాభరెడ్డి

ప్రజా భూమి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి గ్రామానికి చెందిన ముద్రగడ అనుచరులు దండు భాస్కర్ రావు ఇటీవల కాలంలో గుండెకు స్టంట్ వేయించుకున్న కారణంగా వారిని పలకరించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం రెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, ముద్రగడ అభిమానులు, ఉత్తర కంచి గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పవన్ చిత్రపటానికి కి పాలాభిషేకం చేసిన పట్టు రైతులు..

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం లో పట్టు రైతులు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి మేము తెచ్చుకున్న గుడ్లు లో సమస్య వల్ల పట్టు పురుగులు గుళ్ళు పెట్టడం లేదని మీడియా ముఖంగా మా సమస్యను ఎంఎల్ఏ పవన్ కళ్యాణ్ కి తెలుపము..మా సమస్యలు తెలుసుకొని 48 గంటలలోనే సమస్యకు పరిష్కారం చూపుతూ మమ్మల్ని ఆదుకున్న మా ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు.సమస్య తెలుసుకుని 48 గంటల్లోనే పరిష్కారం చూపిన నాయకుడు దేశంలోనే ఎక్కడ ఉండడు. గత 5 సంవత్సరాల్లో పట్టు రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు..చెప్పులు అడిగేలా మా కష్టాలను చెప్పుకునేందుకు ఆఫీసులు చుట్టూ తిరగమే గాని మాకు ఎటువంటి న్యాయం జరగలేదు.సామర్లకోటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు గత ముఖ్యమంత్రి జగన్ రాగా, మా సమస్యలు తెలుపుకునేందుకు రైతులం అందరం అక్కడికి వెళ్ళాం, మా మెడలో ఉన్న పచ్చ కండువాలు చూసి అమరావతి నుంచి వచ్చిన రైతులనుకొని దగ్గరికే రానివ్వకుండా నెట్టేశారు.ఏ నాయకుడు మమ్మల్ని పట్టించుకున్నదే లేదు.పట్టు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఎప్పుడు రాలేదు..ఏం చేసాడో ఎలా చేసాడో తెలియదు గాని ఈ రోజు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించారు..ఇలాంటి నాయకుడు మా నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా రావడం మా అదృష్టం..

ప్రజాభూమి

ఏలూరు

## జనవాణి కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా వినతుల వెల్లువ.

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



జనసేన కేంద్ర కార్యాలయంలో రెండవ రోజు నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో గురువారం ఉదయం ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించిన జనసేన పార్టీ పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు. రాష్ట్ర లారీ మెకానిక్ యూనియన్ వారు వారి యొక్క సమస్యను జనవాణి కార్యక్రమం ద్వారా తెలియజేసారు.వినతుల అందించిన వారి సమస్యను సంబంధిత అధికారులకు ఆదేశించి సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.బాధితులు తెలిపిన సమస్యలు నమోదు చేసి, తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, లీగల్ సెల్ సభ్యులు,జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వివో ఏల ధర్నా

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలంలో వెలుగు వివో ఏల సిఐటియు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండో రోజు సిఐటియు అనుబంధ కార్యాలయం నుండి ప్రదర్శనగా స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని రెండో రోజునిరసన కార్యక్రమాలు నిర్వహించారు. వివో ఎలా సిఐటియు అనుబంధ సంఘం మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు చెప్పారు. ఎంపీడీవో కార్యాలయంలో సూపర్డెంట్ కె మంగతాయారికి వినతి పత్రం అందించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివో ఏల పై జరుగుతున్న ఉన్న వేధింపులు ఉద్యోగ భద్రత ఐదు నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో వివో ఎలా అధ్యక్షులు ఉడా రమణ, వివో ఎలా సెక్రటరీ వై. వరలక్ష్మి ,రాజేశ్వరి లక్ష్మి, కుమారి ,మంగ, మండలంలోని అన్ని పంచాయతీల నుండి అధిక సంఖ్యలో వివో ఎల్ పాల్గొన్నారు.

## శాసనసభ్యులపై సోషల్ మీడియాలో జరుగుతున్న విష ప్రచారంపై ఫిర్యాదు

ప్రజాభూమి, టి.నరసాపురం.



జనసేన శాసనసభ్యుల పై సోషల్ మీడియాలో జరుగుతున్న విష ప్రచారాన్ని ఖండిస్తూ, జనసేన పార్టీ శాసనసభ్యుల ప్రతిష్ట దిగజారేలా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ టి. నరసాపురం మండల కమిటీ తరపున మండల అధ్యక్షులు అడపా నాగరాజు టి. నరసాపురం పోలీస్ స్టేషన్లో ఎస్సై జయ బాబుకు పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అడపా నాగరాజు మాట్లాడుతూ జనసేన శాసనసభ్యులను అవమాన పరిచేలా ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని, వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకునే వరకు పోరాడతామని తెలిపారుఈ కార్యక్రమంలో సి హెచ్. నవీన్,ఆళ్ల బాలాజీ, తొమ్మిదెల్ల శ్రీనివాస్ ,రాఘవరాజు ,సురేష్, తోట సాయి,తోట రామకృష్ణ, సింగంశెట్టి పండు, దించినాడ బ్రహ్మం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమం.

ప్రజాభూమి, టి.నరసాపురం.




టి.నరసాపురం 2 రైతూసేవ కేంద్రం వద్ద రైతులకు సమాచార హక్కు చట్టం 2005 గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది .రైతులు ఏ శాఖ కు సంబంధించిన సమాచారాన్ని లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేసి తపాలా కార్యాలయం ద్వారా పంపాలి.దరఖాస్తు అందిన వెంటనే కార్యాలపు అధికారి సమాచారాన్ని నెల లోపు దరఖాస్తుధారుడికి పంపాలి.అధికారులు ఇచ్చిన సమాచారానికి సంతృప్తి చెందక పోతే మళ్ళీ సమాచారం పొందవచ్చు.మండలం లో సహాయ పౌర సమాచార అధికారి మరియు డివిజన్ స్థాయి లో పౌర సమాచార అధికారి మరియ జిల్లా లో ఆపిల్ అధికారి వుంటారు.ఈ కార్యక్ర మానికి మండల వ్యవసాయాధికారి బి.సుమలత,రైతు సేవ కేంద్రం సిబంది కె.నరేంద్ర మరియు రైతులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ సమాచారా హక్కుని ప్రతి రైతు ఉపయోగించుకోవాలి - ఏవో సి పవన్ కుమార్

ప్రజా భూమి, కామవరపుకోట




రైతులు సమాచార హక్కు చట్టం సద్వినియోగం చేసుకోవాలని అందుకు అనుగుణంగా పలు సెక్షన్లు అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ శాఖ అధికారి సి పవన్ కుమార్ అన్నారు. కామవరపుకోట మండలం లోని తడికలపూడి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం-2005(ఆర్ టి ఐ) అవగాహన కార్యక్రమం ఎమ్మెల్సీ ఎలక్షన్ మోడల్ కోడ్ సూచనలు అనుసరించి కామవరపుకోట మండల వ్యవసాయ అధికారి, పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి వారు రైతులకు, గ్రామ ప్రజలకు సమాచార హక్కు చట్టం ఉద్దేశం ముఖ్యంగా " పాలనలో పారదర్శకతను సాధించడం " అని తెలియజేశారు. ఈ చట్టం క్రింద సమాచారాన్ని కోరే విధానం, చట్టంలోని ముఖ్యంశాలు, శిక్షలు, సమాచారం కోరుటకు చెల్లించాల్సిన రుసుము, మినహాయింపుల గురించి వివరించారు. అదేవిధంగా కేంద్రా మరియు రాష్ట్ర సమాచార కమిషన్ నియామకం వీరి పదవీకాలం, అర్హతలు, అధికార విధులు మొదలైన వాటి గురించి తెలియజేశారు. పైన తెలిపిన వాటిని అనుసరిస్తూ రైతులు, ప్రజలు పారదర్శకత సమాచారం పొంది మేలు పొందాలని మండల వ్యవసాయ అధికారి సి. పవన్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది మొదలైన వారు హాజరయ్యారు.

## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ ఉచిత వైద్య శిబిరం నిర్వహణ.

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు




ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో క్యాన్సర్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ఏలూరు శాంతినగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. క్యాన్సర్ ను ముందుగానే గుర్తించినట్లయితే నయం చేయడానికి వీలుందని, క్యాన్సర్ వ్యాధిని కలిసికట్టుగా జయిద్దామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. అత్యాధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో భయపడాల్సిన అవసరం లేదని, ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తుందని మహిళలకు భరోసా కల్పించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సోదరీమణుల ఆరోగ్యాన్ని పరిగణలోకి తీసుకుంటూ ఇకపై ప్రతినెలా క్యాన్సర్ నిర్ధారణ ఉచిత వైద్య శిబిరాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. విజయవాడ ఆస్పత్రి నిపుణుల బృందం వైద్య శిబిరానికి తరలివచ్చిన మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. శిబిరానికి తరలివచ్చిన 100 మంది మహిళలు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు సద్వినియోగం చేసుకున్నారు.

## సర్ .సి.వి .రామన్ మరియు మెడమ్ మేరీ క్యూరీ జయంతి వేడుకలు.

ప్రజాభూమి,టి.నరసాపురం



స్థానిక విజన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్తలు సర్. సి.వి.రామన్ మరియు మేడమ్ మేరీ క్యూరీ జయంతి వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ (జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు) పురం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నాడు నిర్వహించారు. ముందుగా ఆ శాస్త్రవేత్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ గురుకుల (బాలుర) పాఠశాల, అప్పలరాజుగూడెం ప్రిన్సిపాల్ డి. ఎస్. బి. శంకర రావు మాట్లాడుతూ "విద్యార్థులు చిన్నతనం నుంచి విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తి కలిగి ఉండాలని అన్నారు. సమాజానికి మేలు చేసే వస్తువులను, విషయాలను కనుగొనేందుకు తమ జీవితాలను ధారపోసిన అద్భుత శాస్త్రవేత్తలు సి.వి. రామన్ మరియు మేడం క్యూరీ అని అన్నారు. అటువంటి శాస్త్రవేత్తలను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని సమాజం కోసం పాటుపడే భావి భారత శాస్త్రవేత్తలుగా కావాలని ఆకాంక్షించారు.పాఠశాల కరెస్పాండంట్ (జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు) పురం.శ్రీనివాస్ మాట్లాడుతూ విజ్ఞాన ఆకాశంలో తేజోవంతమైన తారలుగా నిలిచిన శాస్త్రవేత్తలు సి.వి.రామన్ మేడమ్ మేరీ క్యూరీ లు అని అన్నారు. భౌతిక, రసాయన శాస్త్రాలలో తమ అద్భుతమైన ఆవిష్కరణల ద్వారా మానవ అభ్యుదయానికి, సమాజ సౌఖ్యానికి తద్వారా ప్రపంచ సౌభాగ్యానికి బాటలు వేసిన మహనీయ శాస్త్రవేత్తలు వీరిద్దరూ అని అన్నారు. అటువంటి వారిని అందరూ ఆదర్శంగా తీసు కోవాలని అన్నారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రామన్ మరియు మేరీ క్యూరీ గురించిన వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిధులుచే బహుమతులు అందజేయబడ్డాయి.ఈ కార్యక్రమంలోగురుకుల పాఠశాల గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయినిలు విజయలక్ష్మి, వరలక్ష్మి, సులోచన, ప్రియాంక, జ్యోతి, అనూష, రమ్య శ్రీ, మధులత, ప్రశాంతి, సుకన్య, నక్షత్ర మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులలో సేవభావం ఎక్కువ

### ఏలూరు జిల్లా స్కౌట్స్ ట్రైనింగ్ కమిషనర్ శ్రీ బిరుదుగడ్డ నాగేశ్వరరావు

ప్రజా భూమి, కామవరపుకోట



ఏలూరు జిల్లా కామవరపుకోట మండలంలోని రావికంపాడు ఉన్నత పాఠశాల మహాత్మ జ్యోతి రావ్ పూలే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు స్కౌట్స్ ఫ్లాగ్ డే మరియు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏర్పాటు అయ్యి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని వజ్రోత్సవం జరుపుకొంటున్న సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఈ రోజు ఫ్లాగ్ డే సందర్భంగా పాఠశాల యందు సమావేశం స్కౌట్ ఉపాధ్యాయులు బిరుదుగడ్డ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్కౌట్స్ స్థాపకులు లార్డ్ బిడెన్ పాల్ కు నివాళులు అర్పించారు.ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బొడ్డు రాములు మాట్లాడుతూ స్కౌట్ లో చేరిన ప్రతీ విద్యార్థికి సేవభావం, క్రమశిక్షణ, సహనం, సహాయం మొదలైన సుగుణాలు ఏర్పడతాయని తెలిపారు.కాబట్టి అందరూ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులుగా యూనిట్ లో చేరాలని, భవిష్యత్ బాగుంటుంది అని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్ కుమార్, మురళీ, రమేష్, బాలాచలం, రాధాకృష్ణ, బాలాజీ పాల్గొన్నారు. అనంతరం లీఫ్ కటింగ్ ఆర్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు మంచి హారిక, మాన్యం తిరుబాల సాయి పవన్ వినయ్, మజ్జి హేమంత్ సాయికు బహుమతి ప్రధానం చేసారు.

## లీడర్ షిప్ శిక్షణా తరగతులను రద్దు చేయాలి

### - ఏ టి ఏ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆరు రోజులు పాటు జరుగుతున్న లీడర్ షిప్ శిక్షణా తరగతులను రద్దు చేయాలని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ( ఏ టి ఏ ) రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుట్టాయిగూడెం నందు ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా,మండల నాయకులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో జలగం రాంబాబు మాట్లాడుతూ లీడర్ షిప్ శిక్షణా కార్యక్రమంలో ఉన్న పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం,ఉదునుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తోట రత్నకుమార్ గారు బుధవారం గుండెపోటుతో మృతి చెందారని ఆవేదన వ్యక్తంచేశారు.రెండు మూడు జిల్లాలకు కలిపి ఒకేచోట రెసిడెన్సియల్ పద్ధతిలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఎఫ్.ఎల్.ఎన్. శిక్షణను,అలాగే ప్రధానోపాధ్యాయులకు లీడర్ షిప్ శిక్షణా కార్యక్రమాలు ఆరురోజులు పాటు నిర్వహించడంను ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ తీవ్రంగా విమర్శించింది.ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ప్రభుత్వం శిక్షణా తరగతులను రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహించడం తగదన్నారు.లీడర్ షిప్,ఎఫ్.ఎల్.ఎన్. శిక్షణా తరగతులను ఉపాధ్యాయులకు ఒత్తిడి లేకుండా నాన్-రెసిడెన్షియల్ పద్ధతిలో మండల స్థాయిలో నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సరియం నాగేశ్వరరావు,జిల్లా ఉపాధ్యక్షుడు తెల్లం గంగరాజు,జిల్లా కౌన్సిలర్ వంకా శ్రావణ సంధ్య, బుట్టాయిగూడెం మండల ప్రధాన కార్యదర్శి పూసం రమేష్, ఉపాధ్యక్షురాలు నూపా పార్వతి,మండల కార్యదర్శులు కోర్స సుబ్బారావు,మూలెం బాలాజీ, పోలవరం మండల అధ్యక్షుడు కాకం రాజశేఖర్, మండల కార్యదర్శి సవలం రాజశేఖర్ పాల్గొన్నారు.

## సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన డిసిహె చ్ ఎస్ డాక్టర్ పాల్ సతీష్ కుమార్

ప్రజాభూమి బుట్టాయగూడెం.



స్థానిక సామాజిక ఆసుపత్రిని జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ పాల్ సతీష్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో వివిధ విభాగాల పరిశీలన అనంతరం డి సి హెచ్ ఎస్ డాక్టర్ పాల్ సతీష్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ సామాజిక ఆసుపత్రుల సాధారణ తనిఖీలలో భాగంగా గురువారం బుట్టాయిగూడెం సామాజిక ఆసుపత్రిని సందర్శించినట్లు చెప్పారు. ఆసుపత్రిలో వైద్యుల పనితీరు, రోగులకు అందుతున్న సౌకర్యాలు, ఇన్ పేషెంట్లకు భోజన వసతులు, మందుల లభ్యత, తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలన చేసినట్లు చెప్పారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న శిధిలావస్థకు చేరిన భవనాలను తొలగించి, 12 పడకలతో గర్భవతుల మీటింగ్ రూమ్ నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సందర్శన సమయంలో విధులలో ఉండవలసిన సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఎటువంటి అనుమతి లేకుండా గైర్హాజరయ్యారని, తాను ఆసుపత్రిని సందర్శించి తిరిగి టేబుల్ పై లీవ్ లెటర్ ప్రత్యక్షమైందని తెలిపారు. ఆసుపత్రిలో నిర్వహణలో అందిన ఫిర్యాదులపై భీమవరం జిల్లాకు చెందిన డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ సోమ, మంగళవారాలలో పూర్తిస్థాయి విచారణ చెప్పారు. అనంతరం ఆసుపత్రిలోని వైద్యాధికారులతో సమావేశ నిర్వహించారు.

## సమాచారం పొందడం ప్రతి పౌరుడి హక్కు



ప్రజాభూమి బుట్టాయగూడెం.

ప్రతి పౌరుడు అవసరమైన సమాచారాన్ని పొందడం హక్కుగా భావించాలని కోట రామచంద్రపురం ఐటీడీఏ వ్యవసాయ సహాయ సంచాలకులు పిజ.బుజ్జిబాబు తెలిపారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో గురువారం సమాచార హక్కు చట్టం 2005 పై మండల స్థాయిలో రైతులకు, గ్రామస్థాయి రైతు సేవా కేంద్రం సిబ్బందికి, మండలంలో గల ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు షాపు యజమానులకు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన పి. జి. బుజ్జి బాబు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాచారం తీసుకోవడం అనేది ప్రతి పౌరుని హక్కు అని తెలియజేస్తూ, సమాచార హక్కు చట్టం 2005 గూర్చి, విధి విధానాలు గూర్చి తెలిపారు. ప్రతి రైతు మరియు ప్రతి పౌరుడు అవసరం మేరకు సమాచారం పొందడం అనేది హక్కుగా భావించాలని తెలియజేశారు. ఈ సమాచారం ప్రతి గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అవసరం మేరకు సరైన పద్ధతి ద్వారా అధికారుల వద్ద నుండి సమాచార హక్కు చట్టం ద్వారా పొందవచ్చునని అన్నారు. ఈ సమాచార హక్కు చట్టంపై ప్రతి గ్రామస్థాయిలోనూ అందరూ రైతు సోదరులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, వ్యవసాయ సహాయ సంచాలకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వ్యవసాయ అధికారి కె.లక్ష్మీ కుమారి, ఆయా గ్రామస్థాయి రైతు సేవా కేంద్రం సహాయకులు, రైతులు హాజరయ్యారు

## జిల్లాలో ఉచిత గ్యాస్ సిలండర్లో ఇంతవరకు 42,320 మంది లబ్ధిదారులు రూ. 3. 51 కోట్ల రూపాయలు సబ్సిడీ జమ

**అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఉచిత గ్యాస్ సిలండర్ అందుతుంది, ఆందోళన చెందవద్దు**

**దీపం -2 పథకం వివరాలను పాత్రికేయుల సమావేశంలో తెలియజేసిన జాయింట్ కలెక్టర్ పి.. ధాత్రిరెడ్డి**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు

జిల్లాలోని దీపం-2 ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం ఇంతవరకు 42 వేల 320 మంది లబ్దిదారులకు 3. 51 కోట్ల రూపాయలు సబ్సిడీగా అందించామని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో గురువారం సాయంత్రం దీపం-2 పథకం అమలుపై పాత్రికేయుల సమావేశంలో వివరాలను తెలియజేసారు. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ట్రైబల్ ప్యాకేజి, దీపం -1, జనరల్, సీఎస్.ఆర్., పీ.ఎం. ఉజ్వల లకు చెందిన వారు ఉచిత ఎల్పీజీ సిలండర్లు పొందేందుకు అర్హులన్నారు. వీరికి ఉచిత గ్యాస్ సిలెండరుకు రైస్ (తెల్లరంగు) కార్డు, బ్యాంకు అకౌంట్ తో ఆధార్ అనుసంధానం, వినియోగంలో ఉన్న గ్యాస్ కనెక్షన్ ఉండాలన్నారు. జిల్లాలో 6 లక్షల 31 వేల 044 రైస్ కార్డులు ఉన్నాయని, వాటిలో ఎల్పీజీ డేటా తో 4 లక్షల 75 వేల 723 సరి చేస్తున్న అని చెప్పారు.



## హెల్మెట్లు ధరించిన బైక్ రైడర్లకు పోలీసుల బహుమతులు

ప్రజాభూమి, గొల్లప్రోలు



ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్లు ధరించిన బైక్ రైడర్లకు గొల్లప్రోలు పోలీసులు గిఫ్ట్ లు అందజేశారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం స్థానిక టోల్ ప్లాజా వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్లు ధరించి ప్రయాణిస్తున్న బైక్ రైడర్లతో ముచ్చటించిన పోలీసులు వారిని ఆత్మీయంగా పలకరిస్తూ పూల బొకేలను గిఫ్ట్ లుగా అందజేశారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణిస్తూ ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వారిపై ఈ– చలానాలను విధించారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. నిబంధనలకు అనుగుణంగా ప్రయాణిస్తూ హెల్మెట్ ధరించిన పలువురు బైక్ రైడర్లను అభినందించడం జరిగిందన్నారు. ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ తో పాటు తప్పని సరిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్స్ అమ్మిరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తన తోనే దైవానుగ్రహం

### బ్రహ్మకుమారి కేంద్రం జోన్ ఇన్ ఛార్జ్ రజనీ దీదీ

ప్రజాభూమి, గొల్లప్రోలు



సత్ప్రవర్తనతో మెలగినవారికే దైవానుగ్రహం లభిస్తుందని బ్రహ్మకుమారి కేంద్రం కాకినాడ జోన్ ఇన్ ఛార్జ్ రజనీదీదీ తెలిపారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలోని పట్టు పరిశ్రమల కేంద్రంలో బ్రహ్మకుమారీ ఆశ్రమం ఆధ్వర్యంలో గురువారం కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక సమావేశంలో రజనీదీదీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సహజ రాజా యోగాను అభ్యసించాలని కోరారు. యోగాను అభ్యసించడం ద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చునని పేర్కొన్నారు. మంచి ప్రవర్తన, పరోపకారం ద్వారానే శివ బాబా అనుగ్రహం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి కేంద్రం గొల్లప్రోలు ఇన్చార్జ్ చంద్రకళ అక్కయ్య, జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, గొల్లప్రోలు నగర పంచాయతీ చైర్ పర్సన్ గంద్రేటి మంగతాయారు శ్రీరామచంద్రమూర్తి, మాజీ సొసైటీ అధ్యక్షుడు జ్యోతుల భీముడు, మాధురి విద్యాసంస్థల చైర్మన్ కదారి తమ్మయ్య నాయుడు, సాయి ప్రియ సేవాసమితి అధ్యక్షుడు, జనసేన జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్, టిడిపి నాయకుడు పేకేటి నాగేశ్వరరావు, పలువురు జనసేన నాయకులు, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

## రీ సర్వే సమస్యలను పరిష్కరించేందుకే గ్రామసభలు

### తహసీల్దార్ సత్యనారాయణ

ప్రజాభూమి, గొల్లప్రోలు



రీ సర్వేలో భూములకు సంబంధించి ఏర్పడిన సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రీసర్వే గ్రామ సభలు నిర్వహిస్తుందని గొల్లప్రోలు తహసిల్దార్ సత్య నారాయణ తెలిపారు. గురువారం గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో రీ సర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ రీ సర్వేలో భూముల వ్యత్యాసం తేడా వచ్చినా, ఇతర సమస్యలు ఏర్పడినా రైతులు దరఖాస్తు చేసుకుంటే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ వై కేదారేశ్వరరావు, ఆర్ ఎస్ డి టి మస్తానీ, ఆర్ ఐ డి బాలకృష్ణ, పలువురు వీఆర్వోలు, రైతులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న 104 అంబులెన్స్ లో పనిచేస్తున్న డ్రైవర్స్ కి ఉద్యోగస్తులు బకాయిలు వెంటనే చెల్లించాలి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు. కొత్తపల్లి మండలాల్లో 104 అంబులెన్స్ లో పనిచేస్తున్న డ్రైవర్స్ అండ్ మరియు ఉద్యోగస్తులకు పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేసి జీవో నెంబర్ 7 ద్వారా వేతనాలు చెల్లించి 104 కార్మికులను ఆదుకోవాలని ఏం.ఏం. యు ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక యు కొత్తపల్లి మండలం తాహసిల్దార్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16సంవత్సరాల నుండి 104 అంబులెన్స్ ద్వారా ప్రజలకు సేవలు చేస్తున్నామాని, గతంలో 104 డ్రైవర్లు, డి.ఇ.ఓ ప్రభుత్వం ఆధీనంలో పనిచేస్తున్న వారిని వైసిపి ప్రభుత్వం అరబిందో యాజమాన్యానికి అప్పగించి ఈ నాలుగున్నర సంవత్సరాల పాటు ఇబ్బందులకు గురి చేసిందని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని అరబిందో యాజమాన్యంతో చర్చించి ఇప్పటివరకు బకాయిలు ఉన్న వేతనాలను 104 ఉద్యోగులకు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దానిలో భాగంగా 14 రోజులపాటు నల్ల బ్యాడ్జీలతో తమ నిరసన తెలియజేస్తామని అన్నారు. అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసెనకుర్తి ప్రసాద్, మద్దాల సతీష్, ఏడిద తాతాజి, గోంటేటి రవిబాబు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి తలపంటి బుజ్జి చేయూత

ప్రజాభూమి శంఖవరం :



శంఖవరం మండలంలోని ఎస్, అచ్చంపేట గ్రామానికి చెందిన చింతపల్లి గుర్రాజు ఇళ్లు ఇటీవల ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి పూర్తిగా దగ్ధం అయింది. దీనితో చింతపల్లి కుటుంబం నిరాశ్రయులైంది. బాధిత కుటుంబానికి శంఖవరం మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తలపంటి బుజ్జి తనవంతు చేయూతనదించారు. ప్రత్తిపాడు నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు చేతుల మీదగా బియ్యం, నిత్యవసర సరుకులు,ఆర్థిక సాయం అందించారు. జనసేన పార్టీలో కొనసాగుతున్న తలపంటి బుజ్జి కార్యకర్తలతో పార్టీని బలోపేతం చేయడంతో పాటు, పలు సేవా కార్యక్రమాలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో గొర్లి నాగేశ్వరరావు,నర్రాల రామకృష్ణ, సాయి,అచ్చంపేట జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర దశ దిశను మార్చేది చంద్రబాబే..'పిల్లి'రిఫరల్ ఐడి సభ్యత్వలలో రాష్ట్రంలో 3 వ స్థానం

### 15వేల సభ్యత్వ నమోదు తో జిల్లాలో మొదటి స్థానం

ప్రజాభూమి,కాకినాడ రూరల్

రాష్ట్ర దశ దిశను మార్చేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేనని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. ఇంద్రపాలెం, రేపూరు గ్రామలలో కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు తెదేపా శ్రేణులతో కలిసి టీడీపీ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలు చంద్రబాబు పై నమ్మకంతోనే కూటమి ప్రభుత్వానికి ఘన విజయం చేకూర్చారని అందుకానుగుణంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి నేతలు అద్భుతమైన పాలన అందిస్తున్నారని కొనియాడారు. అనుకనుగుణంగా ప్రజలు టీడీపీ సభ్యత్వం పొందెందుకు ఎంతో శ్రద్ధ కనబరుస్తూ



నమోదు చేసుకుంటున్నారని,తమ రిఫరల్ ఐడి ఉపయోగించి సభ్యత్వ నమోదు చేసుకోవడం తో రాష్ట్రంలో 3వ స్థానంలో నిలిచామని,ఇప్పటికి 15వేలకు పైగా సభ్యత్వాలు నమోదు చేసి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచేలా నాయకులు, కార్యకర్తలు ఎంతో శ్రమించారని అన్నారు. చంద్రబాబు నూతన ఒరవడికి శ్రీకారం చూడుతున్నారని ప్రతినెలా ఒకటో తారీఖున అందించే పింఛన్లు ఏదైనా కారణంతో ఆ నెలలో తీసుకోకపోయినా మరుసటి నెలలో రెండు పింఛన్లు కలిపి తీసుకునే విధంగా ప్రకటించడం హార్శించదగ్గ విషయమన్నారు.

ఇచ్చిన హామీ నెరవేరస్తూ దీపం 2 పథకం ద్వారా లబ్దిదారుల ఖాతాల్లో సుమారు రూ. 20కోట్లు జమ చేసిందన్నారు. 2014–18 మధ్య నీరు–చెట్టు పెండింగ్ బిల్లులు చెల్లింపులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని, 4.57 లక్షల పనులకు సంబంధించి రూ. 331 కోట్లు విడుదల చేయాలని కేబినెట్ నిర్ణయించిందని అలాగే ఎనర్జీఎస్ చట్టం ప్రకారం 12% వడ్డీ ఇవ్వాలనే అంశంపైనా కేబినెట్ చర్చిం చిందన్నారు. ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభు త్వం క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభిస్తోందని తెలి పారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్పీజీ కనెక్షన్ ఉన్న బియ్యం కార్డుదారులందరూ దీపం-2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లకు అర్హులు..

### -జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



జిల్లాలో ఎల్పీజీ కనెక్షన్ ఉన్న బియ్యం కార్డుదారులందరూ దీపం–2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లకు అర్హులని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. గురువారం కలెక్టరేట్ లో జేసీ రాహుల్ మీనా పౌరసరఫరాల అధికారులతో కలిసి దీపం–2 పథకంపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సిలిండర్ను బుక్ చేసుకునే ముందు యాక్టివ్ ఎల్పీజి కనెక్షన్, రైస్ కార్డ్ రెండింటికీ లింక్ చేయబడిన గ్యాస్ లబ్ధిదారులందరు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఎల్పీజీ కనెక్షన్ ఉన్న బియ్యం కార్డుదారులందరూ దీపం–2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లకు అర్హులన్నారు. లబ్ధిదారులు ఆధార్ కు అనుసంధానం చేయబడిన ఫోన్ నెంబర్ కు సందేశం వస్తుందన్నారు. ఫోన్ నెంబర్ కు సందేశం రాకపోయిన లబ్ధిదారుల ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ఎవరైనా వినియోగదారు వారి అర్హత గురించి తెలిసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1967కు కాల్ చేయాలన్నారు. లేదా సమీపంలోని గ్యాస్ ఏజెన్సీ లేదా పౌరసరఫరాల కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన తెలిపారు. ఆన్లైన్ పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేయచ్చాన్నారు. నాలుగు చక్రాల వాహనాలు కలిగి ఉన్న బియ్యం కార్డుదారులు, ప్రభుత్వ ఉద్యోగం, పన్ను చెల్లింపుదారులు, 10 కంటే ఎక్కువ ఏకరాల భూమి కలిగిన సగటున 6 నెలలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ కరెంట్ బిల్లు నమోదు అయ్యే లబ్ధిదారుల 3 ఉచిత గ్యాస్ సిలిండర్లకు అనర్హులని జేసీ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎంవీ.ప్రసాద్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ, క్రీమీలేయర్ పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఉపసంహరించుకోవాలి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం కాకినాడ గురువారం ఉదయం కాకినాడ కచేరిపేటలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో ఆంధ్ర మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎస్సీ రిజర్వేషన్ వ్యతిరేక పోరాట సమితి కాకినాడ జిల్లా మాల మహానాడు జెఎసి అధ్యక్షుడు సిద్ధాంతుల కొండబాబు అధ్యక్షతన అఖిల భారత మాల సంఘాల జెఎసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను, క్రీమీలేయర్ పై ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు వెంటనే సమీక్షించి ఉపసంహరించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఈ నెల 18వ తేదీన కాకినాడ అంబేద్కర్ భవన్లో నిర్వహించే సమావేశానికి మాలలు అందరూ వేలాదిగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న పివి రావు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, అఖిల భారత మాల సంఘాల జెఎసి వర్కింగ్ కమిటి చైర్మన్ పండు అశోక్ కుమార్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ధనరాజ్ శ్యాంలు కాకినాడలోని అంబేద్కర్ భవన్లో జరిగే కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 18వ తేదీన పెద్ద ఎత్తున జరగబోయే సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా కార్యక్రమానికి విచ్చేసిన జెఎసి నాయకులు అందరికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతీ గ్రామంలోని ఎస్సీ వర్గీకరణ పై అవగాహన సదస్సులు నిర్వహించి, అందరూ కూడా తమ తమ బాధ్యతగా చొరవ తీసుకుని స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి, పిఠాపురం నియోజకవర్గం ఇన్చార్జి ఖండవల్లి లోవరాజు, జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ ఏనుగుపల్లి కృష్ణ, మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి లింగం శివ ప్రసాద్, బీఎస్పీ తుని నియోజకవర్గం ఇన్చార్జి తంతడి కిరణ్, దళిత బహుజన ఫ్రంట్ నాయకుడు తోటి చంగళరావు, ఆడబాక గురునాథ్, పొలిపల్లి సూర్య భగవాన్ (బాబీ), బీఎస్పీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్చార్జి అపురూప్ తదితరులు పాల్గొన్నారు.

## జల ఉత్సవం పై వాలంటీర్లు కు శిక్షణా, అవగాహన ర్యాలీ



ప్రజాభూమి, వి.ఆర్.పురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల 6 నుంచి 20వ తేదీ వరకు జిల్లాలో జల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఏఎస్ దినేశ్కుమార్ ఆదేశించగా, అట్టి కార్యక్రమాన్ని గురువారం స్థానిక రేఖపల్లి వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు ఆద్వర్యంలో జల ఉత్సవం పై వాలంటీర్లకు శిక్షణా, అలాగే గ్రామంలో అవగాహనా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పిటీసి వాళ్ల రంగారెడ్డి, ఎంపిపి కారం లక్ష్మి మాట్లాడుతూ నీటి వనరులను సంరక్షించడంలో స్థానిక సంఘాల భాగస్వామ్యం కీలకమైనదని, గ్రామ పంచాయతీ పరిధిలో నీటి భద్రత, పరిరక్షణ, నైపుణాభివృద్ధితో యాజమాన్య భావాన్ని పెంపొందించి, నీటి శాశ్వత సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. జల సంరక్షణ, నీటి లభ్యత, తాగునీటి పథకాలు శుభ్రం చేయడం, క్లోరినేషన్ పనులు నిర్వహించటం తదితర అంశాలపై జల ఉత్సవం కార్యక్రమం పై వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హనుమంతు శశిభూషణ్ రావు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ హాస్టల్లో వైద్య శిబిరం




ప్రజాభూమి, వి.ఆర్.పురం

స్థానిక రేఖ పల్లి ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ హాస్టల్లో గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. జ్వరం కేసులకు రక్త పూతలు తీసి ల్యాబ్ కు పంపించి, ఇక్కడ టైపాడ్ కేసులు వస్తున్నాయి కావున వారికీ క్లోరైనేషన్ చేసిన నీరు వేడి చేసిన నీళ్ల త్రాగమని చెప్పటం, పరిసరాల పరిశుభ్రత గురించి, హ్యాండ్ వాసింగ్ గురించి చెప్పటం స్టాక్ రూమ్స్ వెరిఫై చేయటం, అలాగే ఈ రోజు క్యాన్సర్ డే కావున క్యాన్సర్ గురించి పిల్లలకు హావగాహన కల్పించారు. క్యాన్సర్ కరకాలు చుట్ట, బీడీ తాగటం, పొగాకు గుట్కాలు నామలటం, లిక్కర్ తాగటం వంటివి మనాలి అని తల్లి దండ్రులకు చెప్పండి అని విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ భద్రకాళి, హెచ్ వి పున్నమ్మ, ఏ ఎన్ ఎం పార్వతి, హెచ్ ఏ శ్రీనివాస్, ఆశలు జ్యోతి సుజాత హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుపూడిలో అయ్యప్ప స్వామి లక్ష బిళ్వార్చన పూజకు హాజరైన తుమ్మలపల్లి రమేష్

ప్రజా భూమి కిర్లంపూడి

కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో నిన్న అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి లక్ష బిల్వార్చన పడిపూజ మహోత్సవ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అధిదిగా పాల్గొన్నారు. ముందుగా అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వేద పండితులు వారికి ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠంశెట్టి రమేష్,హరితేజ, రామవరం ఎంపిటిసి దొడ్డా శ్రీను,మాదారపు వీరబాబు రాజనాలశ్రీను,కాయల మణికంఠ,బచ్చుల రాజు పాల్గొన్నారు



## యురేనియం తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలి

ప్రజాభూమి, జగ్గంపేట

కర్నూలు జిల్లా కపట్రాల గ్రామల పరిధిలో యురేనియం తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు–కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం కర్నూలు జిల్లా కేంద్రంలో సిపిఐ పార్టీ ఆఫీసులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అమెరికా,రష్యా లాంటి అభివృద్ధి చెందిన దేశాలలో యురేనియం సృష్టించిన పెను ముప్పుని అరికట్టలేని ఈ యురేనియం తవ్వకాలు మన రాష్ట్రంలో అనుమతి ఇవ్వడం చూస్తుంటే కేంద్రం ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ఎలా దాసోహం అవుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన తెలిపారు. యురేనియం తవ్వకాలకు కేంద్రం అనుమతి ఇచ్చి ముందు కనీసం ప్రజా అభిప్రాయ సేకరణ కూడా చేయడం మానేశారంటే నరేంద్ర మోది నిరంకుశత్వాని అద్దం పడుతుంది అన్నారు. ప్రజల,పర్యావరణ వినాశనానికి పూనుకుని



ఇలాంటి నిర్ణయాలపై ప్రజలు తీవ్రమైన ప్రతిఘటన పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## త్రాగునీరు పైపులైన్లు కు సర్పంచ్ సతీష్ రావు శ్రీకారం!

ప్రజాభూమి, రామచంద్రపురం



రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో త్రాగునీరు పైపులైన్ల నిర్మాణానికి గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు గురువారం శ్రీకారం చుట్టారు.ప్రతీ ఒక్కరికీ త్రాగు నీరు అందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఆయన క్రొత్తగా త్రాగునీరు పైప్ లైన్ వేయుటకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. సుమారు అరవై వేల లీటర్ల త్రాగునీటి ట్యాంక్ తో పాటు సుమారు నాల్గు కిలోమీటర్ల పొడవు పైప్ లైన్ పనులు జరుగుతాయని ఈసంధర్భంగా సర్పంచ్ సతీష్ రావు తెలియజేసారు. ఈకార్యక్రమంలో బాగంగా తొలుత గురువారం స్థానిక ఎస్సీ పేట నుండి పనులను ఆయన ప్రారంభించారు.ఈకార్యక్రమంలో ఎస్సీ పేట పెద్దలు,సచివాలయం సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు బిక్ష ఏర్పాటు!





ప్రజాభూమి, రామచంద్రపురం.

రామచంద్రపురం పట్టణంలో అయ్యప్ప మాల ధరించిన పలువురు స్వాములకు బిక్ష ఏర్పాటు చేసారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణంలో గల శ్రీఅయ్యప్ప స్వామి అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉన్న అయ్యప్ప స్వాములకు గురువారం శ్రీకాకులపు సత్యనారాయణ, శ్రీకాకులపు చిన్ని స్వామి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా అయ్యప్ప స్వామి కి పూజా కార్యక్రమాలు నిర్వహించి శరణు ఘోష తో అయ్యప్ప పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిన్ని స్వామి, సత్తిబాబు స్వామి కుటుంబ సభ్యులు అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వాములచే వారికి చిరు సత్కారం నిర్వహించారు.

## ఎలక్షన్లో పెండింగ్ ఖర్చులు ఇవ్వాలని వీఆర్ఓలు వినతి!

### నియోజకవర్గంలో బిఎల్ఓలు వీఆర్ఓలు తాహశిల్దార్కు వినతిపత్రం.

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం నియోజక వర్గంలోని బిఎల్ఓలు జీతాలు తో పాటు ఎలక్షన్ ఖర్చుల నిమిత్తం ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని రామచంద్ర పురం నియోజకవర్గ పరిధిలో గల బూత్ లెవెల్ అధికారులు గ్రామ రెవెన్యూ అధికారులు సంయు క్తంగా రామచంద్రపురం తహశీల్దార్ వి.మాధురి కి ఒక వినతి పత్రం సమర్పించారు.2024 జనరల్ ఎలక్షన్ నిమిత్తం బూత్ నిర్వహణ ఖర్చులు 15, వేల రూపాయలకు గాను రామచంద్రపురం తాసిల్దార్ కార్యాలయం నుంచి 5వేల రూపాయలు మాత్రమే ఇవ్వగా మిగిలిన అమౌంట్ వీఆర్వోలు అప్పు చేసి బూత్ నిర్వహణ ఖర్చులు బరించి పూర్తి చేసామనితెలిపారు, మిగిలిన అమౌంట్ విషయం తాహసిల్దారు,ఆర్ డి ఓ లను గతంలో అడగ్గా బడ్జెట్ రాలేదని అని బడ్జెట్ వచ్చిన వెంటనే మీకు ఇస్తామని గతంలో హామీ ఇచ్చారన్నారు. కావున ఆ హామీ మేరకు ప్రస్తుతం బడ్జెట్ వచ్చిందని తెలిసిదని మాకు ఇంకా రావాల్సిన బకాయిలను ఇచ్చి న్యాయం చేస్తారని నియోజకవర్గంలో కాజులూరు, రామచంద్రపురం ,కె.గంగవరంమండలాలకు చెందిన వీఆర్ఓలు వినతిపత్రం ద్వారా కోరారు అలాగే గత మూడు సంవత్సరాల నుంచి బూత్ లెవెల్ అధికారులు (బిఎల్ఓ) జీతాలు ఇవ్వలేదని ఈ రెండు సమ స్యలను తగు చర్యలు తీసుకుని మాకు జీతాలు ఇప్పించాలని వీరు వినతి పత్రంద్వారా పేర్కొన్నారు..

## గ్రాడ్యుయేట్ల ఓటర్ల నమోదుకు మండల టీడీపీ నాయకులు కృషి


ప్రజాభూమి, వి.ఆర్.పురం



రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని గ్రాడ్యుయేట్ల ఓటర్ల నమోదుకు మండల టీడీపీ నాయకులు కృషి చేస్తున్నారు. టీడీపీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ ఆదేశాల మేరకు, గురువారం ఉదయం 10 గంటల నుండి రేఖపల్లి వీర్ల శ్రీనివాస్ నెట్ సెంటర్లో ఎంఎల్సి ఎలక్షన్ నిమిత్తం ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామం నుంచి ప్రతి రోజు పట్టభద్రులను గుర్తించి వారి నుంచి సర్టిఫికెట్లను సేకరించి వారి ఆధారాలను ఆన్లైన్ ప్రక్రియ అహర్నిశలు శ్రమించి అత్యధిక ఓట్లను నమోదు చేయించడం వంటి ప్రక్రియను వారు చేపట్టారు. ఇంకా ఓటర్ నమోదు ప్రక్రియ చిట్ట చివరి వరకు గ్రాడ్యుయేట్ లను నమోదు చేసే వరకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నా రావు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు, ఉప సర్పంచ్ ఆకోజు భాగ్య లక్ష్మి, కోశాధికారి, బూత్ కన్వీనర్ పెందుర్తి సుదర్శన్ రావు, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్ర ప్రసాద్, నియోజక వర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాశరావు, బూత్ కన్వీనర్ ఆకోజు రంగాచారి , కూర బ్రమయ్య పాల్గొన్నారు.

## నవంబర్ 9 తేది న నన్నయలో జాతీయ శతాధిక కవి సమ్మేళనం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం తెలుగుశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన యూనివర్సిటీ సెమినార్ హాల్ లో జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య వై.శ్రీనివాసరావు తెలిపారు. గురురవారం యూనివర్సిటీలో దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించి వివరాలు తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగుశాఖ, శ్రీశ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో జాతీయశతాధిక కవి సమ్మేళనం నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్ర మానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు ఒరిస్సా నుండి 150 మంది కవులు హాజరవుతారని చెప్పారు. యువతలో కవిత స్ఫూర్తిని నింపాలనే ఉద్దేశంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, కన్వీనర్ గా డా.తరపట్ల సత్యనారాయణ డా.తలారివాసు, డా.పి.వెంకటేశ్వరరావు, డా.సంజీవయ్య పాల్గొన్నారు.

## దీపం-2 పథకం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 43 గ్యాస్ ఏజేన్సీల ద్వారా 4,02,331 బుకింగ్స్ కాగా...ఇప్పటివరకు 3,59,462 మందికి గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు డెలివరి

**మొదటి ఉచిత సిలిండరు పొందుటకు 2025 మార్చి 31 వ తేది లోపు బుకింగ్ చేసుకొనే అవకాశం ఉంది.**
**గ్యాస్ సిలిండర్ డెలివరి పొందిన 48 గంటలలో సొమ్ము బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరుగుతుంది.**
**ఆధార్ నెంబరుతో అనుసంధానమైన గ్యాస్ కనెక్షన్ కార్డు ఈ కేవైసీ నమోదు చేసుకోవాలి**
**జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ వాగ్దానాలలో ప్రతిష్టాత్మకముగా అమలుపరిచిన ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలెండర్లు ఉచితంగా పొందు దీపం-2 పథకం ద్వారా తూర్పుగోదావరి జిల్లాలో గల 43 గ్యాస్ ఏజేన్సీల ద్వారా ఇప్పటివరకు గ్యాస్ సిలిండరు పొందుటకు 4,02,331 బుకింగ్స్ కాగా వాటిలో 3,59,462 మందికి గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు డెలివరి చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు గురువారం ఒక ప్రకటనలో తెలి పారు.మొదటి ఉచిత సిలిండరు పొందుటకు 2025 మార్చి 31 వ తేది లోపు బుకింగ్ చేసుకుని గ్యాస్ సిలందరు డెలివరి పొందుటకు సమయం ఉన్నద న్నారు. లబ్ధిదారులు ఎవ్వరూ కూడా ఏవిధమైన ఆందోళనకు గురి కానవసరం లేదని, లబ్ధిదారులు అందరూ ఆధార్ నెంబరుతో అనుసంధానమైన గ్యాస్ కనెక్షన్ కార్డుకు వారి యొక్క ఈ కేవైసీ నమోదు మరియు బ్యాంకు అక్కౌంట్ లింకు చేసుకోవాలనారు.

గ్యాస్ సిలిండర్ డెలివరి పొందిన తదుపరి లబ్ధిదారుకు 48 గంటల తర్వాత పనిదినాలలో ప్రభుత్వం నుండి సొమ్ము బ్యాంకు ఖాతాకు నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ వంట గ్యాస్ సిలిండర్లు పూర్తిగా గృహవినియోగాలు కోసం మాత్రమే వినియోగించాలని జాయింట్ కలెక్టరు. చిన్న రాముడు తెలిపారు.తెలుపు రంగు రేషన్ కార్డుదారులు అందరూ దీపం 2 పథకమునకు అర్హులన్నారు. ఈ కేవైసీ చేయించని వినియోగదారులు ఎవరైనా ఉంటే తమ దగ్గరకు వచ్చు గ్యాస్ డెలివరీ బాయ్ దగ్గర ఉండే మొబైల్ ద్వారా ఈ కే వై సి చేయించుకోవచ్చునన్నారు. ఎల్పిజి కనెక్షన్ కు తప్పనిసరిగా ఈకేవైకేసి ఉండాలని తెలిపారు. ఈ పథకం అమలులో ఎప్పటికప్పుడు జిల్లా పౌరసరఫరాల సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తూ ఉండాలని అధికారులుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. మరిన్ని వివరాలు కొరకు సందేహాలు నివృత్తి కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 1967కు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చునని జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు ఆ ప్రకటనలో తెలిపారు

## పోస్ట్ పేమెంట్ బ్యాంకింగ్ ద్వారా సామాజిక ప్రయోజనాలు!

### పోస్టల్ సూపరింటిండెంట్ శేషారావు.

ప్రజాభూమి రామచంద్రపురం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సామాజిక ప్రయోజనాలను పొందడానికి తపాలా శాఖలోని పోస్టుపేమెంట్ బ్యాంకింగ అక్కౌంట్లకు ఎన్‌పీసీఐ లింక్‌ను యాక్టివ్ చేయించుకోవాలని రాజమండ్రి పోస్టల్ సూపరింటిండెంట్ కె .శేషరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించే వివిధ పథకాలకు సంబంధించి పోస్ట్ బ్యాంకింగ్ అక్కౌంట్ల ద్వారా అందించేందుకు డైరెక్టర్ బినిఫిషియర్ ట్రాన్స్‌ఫర్ విధానాన్ని అమలు చేసేందుకు కొత్త ఖాతాలను తెరవడానికి ఎన్‌పీసీఐ మ్యాపింగ్ కొరకు ఆధార్ లింక్‌ను చేయడానికి ప్రత్యేక శిభిరాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇప్పటివరకు ప్రారంభించిన పోస్ట్ బ్యాంకింగ్ ఖాతాలలో 8,35,467 మంది ఖాతా దారులు ఎన్‌పీసీఐ లింక్( ఇన్‌యాక్టివ్) కాలేదని గుర్తిచినట్లు తెలిపారు. కాగా రాబోయే రోజుల్లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల నగదు పొందేందుకు పోస్ట్‌బ్యాంక్ ఖాతాలను తెరచుకుని ఎన్‌పీసీఐ సీడింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని కోరారు. ఎన్‌పీసీఐ యాక్టివేషన్‌కు సంబందించి అన్ని పోస్టాఫీసుల దావరా చేయటం జరుగుతుందని, అక్కౌంట్ ఉన్న వారు వెంటనే పోస్టాఫీసును సంప్రదించి లింక్ చేయించుకోవాలని కోరారు. అక్కౌంట్ లేనిచో అధానెంబర్‌తో దగ్గరల్లోని పోస్టాఫీసును సంప్రదిస్తే ఖాతాను తెరచుకోవచ్చునని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రతీ ప్రాంతీయ సచివాలయ పరిధిలో ఈనెల7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు అన్ని పోస్టాఫీపసులలో ఖాతాలను తెరవటం , ఎన్‌పీసీఐ యాక్టివేషన్ కొరకు ప్రత్యేక శిభిరాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూపరింటిండెంట్ శేషారరావు ఈసందర్భంగా పేర్కొన్నారు.

## కమ్యూనిటీ కి ప్రయోజనం చేకూర్చే పనులకి ప్రాధాన్యత ఇవ్వాలి- కలక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




జిల్లా ఖనిజ నిధి ద్వారా తూర్పు గోదావరి జిల్లాలో గతంలో ప్రతిపాదించి ప్రారంభం కానీ స్థానంలో కొత్తవి ప్రతిపాదించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.గురువారం స్థానిక కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఖనిజ నిధి సమావేశంకు కలెక్టరు ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లాలో ఆర్డబ్ల్యూఎస్, పంచాయితీ రాజ్, ఇరిగేషన్ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ పనుల పురోగతి పెండింగ్ అంశాలపై సమగ్ర నివేదిక అంద జేయాలన్నారు. ఇప్పటికే పూర్తి అయిన పనులకు సంబంధించి స్టేజి వారీగా ఫోటోలతో కూడి ప్రగతి పై నివేదికలను కలక్టరేట్ కు సమర్పించాలన్నారు. డిఎమ్ఎఫ్ కింద చేపట్టే పనుల విషయంలో త్రాగునీరు, మౌలిక సదుపాయాలు, స్కూల్స్ నా వసతి గృహాల పనులకి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఆర్డబ్ల్యూఎస్ కింద 170 పనులలో 63 పనులు పూర్తి అయ్యాయని, పంచాయతి రాజ్ లో 173 కి గానూ 77 పూర్తి కాగా, 11 పురోగతిలో, ఇరిగేషన్ కింద 10 పనుల్లో 4 పూర్తి కాగా, 5 పురోగతి లో ఉన్నట్లు తెలిపారు. నియోజక వర్గాలు వారీగా ప్రాధాన్యత పనులను చేపట్టడం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. నూతనంగా చేపట్టే పనుల విషయంలో కమ్యూనిటీ కి ప్రయోజనం చేకూర్చే విధంగా పనుల ప్రతిపాదించాల్సి ఉందన్నారు. పూర్తి చేసిన పనుల ఫోటోలు ప్రారంభం కు ముందు, పనులు జరుగుతున్న ప్రక్రియ, పూర్తి అయిన పనులు వివిధ దశల్లో ఫోటోలు తో కలసి బిల్లుల అంద చేస్తే పోర్టల్ లో అప్లోడ్ చేసి చెల్లింపులు జరుపుతామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, జిల్లా రెవెన్యూ అధికారి టి శ్రీరామచంద్రమూర్తి , జిల్లా మైన్స్ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ. బీవీ గిరి, ఎస్ ఇ ఇరిగేషన్ జీ. శ్రీనివాసరావు, పంచాయతి రాజ్ ఇన్చార్జి ఎస్ ఈ పి. రామకృష్ణా రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డి డి ఆర్ సీ కేంద్రం నిర్వహణ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి - ఆర్డీవో కృష్ణ నాయక్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



బుద్ధి మద్యం, మానసిక పరిపక్వం లేని పిల్లలకు మాసినక ధృఢత్వం కల్పించడంలో దివ్యాంగుల పునరావాస కేంద్రాల బాధ్యత ఎంతో కీలకం అని రెవిన్యూ డివిజనల్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ పేర్కొన్నారు. గురువారం లాలా చెరువు దగ్గర ఉన్న జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రాన్ని ఆర్డీవో అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం మరియు సాధికారత కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ మద్దతు తో జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రాలని ఏర్పాటు చేస్తూ, వాటిని నిర్వహించేందుకు ఏజెన్సీ లని గుర్తించడం జరుగుతోందన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ అధ్వర్యంలో లాలా చెరువు దగ్గర ఏర్పాటు చేసిన కేంద్రంలో 8 మంది పిల్లలు సంరక్షణ పొందుతున్నట్లు తెలిపారు. ఆర్డీవో తనిఖీ సందర్భంలో పిల్లల తల్లితండ్రుల నుంచి వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. తమ పిల్లల్ని ఈ కేంద్రంలో చేరిన తరువాత ఎంతో మార్పు వచ్చిందని, స్పీచింగ్ థెరఫి ద్వారా పదాల కూర్పు చెయ్యగలుగుతున్నట్లు తెలియ చేశారు. ఆర్డీవో వెంట జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు, లింగమార్పిడి అండ్ సీనియర్ సిటిజన్స్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ యు.రాజు, కేంద్ర నిర్వాహకులు ఎస్. పెద్ది రెడ్డి తదితరులు ఉన్నారు.

## నోటి కేన్సర్ నివారణకు ద్రాక్షారామంలో అవగాహన సదస్సు!

### డాక్టర్ క్రాంతి కుమార్ ఆద్వర్యంలో సలహాలు నివారణ సూచనలు.

ప్రజాభూమి, రామచంద్రపురం.



ద్రాక్షారామ భీమేశ్వర దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నోటి క్యాన్సర్, నివారణ కోసం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈమేరకు గురువారం ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా రోగులకు క్యాన్సర్ లో ఒక భాగమైన అత్యంత ముఖ్యమైననోటి క్యాన్సర్ ఏవిధంగా వస్తుంది, దాని నివారణ మార్గాలను రోగులకు క్రాంతి కుమార్ విపులంగా తెలియజేశారు. ఈ సదస్సులో గుట్కా, పాన్ , బీడీ ,పొగాకు వంటి వాటికి దూరంగా ఉండాలని, వాటి వల్ల ఎదురయ్యే సమస్యలను తరచూ సామాజిక మాధ్యమాల్లో, థియేటర్లో ప్రదర్శించడం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. ఇటువంటి వాటిని అరికట్టటానికి ప్రజలంతా ధూమపానానికి, మద్యపానానికి దూరంగా ఉండి ఆరోగ్యంగా ఉండాలని ఈసందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

## ఇటు మానవసేవ అటు మాధవసేవ ఇదీ నాఅదృష్టం

### 8వ తేదీ టిటిడి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం

### జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వెల్లడి

ప్రజా భూమి జగ్గంపేట




ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎన్డీఏ ప్రభుత్వం వల్ల ఇటు మానవసేవ అటు మాధవసేవ చేసుకునే అదృష్టం తనకు దక్కిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అధ్యక్షునిగా బి ఆర్ నాయుడు, మరి కొంతమంది పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి నెహ్రూ హాజరయ్యారు. ఈసందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సార్వత్రిక ఎన్నికలలో జగ్గంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చారని, తెలుగుదేశం ఎన్డీఏ సహకారంతో ఎమ్మెల్యేగా గెలిచానని, తద్వారా ప్రజాసేవ చేసుకునే అవకాశం చంద్రబాబునాయుడు కల్పించారని ఆయన తెలియజేశారు. అదే విధంగా జగ్గంపేట ఎమ్మెల్యేగా ఉన్న తనకు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా అవకాశం కల్పించి, మాధవసేవ చేసుకునే అదృష్టం కూడా చంద్రబాబు కల్పించారని ఆయన తెలియ జేశారు. ఇటు మానవసేవ అటు మాధవసేవ చేసుకునే అవ కాశం దక్కిందని, ఇంతకంటే ఏం కావాలని ఆయన అన్నారు. తాను టీటీడీ పాలకమండలి సభ్యుడిగా ఎనిమిదో తేదీ ప్రమాణస్వీకారం చేస్తానని నెహ్రూ వెల్లడించారు. ముఖ్య మంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా, అక్కడున్న అవసరాల మేరకు నాపాత్ర ఉంటుందన్నారు. బోర్డు సభ్యుడు గా తాను ఒక్కడినే ఏదో చేచేస్తాను అని అనడం సరైన చర్య కాదన్నారు. సమైక్యంగా, సమన్వయంతో వెళ్ళిన పుడే తిరు మల ప్రక్షాళన, అభివృద్ధి జరుగుతుందని ఆయన అభిప్రాయ వ్యక్తం చేశారు.

తిరుమల తిరుపతి దేవస్థానం అంటే తనకు ఎంతో మక్కువ అని, తాను ఒక సామాన్య భక్తుడిగా తిరుమల శ్రీవారి దర్శనం భాగ్యం కలిగిన స్థాయి నుండి విఐపి ప్రోటోకాల్ తో ఆ భగవంతుని దర్శనం భాగ్యందక్కించుకున్న సందర్భం వరకు ఉందన్నారు. తిరుమలపై క్రింది స్థాయి నుంచి మంచి, చెడు తనకు తెలుసునని, తిరుమలపై ఉన్న అవగాహన మేరకు ప్రక్షాళనలో సభ్యుడిగా తన భాగస్వామ్యం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, నెహ్రూ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి

### రైతులకు సూచిస్తున్న.ఏ.డీ.ఏ బాలాజీ నాయక్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలంలోని గజ్జలకొండ, రామచంద్రాపురం, కోలభీమునిపాడు, జమ్మనపల్లి గ్రామాల యందు మార్కాపురం ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ అధ్యక్షతన గ్రామసభలు నిరవహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పొగాకు పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు అయిన శనగ, మినుము, కంది, పెసర, అలసంద, సజ్జ, కొర్ర పంటలను సాగు చేసుకోవాలని, వాటి ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చునని రైతులకు తెలియజేసారు. పొగాకు మార్కెట్ ధరలు స్థిరంగా లేకపోవడం, సాగు ఖర్చులు, అధిక కూలీల ధరలు, కౌలు ధరల వలన రైతులు నష్టపోయే ప్రమాదముందన్నారు. అందువలన పొగాకు సాగు విస్తీర్ణం తగ్గించాలని ఆయన రైతులకు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కాపురం మండల ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు డీ.ఆర్.సి ఏ.ఓ శైలజ , గజ్జలకొండ, రామచంద్రాపురం, కోలాభీమునిపాడు, జమ్మనపల్లి రైతుసేవాకేంద్రం సిబ్బంది నవీన్ కుమార్, ఖైరూన్, సంధ్యా రైతులు పాల్గొన్నారు.

## మార్కాపురం పట్టణంలో ఆక్రమణల తొలగింపు ప్రక్రియ ప్రారంభం.

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురంలో ప్రారంభమైన ప్రధాన రహదారులపై మురికి కాలువలఆక్రమణల తొలగింపు ప్రక్రియ మున్సిపల్ పోలీసులు తొలగింపుప్రక్రి. యను మొదలు పెట్టారు స్థానిక వ్యాపారులు పోలీసులకు మధ్య వాఘీ వాదం జరిగింది అనంతరం వ్యాపారస్తులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో.నిర్వహించారు అనంతరం మాట్లాడుతూసబ్ కలెక్టర్ వచ్చిమాకుసమాధానం చెప్పాలని పోలీసులతో ఎదురు వాదన కు దిగారు అనంతరం పోలీసులు సర్ది చెప్పి తొలగింపు ప్రక్రియను ప్రారంభించారు పట్టణంలో రోజురోజుకి ట్రాఫిక్ పెరిగిపోవడంతో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు ఎదురౌతున్న దృష్ట్యా, రోడ్డును ఆక్రమించి మురికి కాలువలపై ఉన్న ఆక్రమణలను మునిసిపల్ పోలీసులు సంయుక్తంగా తొలగింపు కార్యక్రమం చేపట్టారు. బలగంటి ప్రక్రియలో సీ ఐ. పి.సుబ్బారావు, పట్టణ.ఎస్ఐ సైదుబాబు, మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షిస్తున్నారు.

## హైందవ శంఖారావం నీ జయప్రదం చేయాలని హిందూ సంఘాల ప్రతినిధులు పిలుపు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని స్థానిక జవహర్ నగర్‌లో గల వెంకచమ్మ దేవస్థానం కళ్యాణ మండపంలో పట్టణంలోని హిందూ సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథు లుగా విశ్వహిందూ పరిషత్ అఖిల భారతీయ ప్రధాన కార్యదర్శి యక్కలి రాఘవులు, జిల్లా అధ్యక్షులు వీరరావు, అర్చక రోహిత ప్రముఖ శివ శంకర్ , ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ వెంకటేశ్వర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా హైందవ శంఖారావం కరపత్రికను ఆవిష్క రించారు. ఈ సందర్భంగాపలువురుమాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా దేవాలయాలు ధర్మంపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ చరిత్రలో నిలిచేలా జనవరి 5వ తేదీన విజయవాడ మహానగరంలో లక్షల మందితోహైందవశంఖారావం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న హిందు బంధువులు ప్రతి ఒక్కరు కదిలి రావాలని పిలుపునిచ్చారు. 77 సంవత్సరాలు స్వాతంత్రాన్ని పొంది పూర్తి అయిన హిందువులకు మాత్రం తమ దేవాలయాలు తాము నిర్వహించుకుని స్వతంత్రత నీటికి రాలేదని మండిపడ్డారు. దేవాలయాల స్వయం ప్రతిపత్తి, ధార్మిక పరిషత్తు నిర్వహణ హాలో కీలకమైన అంశాలపై ఈ శంఖారావం నిర్వహించడం జరుగుతుందని కదం తొక్కి ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గోపాలన హరిహర రావు, హిందు సంస్థల ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## కూరగాయలతో రైతులుకు ఆదాయం

ప్రజాభూమి పులివెందుల టౌన్




పులివెందుల మండలం ఈ కొత్తపల్లి గ్రామపంచాయతీలో ప్రవీణ సొంత పొలంలో ఏటీఎం మాడల్ వేయడం జరిగింది అని ఎన్ ఎఫ్ ఏ నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటీఎం మోడల్ అంటే ఎనీ టైం మనీ విధానంలో వచ్చేలా మోడల్ ఉపయోగం ఆకుకూరల్లో 15 రోజుల నుండి ఆదాయం వస్తుంది అన్నారు.గడ్డ జాతి 60 నుండి 90 రోజులు ఆదాయం వస్తుందన్నారు. అదేవిధంగా కూరగాయల్లో రెండు నెలల నుండి ఆదాయం వస్తుంది అని నిరంతరం ఆదాయం వచ్చే ఈ పద్ధతి చిన్న సన్నకారు ప్రతి రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 100 కేజీల ఘనజీవమృతం చల్లి బీజామృతంతో విత్తన శుద్ధి చేసి మొటికా, బెండ, అలసంద, చిక్కుడు, బీన్స్, కాకర, గుమ్మడి, క్యారెట్టు, ముల్లంగి, బీట్రూటు, మెంతులు,ధనియాలు, చుక్కాకు, పాలకు, గోంగూర, కాకర,బీర,మొక్కజో న్న, పొద్దుతిరుగుడు, కందులు ,ఆముదం, చుట్టూ బార్డర్ గ్రాఫ్ గా జొన్నలు వేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిఐసుభాన్ బి, జయలత, ముని లక్ష్మి, శివ పార్వతి,ప్రవీణ,లక్ష్మి దేవి పాల్గొన్నారు.

## వేంపల్లె ట్రాక్టర్ డ్రైవర్లు చంపుతామని బెదిరిస్తుండడంతో పులివెందుల ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్ల ధర్నా

ప్రజాభూమి, పులివెందుల




పులివెందులకు చెందిన ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లు పట్టణంలోని చందమామ డాబా వద్ద గురువారం ధర్నా చేపట్టారు వేంపల్లి కు చెందిన ఇసుక ట్రాక్టర్లు పులివెందులకు రానీకుండా అడ్డుపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల నుంచి వేంపల్లి కు ఇసుకకు పోతే తమపై దాడి చేస్తామని వేంపల్లి కు చెందిన ఒక నాయకుడు బెదిరిస్తున్నారని, వేంపల్లికి చెందిన ట్రాక్టర్లు పులివెందులకు వస్తే తాము అడ్డుపడకూడదని అడ్డుపడితే ట్రాక్టర్ తో తొక్కిస్తామని బెదిరిస్తున్నా డని వారు వాపోయారు తమను వేంపల్లిలో అడ్డ గిస్తే, వేంపల్లి ఇసుక ట్రాక్టర్లు పులివెందులకు రాకూ డదని ఒకవేళ వస్తే,తాము పులివెందులలో అడ్డగి స్తామని పులివెందుల డ్రైవర్లు హెచ్చరించారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అని స్థానికులు భయభ్రాంతులవుతున్నారు. అధికారులు స్పందించి ఎలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# జిల్లాలో 5.06 లక్షల మందికి దీపం 2 పథకం లబ్ధి ఏడాదికి 3 ఉచిత సిలిండర్ల పంపిణీ

## మొదటి ఉచిత సిలిండర్ కు మార్చి 31 వరకు వ్యవధి

### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

ప్రజాభూమి, అనంతపురము



జిల్లాలో 5,05,831 మందికి దీపం 2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తెలిపారు. గురువారం మధ్యాహ్నం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో దీపం-2 పథకం అమలుపై తీసుకుంటున్న చర్యలు గురించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం దీపం -2 పథకం ద్వారా అర్హత ఉన్న ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో 5,05,831 మందికి ఉచిత గ్యాస్ సిలిండర్ లను ప్రతి నాలుగు మాసాలకు ఒకటి చొప్పున సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ -జూలై మధ్యకాలంలో ఒకటి ,ఆగస్టు -నవంబర్ మధ్యకాలంలో ఒకటి ,డిసెంబర్-మార్చ్ మధ్య కాలంలో ఒక గ్యాస్ సిలిండర్ చొప్పున మూడు సీలిండర్లు ఉచితంగా అందజేస్తారన్నారు. మొదటి ఉచిత సిలిండర్ కు 2025, మార్చి 31 వరకు వ్యవధి ఉన్నందున వినియోగదారులు ఎవరు కంగారు పడాల్సిన పనిలేదని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఒకే ఇంట్లో బహుళ గ్యాస్ కనెక్షన్‌లను కలిగి ఉన్నప్పటికీ, ఒక గ్యాస్ కనెక్షన్ కే పథకం వర్తిస్తుందన్న విషయాన్ని ప్రతి వినియోగదారుడు గుర్తుంచుకోవాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకించి ఎక్కడ దరఖాస్తు చేయవలసిన పనిలేదని,ఆధార్ కార్డు ఇవ్వాల్సిన అవసరం లేదని,ఇప్పటికే గ్యాస్ కనెక్షన్ కు వినియోగదారుల ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ లింక్ అయి ఉంటుంది.. కనుక ఆటోమేటిక్ గా ప్రభుత్వం ద్వారా అర్హులైన వారందరికీ వారు ఆధార్ లింక్ చేసిన మొబైల్ నెంబర్ కు గ్యాస్ బుక్ అయినట్లు ఎస్ఎంఎస్ లు వస్తాయన్నారు. గ్యాస్ సిలిండర్ వినియోగదారునికి అందించిన 48 గంటలలోపు రాయితీ మొత్తం వారి వారి బ్యాంకు ఖాతాకు జమవుతుందన్నారు. ఈ క్రమంలో ఎవరికైనా ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వారు టోల్ ఫ్రీ నెంబర్ '1967' కు గాని, గ్రామ వార్డు సచివాలయాల్లో గాని లేదా పిజిఆర్ఎస్ పరిష్కార వేదికలో కానీ ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించాలని, వారి ఇంటి వద్దకు గ్యాస్ సిలిండర్ పంపిణీకి డెలివరీ బాయ్స్ వచ్చినప్పుడు ఈ కేవైసీ చేయించాలన్నారు.కొత్త కార్డులు ఉన్నవారికి ఈకేవైసీ చేయించిన తర్వాత మాత్రమేవారికి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తారన్నారు.ఈ సందర్భంగా డిఎస్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నిన్నటి (బుధవారం) సాయంత్రం వరకు 93,128 గ్యాస్ సిలిండర్ కోసం బుకింగ్ చేయగా, 55,925 మందికి గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన వారికి త్వరలోనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అర్హత కలిగిన వారికి శాఖా పరంగా ఉన్న రేషన్ కార్డుల డాటాలతో సరి పోల్చి జిల్లాలోని వివిధ ఆయిల్ కంపెనీలకు జాబితాలను పంపడం జరిగిందన్నారు. అంతేకాకుండా నియోజకవర్గాల వారిగా అర్హత ఉన్న వారి జాబితాలను ఆర్టీవోలకు, తహసిల్దార్లకు, గ్యాస్ ఏజెన్సీలకు కూడా పంపడం జరిగిందన్నారు. దీపం-2 పథకం కింద ఇంకా అర్హత ఉన్న వారిసంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. అలాగే వివిధ స్కీముల కింద గ్యాస్ కనెక్షన్లు మంజూరు అయిన వారు వారి యొక్క కనెక్షన్లను దీపం-2 పథకం కింద లింక్ అయి ఉండాలన్నారు.

## తాటాకు చప్పుళ్లకు భయపడం

### వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలకు అండగా ఉంటాం

### ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా?

### ఐదు నెలల్లోనే ఏపీని అరాచకాంధ్రప్రదేశ్‌గా మార్చారు

### వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మండిపాటు

ప్రజాభూమి, అనంతపురము




ప్రభుత్వ అసమర్థ పాలనను ప్రశ్నిస్తున్న వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు, వేధింపులకు పాల్పడుతూ ఏపీని అరాచకాంధ్రప్రదేశ్‌గా మార్చారని అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడి మండిపడ్డారు. ఈ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని, ఎంతవరకైనా వెళ్తామని స్పష్టం చేశారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు అవుతోందని, ఇది మంచి ప్రభుత్వం అని ప్రచారం చేసుకుంటూ ప్రజాకంఠక పాలన అందిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తుంటే వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు, పవన్‌కళ్యాన్ మాట్లాడిన వీడియోలతో సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తుంటే గొంతునొక్కుతున్నారని విమర్శించారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తకు 41-ఎ నోటీసులు ఇచ్చి వదిలేసిన కారణంగా కడపలో ఎస్పీ హర్షవర్ధన్‌రాజును గంటల వ్యవధిలో బదిలీ చేశారని తెలిపారు. ఇది ముమ్మాటికీ ఐపీఎస్‌లు, ఐఏఎస్‌లను బ్లాక్ మెయిల్ చేయడమేనని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సమర్థవంతమైన అధికారిగా విష్ణువర్ధన్‌రాజును కడప ఎస్పీగా నియమించారని తెలిపారు. ఇప్పుడు బదిలీ చేసి అధికారులందరినీ గుప్పెట్లో పెట్టుకోవాలని భావిస్తున్నారా? అని ప్రశ్నించారు. "ఎన్నికలకు ముందు కరెంట్ చార్జీలను పెంచేది లేదని అన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే రూ.17వేల కోట్ల భారం వేస్తున్నారు. ఎక్కడికక్కడ టీడీపీ నాయకులు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. మద్యం ఏరులై పారిస్తున్నారు. వీటన్నింటినీ సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తుంటే పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తప్పా?" అని అన్నారు. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు తాము చెప్పినట్లు నడుచుకోవడం లేదని కేబినెట్ సమావేశంలో చర్చించడం సిగ్గుచేటని అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. అసలు ఐఏఎస్, ఐపీఎస్‌లకు మీరు ఏం చెబుతున్నారు? వాళ్లు ఏం వినడం లేదో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ప్రజలకు తెలియజేయాలన్నారు. అరాచ కాలు చేయాలని వాళ్లకు చెబుతున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే చాలు అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తామంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నాయకులు పార్టీ శ్రేణులకు తోడుగా నిలవాలని పిలుపునిచ్చారు. అవసరమైతే పోలీస్‌స్టేషన్లకు వెళ్లి అక్రమ కేసులపై ప్రశ్నించాలన్నారు. అనంతపురం జిల్లా బెళుగుప్ప మండలం నక్కలపల్లిలో వైసీపీ కార్యకర్త సంజీవరెడ్డిని బుధవారం అరెస్ట్ చేశారని, ఆరా తీస్తే పుట్టపర్తి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసిందన్నారు. అక్కడి డీఎస్పీతో తాను మాట్లాడితే తమ వద్ద లేదని అంటున్నారన్నారు. రాష్ట్ర డీజీపీ, సీఎస్‌లకు పరిపాలనలో అనుభవం ఉందని, మీరు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించకపోతే చరిత్రహీనులుగా మిగిలిపోతారని అన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం కాకుండా అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని సూచించారు. అధికారులు మాత్రమే శాశ్వతమని, రాజకీయ నాయకులు కాదన్నారు. అధికార పార్టీకి తొత్తులుగా మారొద్దని తెలిపారు. ఏ వైసీపీ నాయకుడు, కార్యకర్త కూడా అధైర్యపడొద్దని.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## సహ చట్టాన్ని ప్రభుత్వం పారిదర్శకంగా అమలు జరపాలి

### ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కె. అల్తాఫ్

ప్రజాభూమి, అనంతపురము



సహ చట్టం రోజురోజుకు నిర్వీర్యం అవుతున్నదని, దాన్ని పారదర్శకంగా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కె .అల్తాఫ్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ. మలోలాను ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక బృందం ప్రతినిధులు కలిసి.. పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. సమాచార హక్కు చట్టం అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, ప్రజలలో తగినంత అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నదని, ప్రభుత్వ ఆధ్వర్యంలో జరగవలసిన సహ చట్టం వారోత్సవాలను కూడా జరపడం లేదని, సహ చట్టం ద్వారా చేసుకున్న దరఖాస్తులు సకాలంలో పరిష్కరించబడడం లేదని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి సానుకూలంగా స్పందిస్తూ.. సహ చట్టాన్ని తప్పక కాపాడుదాం, వాటి గురించి ఎప్పటికప్పుడు చర్చించుకుందాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.సుబ్బరాయుడు, కోశాధికారి టి.వి.రెడ్డి, ప్రచార కార్యదర్శి కె.ఎల్.ఎం. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి భక్తులకు అల్పాహార భిక్ష ఏర్పాటు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు కోతి సమాధి వద్ద ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం లో గురువారం వైకాపా నాయకులు అంబకపల్లె బాబు రెడ్డి అమృత ల 26వ వివాహ మహోత్సవ సందర్భంగా అయ్యప్ప భక్తులకు అల్పాహర భిక్షను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముద్ది గారి బాబు రెడ్డి అమృతల దంపతులను అయ్యప్ప స్వామి భక్తులు ఆశీర్వదించారు. అనంతరం బాబు రెడ్డి మాట్లాడుతూ వివాహ మహోత్సవం, కార్తీక మాసం సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులకు బిక్ష ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## భూ సమస్యలు పరిష్కరించేందుకు అన్ని రకాల చర్యలు చేపడతాం

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి, అనంతపురము




భూసమస్యలు పరిష్కరించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని ఆల్ ఇండియా రేడియో స్టేషన్ లో గురువారం ఉదయం 7:45 గంటల నుంచి 8:15 గంటల వరకు నిర్వహించిన ఆకాశవాణి అనంత మిత్ర ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని జిల్లాలో భూ సమస్యలపై జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి నేరుగా ప్రజలకు జిల్లా కలెక్టర్ సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు పలు సమస్యలను తెలియజేయగా, భూ సమస్యల పరిష్కారం నిమిత్తమే ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పామిడి మండలం అనంపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ తాడిపత్రి మండలం బొమ్మసంద్రం నుంచి నాగార్జున సింగనమల మండలం ఆకులేడు గ్రామానికి చెందిన సి.మల్లికార్జున అనంతపురం రూరల్ మండలం కొడిమి గ్రామానికి చెందిన నరేష్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, ఆల్ ఇండియా రేడియో స్టేషన్ డైరెక్టర్ నాగేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ డిఎన్ రెడ్డి సతీమణి లక్ష్మి దేవమ్మ మృతి

ప్రజాభూమి, పులివెందుల



తెలుగుదేశం పార్టీ దివంగత నేత స్వర్గీయ మాజీ ఎంపీ డా డిఎన్ రెడ్డి సతీమణి డి.లక్ష్మి దేవమ్మ (95) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు లక్ష్మీ దేవమ్మ గత 5 నెలలుగా హైదరాబాదులో ఉన్న ఆమె కుమారుడు రమణారెడ్డి దగ్గర ఉండే వారు. కొద్ది రోజుల నుండి అనారోగ్య కారణంతో గురువారం ఆమె కన్నుమూశారు

## లేపాక్షి ఎస్ఐ ను కలసిన మండల ఉపాధ్యక్షుడు




ప్రజా భూమి, లేపాక్షి:

లేపాక్షి మండల ఎస్సై నరేంద్రను లేపాక్షి మండల ఉపాధ్యక్షులు అంజన రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలసి సత్కరించారు. నరేంద్ర ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మండల ఉపాధ్యక్షులు ఆంజన రెడ్డి కలసి శాలువ, పూమాలతో సత్కరించి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేంద్ర మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని తెలిపారు. మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ నరేంద్ర పేర్కొన్నారు.

## వాహనదారులు రికార్డు తో పాటు హెల్మెట్ ధరించాలి

### - ఎస్ఐ తిరుపాల్ నాయక్

ప్రజాభూమి, వేంపల్లె

వాహనదారులు రికార్డు లతో పాటు హెల్మెట్ కూడా ధరించాలని వేంపల్లి ఎస్ఐ తిరుపాల్ నాయక్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎస్ఐ తిరుపాల్ నాయక్ వాహనాల తనిఖీ నిర్వహించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి జరిమానాలు విధించారు. అనంతరం వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. వాహనాలు నడిపేటప్పుడు రికార్డు లతో పాటు హెల్మెట్ కూడా ధరించాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెవిరెడ్డి' మీరు అవినీతి చేయలేదని కల్యాణ వెంకన్నస్వామి వద్ద ప్రమాణం చేయగలవా..?

### - చెవిరెడ్డిఅవినీతిపరుడని ప్రమాణం చేసిన టీడీపీ నేతలు..

ప్రజా భూమి,చంద్రగిరి:



మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అవినీతి చేయలేదని శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రమాణం చేయగలవా అంటూ చంద్రగిరి టీడీపీ నేతలు ప్రశ్నించారు. గురువారం శ్రీనివాసమంగాపురంలో కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అవినీతి పరుడని ప్రమాణం చేయడానికి చంద్రగిరి మండల టీడీపీ నేతలు వచ్చారు. అయితే టీటీడీ నిబంధనలు ఉండటంతో అక్కడ అధికారులు ప్రమాణం చేయడానికి అనుమతి ఇవ్వలేదు, దీంతో కల్యాణ వెంకన్న ఆలయం పక్కనే ఉన్న వినాయకస్వామి ఆలయం వద్ద చెవిరెడ్డి అవినీతి పరుడని టీడీపీ నేతలు ప్రమాణం చేసారు. అనంతరం టీడీపీ అనుబంధ విభాగం టీఎస్టీయూసీ రాష్ట్ర నాయకులు మొక్కల కుమారరాజారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గత ఐదు నెలలుగా ప్రస్తుత ఎమ్మెల్యే పులివర్తి నాని, మరియు టీడీపీ నేతలుపైన చెవిరెడ్డి తప్పుడు అవినీతి ఆరోపణలు చేస్తున్నాడని, అంతేకాకుండా చెవిరెడ్డి ఆర్థిక బలంతో తన పార్టీ పత్రికలో, సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు వ్రాయిస్తున్నాడని తెలిపారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు, ఎమ్మెల్యే పులివర్తి నానిలను, తెలుగు దేశం పార్టినీ నైతికంగా దెబ్బతీయాలనే ఉద్దేశంతో చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి, దుష్ప్రచారం చేస్తున్నాడని అన్నారు. చెవిరెడ్డి, అతని కుటుంబ సభ్యులు ఇసుక మాఫియా, గ్రావెల్, భూకబ్జాలకు పాల్పడి, వందల కోట్లు సంపాదించిన విషయం చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకుతెలుసుఅన్నారు. అయితే చెవిరెడ్డి అవినీతి చేయలేదని ముందు ప్రమాణం చేసిన తరువాతే, టీడీపీ నాయకులు, కార్యకర్యలు, శాసన సభ్యులు పులివర్తి నాని పైన అవినీతి ఆరోపణలు చేసే హక్కు ఉంటుందని తెలిపారు. చెవిరెడ్డికి దైవభక్తి పరుడు కాబట్టిశ్రీనివాసమంగాపురంలోలేదా,తుమ్మలగుంటలో గాని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద అవినీతి చేయలేదని ప్రమాణం చేయగలవా అని ప్రశ్నించారు. అదే టీడీపీ నేతలు వచ్చి చెవిరెడ్డి అవినీతి పరుడని తుమ్మలగుంటలో ప్రమాణం చేయడానికి సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మొక్కలు కుమార రాజారెడ్డి,పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, గౌస్ బాషా, దొర స్వామి నాయుడు, ఏజీపల్లి బాల, కొండూరు ప్రవీణ్ రాయల్, శానంబట్ల తులసి రెడ్డి,సక్కురు ధనంజయ రెడ్డి, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,పులి కంటి మోహన్ రెడ్డి,రాజులు గారివినోద్ కుమార్ రెడ్డి,ఎల్లప్ప రెడ్డి, లోకాద్రి నాయుడు,బాల కిషోర్ ,డిస్ గోపి ,శంకర్, హుస్సేన్, మునిరత్నం రాయల్, హరి,తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు కి ఘన స్వాగతం పలికిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు.

ప్రజాభూమి,తిరుపతి రూరల్



మొట్టమొదటిసారిగా టీటీడీ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం తిరుపతి రఘునాథ రిసార్ట్స్ లోని ఎమ్మెల్యే పులివర్తి నాని నివాసానికి విచ్చేసిన టీవీ5 అధినేత, టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు గారికి ఘన స్వాగతం పలికిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు. టిటిడి చైర్మన్ బి.ఆర్.నాయుడు కు పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు.చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న అనంతరం పలు విషయాలపై ఇరువురు మాట్లాడుకున్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండలం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు - బైక్ ఢీ: ఒకరికి తీవ్ర గాయాలు..!

### -మానవత్వం చాటుకున్న చంద్రగిరి పోలీస్ కానిస్టేబుల్ చిరంజీవి..

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరి మండలం, కళ్యాణి డ్యాం మలుపు వద్ద గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగినది. చెట్టేవారి పాలెంకు చెందిన గోపి, భాకరాపేట నుండి తిరుపతికి వెళుతున్న సమయంలో, తిరుపతి నుండి పీలేరుకు వెళ్తున్న పల్లెవెలుగు ఆర్టీసీ బస్సు కళ్యాణి డ్యాం మలుపు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గోపి కుడికాలు, కుడి చేతికి తీవ్రగాయాలయ్యాయి. దీంతో అతను రోడ్డు మీద సొమ్మసిల్లి పడిపోయాడు. ఆ సమయంలో విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న చంద్రగిరి పోలీస్ కానిస్టేబుల్ చిరంజీవి రోడ్డు ప్రమాదాన్ని గమనించి, వెంటనే తన పై అధికారులకు సమాచారం అందించారు. 108 అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో గాయపడిన గోపీను ఆటోలో మెరుగైన చికిత్స కోసం తిరుపతి ఆసుపత్రికి తరలించారు. గోపి, తిరుపతి,అమర్ రాజా ఫ్యాక్టరీలో విధులు నిర్వహిస్తున్నారు.

గంజాయి విక్రేతల ముఠాపై ఉక్కుపాదం

## ఒడిస్సా నుంచి అనంత నగరానికి అక్రమంగా తరలిస్తూ విక్రయిస్తున్న 11 మంది అరెస్టు

**20 కిలోల గంజాయి, వాహనాలు, సెల్ ఫోన్లు, నగదు స్వాధీనం చేసుకున్న నాలుగో పట్టణం పోలీసులు**

**విలేకరులకు వివరాలు వెల్లడించిన అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి**

ప్రజాభూమి, అనంతపురము



నగరంలో విచ్చలవిడిగా గంజాయి విక్రయిస్తున్న ముఠాపై అనంతపురం పోలీసులు ఉక్కు పాదం మోపారు. స్థానిక నాలుగో పట్టణ పోలీసులు 11 మంది గంజాయి విక్రేతలను అరెస్టు చేశారు. మొత్తం 20 కిలోల గంజాయి, ఒక కారు, 2 బైకులు, 11 సెల్ ఫోన్లు, రూ. 2,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం స్థానిక డిపిఓలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి విలేకరులకు వివరాలు వెల్లడించారు. గంజాయి విక్రేతలు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్పీ పి.జగదీష్ హెచ్చరించినట్లు పేర్కొన్నారు. నిందితులు ఒడిస్సా నుంచి అనంత నగరానికి అక్రమంగా గంజాయి తరలిస్తూ విక్రయిస్తున్నారు. 11 మంది నిందితుల్లో 9 మంది అనంతపురం నగరంలోని వివిధ కాలనీలకు చెందిన వారే. ఒకరు గుంతకల్లు పట్టణానికి చెందిన వ్యక్తి కాగా,మరొకరు ప్రధాన నిందితుడు, ఒడిస్సా రాష్ట్రం కొరపాట్ జిల్లాకు చెందిన దిలీప్ బంక (25) ఉన్నాడు. ముఠాలోని అరెస్ట్ అయిన మిగతా సభ్యుల్లో.. సాకే వినయ్ కుమార్,సయ్యద్ జబ్బర్, యం.రమేష్ , పప్పూరు జయరాం, సురేష్ బాబు, అహ్మద్ ఫర్హాన్, అప్పేచెర్ల మహేంద్ర, చవిటీ ప్రదీప్, తిమ్మాపురం ఇమామ్ బాషా అనంతపురం నగరానికి చెందిన వారు కాగా, గుంతకల్లులోని కసాపురం రోడ్డుకు చెందిన సి.భాస్కర్ ఉన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక పోలీస్ బృందం నిఘా పెట్టింది.

అనంత జిల్లాలోకి గంజాయిని తరలించడంలో దిలీప్ బంక కీలక నిందితుడు. ఆంధ్ర- ఒడిస్సా సరిహద్దుల్లోని గ్రామానికి చెందిన ఇతను ఆ ప్రాంతంలో పండించిన గంజాయిని తక్కువ ధరలకు కొనుగోలు చేయడం... ఆ సరుకును ఆల్టో కారులో అక్రమంగా అనంతపురానికి తరలిస్తాడు. కిలో గంజాయి రూ.5 వేలు ప్రకారంగా ఈ ముఠాలోని మిగితా నిందితులకు విక్రయిస్తున్నాడు. ఇందులో ఇటీవల అరెస్టయిన వజ్రకరూరు మండలం తట్రకల్లు నేతాజీ పాత్ర కీలకంగా ఉంటోంది. దీలీప్ బంకతోను, ప్రస్తుతం అరెస్టయిన మిగితా నిందితులతో నేతాజీకి మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ అక్రమ గంజాయి వ్యవహారం నేతాజీ వల్లనే బాగా కొనసాగుతోన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దిలీప్ బంకతో కొనుగోలు చేసిన గంజాయిని మిగితా 10 మంది నిందితులు చిన్న చిన్న పాకెట్లుగా మార్చుకుని, 20 గ్రాముల పాకెట్ ను రూ.500 ప్రకారం వేర్వేరుగా అనంతపురం పట్టణం, జిల్లాలోని మిగతా ప్రాంతాలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో స్థానిక నాల్గవ పట్టణ సి.ఐ. కనుమురి సాయినాథ్ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక బృందంగా ఏర్పడి ప్రత్యేక నిఘా వేసి 11 మంది ముఠా సభ్యులను అరెస్ట్ చేశారు. ప్రత్యేక పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

## అగర్బత్తి యూనిట్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**- వ్యర్థ పూలతో మహిళలు అగవర్తులు తయారు చేయడం స్ఫూర్తిదాయకం**

**- కలక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



మహిళలు స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా వారు తీసుకున్న రుణాలను ఆదాయ వనరులుగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కడియం ప్రాంతంలో వ్యర్థపూల పదార్థాలతో అగర్బత్తుల తయారీ యూనిట్ లో శిక్షణ పొందిన మహిళలతో కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తున్నారని స్వయం ఉపాధి కార్యక్రమాలు చెప్పడం ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దౌహదం చేస్తాయన్నారు. అక్టోబరు 20 వ తేదీన పర్యావరణ పరిరక్షణ, వ్యర్థ పూల నుంచి ఆదాయ వనరుగా తుని లో ఏర్పాటు చేసిన అగరుబత్తులు తయారీ యూనిట్ ను సందర్శించడం జరిగిందని, అంతటితో ఆగకుండా యూనిట్ స్థాపన కోసం ట్రైల్ రన్ నిర్వహించి ఎందరికో స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నట్లు స్వయం సహాయక సంఘాల మహిళలని కలెక్టర్ అభినందించారు. మొత్తం 52 మంది శిక్షణ పొందగా, వారిలో తొలి యూనిట్ స్థాపన కోసం 12 మంది ముందుకు రావడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అగరపుత్రుడు తయారు చేసే ప్రక్రియను కలెక్టర్ కు వివరించారు. కెనరా బ్యాంక్ వారి సహకారంతో తొలుత 12 మందితో తొలి యూనిట్ స్థాపన దిశగా మహిళలు అడుగులు వేయడం జరుగు తోందన్నారు.యూనిట్ సందర్భంగా కలెక్టర్ వెంట డిఆర్డిఏ పిడి ఎన్బిబిఎస్ మూర్తి, జిల్లా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ అధికారి కే శ్రీనివాసరావు, స్వయం సహాయక సంఘాల మహిళలు ఉన్నారు.

## తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం

**కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దీపం 2 పథకంపై వినియోగదారులకు ఏవైనా అనుమానాలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి నివృత్తి చేసుకొనవచ్చు నని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో ఆమె పాత్రికేయులు సమావే శంలో మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డుతో పాటుగా ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ కలిగిన వినియోగ దారులకు గ్యాస్ భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రారంభించిన ఈ పథకం సమర్థవంతంగా కొనసాగేందుకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచి తంగా పొందడంలో వారికున్న సందేహాలను నివృత్తి చేయడానికి ప్రతి దశలో జిల్లా యంత్రాంగం గ్యాస్ ఏజెన్సీలు తగిన సహకారం అందించడం తోపాటు టోల్ ఫ్రీ నెంబ ర్ను కూడా ఏర్పాటు చేసిందన్నారు. మొదటి సిలిండర్ను అక్టోబర్ 31 నుండి మార్చి 31 లోపు ఎప్పుడైనా బుక్ చేసుకొన వచ్చునని ఆమె స్పష్టం చేశారు. ఆధార్ రేషన్ కార్డ్ ఈ కేవైసీ పూర్తి చేసుకునేందుకు గ్యాస్ డెలివరీ బాయ్ కూడా తగిన సహకారం అందిస్తారని లేదా సచివాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రూపంలో దరఖా సమర్పిస్తే వారు కూడా ఈ కేవైసీ చేస్తారని ఆమె స్పష్టం చేశారు. గ్యాస్ బుకింగ్ చేసిన సందర్భం లోనూ సిలిండర్ డెలివరీ సందర్భంలోనూ, సిలిండర్ సబ్సిడీ సొమ్ములు 48 గంటలు లోపు తిరిగి జమ అయ్యే సమయంలోను చరవాణి కి సంక్షిప్త సమాచారం ఎస్ఎంఎస్ రూపంలో వస్తుందన్నారు. సిలిండర్ డెలివరీ సమయంలో గ్యాస్ డెలి వరీ బాయ్ కి ఓటీపీ నెంబర్ను వినియో గ దారులు చెప్పాల్సి ఉంటుందన్నారు. 1967 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తదుపరి గ్యాస్ కనెక్షన్ నెంబరు లేదా ఆధార్ నెంబరు తెలుపుతూ తాము దీపం 2 పథకానికి అర్హులమా, అనర్హులమా అన్న కోణంలో వినియోగ దారులు తమకున్న అనుమానాలను నివృత్తి చేసుకొనవచ్చునన్నారు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహ కులు వినియోగదారులు కొన్ని సందేహాలను కూడా నివృత్తి చేస్తారని ఆమె స్పష్టంగా చేశారు. ఒక కుటుంబంలో ఎన్ని గ్యాస్ కనెక్షన్లు ఉన్నా ఒక కనెక్ష న్ కు మాత్రమే ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ పథకం వర్తిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఎల్పిజి సిలిండర్ బుకింగ్ నిమిత్తం గతంలో మాదిరి గానే ఫోన్ ద్వారా బుక్ చేసుకుని వచ్చునని ఈ కేవైసీ చేసుకోవడానికి గ్యాస్ డెలివరీ బాయ్ కూడా తగిన సహకారం అందించడం జరుగు తుందని ఆమె తెలిపారు గ్యాస్ ఏజెన్సీలకు వెళ్ళవ లసిన అవసరం లేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయభాస్కర్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అగ్నిమాపక అధికారిగా సాయి రాజేష్ బాధ్యతలు స్వీకరణ.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ జిల్లా అగ్నిమాపక అధికారిగా పి.వేంకట సాయి రాజేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళంకు చెందిన ఆయన 2022బ్యాచ్ గ్రూపు-1 అధికారిగా రాష్ట్ర అగ్నిమాపక శాఖకు ఎంపికయ్యారు.పదవ తరగతి వరకు శ్రీకాకుళంలో,ఇంటర్మీడియట్, బిటెక్ వరకు హైదరాబాద్ లో చదివానని, గ్రూపు-1ఎంపిక అనంతరం సత్తెనపల్లి, విశాఖపట్నం లో శిక్షణ పొందానని తెలిపారు.ఇదే తన తొలి పోస్టింగ్ అని అన్నారు. జిల్లా అధికారుల సూచనలు, 7 అగ్నిమాపక కేంద్రాలలోని అధికారులు, సిబ్బంది సహకారంతో విధులు నిర్వహిస్తానని తెలిపారు.సిబ్బంది సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తల్లిదండ్రులు, సోదరునితో కలిసి కార్యాలయంకు వచ్చిన డిఎఫ్ఓ సాయి రాజేష్ కు ఎడిఎఫ్ఓ లు వి.సుబ్బారావు, యేసుబాబు, కొమర రాముడు,పలువురు ఎడిఎఫ్ఓలు సూపరింటెండెంట్ జిఎస్ఎ.వినాయక్, కార్యాలయం సిబ్బంది తదితరులు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్, జేసీ, డీఆర్వో లను మర్యాదపూర్వకంగా కలిశారు.

## రావులపాలెం నుండి అమలాపురం వరకు జాతీయ రహదారి 216 ఈ విస్తరణ పనులకు ఈనెల 11వ తేదీన సర్వే నిర్వహించాలి.

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా జాయింట్ కలెక్టర్ టీ. నిశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం



రావులపాలెం నుండి అమలాపురం వరకు జాతీయ రహదారి 216 ఈ విస్తరణ పనులకు ఈ నెల 11 వ తేదీ నుండి సర్వే నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి సర్వే, రెవెన్యూ, ఆర్ అండ్ బి శాఖల సమ న్వయంతో నిర్వహించాల ని ఆదేశించారు. గురువా రం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రెవెన్యూ సర్వే రహదారు లు భవనాలు శాఖ ఆర్డబ్ల్యూఎస్, ట్రాన్స్కో అధికారులతో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమలాపురం అంబాజీ పేట, కొత్తపేట, అయిన విల్లి, రావులపాలెం మండలాల మీదుగా ఈ జాతీయ రహదారి 216 ఈ సుమారు 23 మీటర్ల వెడల్పుతో విస్తరించడా నికి డి పి ఆర్ రూపొందిం చడానికి చర్యలు చేపట్టిన ట్లు తెలిపారు. తొలుతగా విస్తరణకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ నిర్వ హణ కై ఈ నెల 11 నుం డి వారం రోజులపాటు పూర్తిగా సర్వే నిర్వ హించాలని ఆదేశించారు ఈ మార్గం వెంబడి ఉన్న పైపులైన్లు ట్రాన్స్కో ట్రాన్స్ఫార్మర్లు తదితర కట్టడాలను గుర్తించి వాటి మార్పుకు ఆయా శాఖల ద్వారా నివేదికలను ఆయా శాఖల హెచ్వోడీ లు తద్వారా జాతీయ రహదారుల శాఖకు సమర్పించాలన్నారు. జల వనరుల శాఖ అధికారులు పంట కాలువ వెంబడి ఉన్న భూముల సర్వే నెంబర్ల ను విస్తీర్ణం తాలూకా వివరాలు కూడా జాతీయ రహదారుల అధికారు లకు అందజేయాలన్నారు జియో కోఆర్డినేట్స్ తో సర్వేను నిర్వహించాలని సూచించారు. ఈ సర్వే ప్రక్రియలో రహదారి వెంబడి ప్రభుత్వ కట్ట డాలు ఆస్తులు ఉన్న శాఖల అధికారులు సకాలంలో స్పందించి తమ శాఖల హెచ్వోడీ ల ద్వారా నివేదికలను జాతీయ రహదారుల విభాగానికి సమర్పించా లని ఆమె సూచించారు. జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాల కులు ఐదు మండలాల నుండి సర్వేయర్లను నియమించాలని జాతీ య రహదారుల అధి కారులు తమ సాంకేతిక సిబ్బందిని ఈ సర్వే ప్రక్రియకు నియమించాల ని ఆమె ఆదేశించారు. ఈ జాతీయ రహదారి వెంబ డి 5.8 కిలోమీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ ఏర్పాటు చేయా ల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. విస్తర ణలో ఆక్రమణలు ఉంటే తొలగించాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో జాతీయ రహదారులు విభాగం కార్యనిర్వాకి ఇంజనీర్ ఈ శ్రీనివాసులు డివిజనల్ ఇంజనీర్ టీ నిక్కి క్రజ్ ఏ ఈ నెల్ల శ్రీను, ఆర్డీవోలు కే మాధవి, పి శ్రీఖర్, ఆర్ అండ్ బి ఎస్ ఇ బి. రాము, ఆర్డబ్ల్యూఎస్ ఎస్, ఇ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, ట్రాన్స్కో డివిజనల్ ఇంజనీర్ రవికుమార్ జల వనరుల శాఖ డివిజనల్ ఇంజనీర్ బి శ్రీనివాసరావు తదిత రులు పాల్గొన్నారు

## 104 ఉద్యోగులను సమస్యలను పరిష్కరించి 104 వైద్య సేవలను పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ ద్వారా వైద్య సేవలు అందించాలి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



తమ డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కరప మండలం ఎమ్మార్వో ఎన్.సత్యనారాయణకి వినతిపత్రం అందజేసారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలు గా వేతనాలు ఇవ్వలేదు అని కుటుంబాలను పోషించటం చాక కష్టం అవుతుంది అని వాపోయారు.104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజా దనము వృధాకాకుండా చూడాలి అని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలి అని 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలి అని డి. యస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్టు లో పెట్టాలి అని ఉద్యోగులకు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించాలి అని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని 104 ఉద్యోగులకు న్యాయం చెయ్యాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం త్రిమూర్తులు ఉప అధ్యక్షురాలు వి ఇందుమతి రామకృష్ణ ,దేవ ఎస్.కె కలేశా ,శ్రీకాంత్ ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

## పుర్రి దుర్గాప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన వాసుపల్లి



ప్రజా భూమి గాజువాక:

దక్షిణ పేద ప్రజలకు తానున్నానంటూ దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ చెయ్యందిస్తున్నారు. అధికారంలో లేకున్నా ఆగని సాయం దక్షిణ ప్రజలకు అండగా నిలుస్తున్నాయి. వారికి కష్టమైనా, పండగ అయినా, శుభకార్యమైన దక్షిణ ప్రజలకు ముందుగా గుర్తొచ్చేది వాసుపల్లి గణేష్ కుమార్ మాత్రమే. వారి ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరై భరోసాగా నిలబడుతున్నారు. 35 వార్డులో ఇటీవల చనిపోయిన పుర్రి దుర్గాప్రసాద్ పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై ఆ కుటుంబాన్ని ఓదార్చారు. అలాగే తన వంతు సాయంగా రూ.10,000 లు అందజేశారు. అందువచ్చిన కొడుకు దూరం కావడం చాలా బాధాకరమన్నారు. పుర్రి దుర్గాప్రసాద్ ఆత్మకు శాంతి కలగాలని, ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్ : సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:

పేకాట రైళ్లు అరెస్టు చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆర్. వి. కొండారెడ్డి పేర్కొన్నారు. గురువారం పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ ఆర్. వి. కొండారెడ్డికి రాబడిన సమాచారంతో వారి ఉత్తరువుల మేరకు హెడ్ కానిస్టేబుల్ 175, జి. దుర్గా మోహన్, మరియు సిబ్బంది పోరుమామిళ్ల మండలం, టేకూరు గ్రామం, గాజా బావి దగ్గర గల కంప చెట్ల వద్ద మంగతాయి జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేస్తి వారి వద్ద నుండి రూ.11000/- రూపాయల నగదును, పేక ముక్కలను స్వాదినం చేసుకొని వారి పైన కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## నూతన భవన నిర్మాణం కి విరాళం



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణం లోని నగరిగుట్ట కి చెందిన ప్రముఖ సర్జన్ డాక్టర్ సుకన్య, వ్యాపార వేత్త ఉదయ్ కాంత్ రెడ్డి ల కుమార్తె లింగాల సంవేద రెడ్డి కి గురువారం నామకరణం చేశారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం నిర్మించ తలపెట్టిన విషయం తెలుసుకున్న చిన్నారి సంవేద తల్లిదండ్రులు డాక్టర్ సుకన్య, ఉదయ్ కాంత్ రెడ్డి లు భవన నిర్మాణం కొరకు 5 వేల రూపాయలు విరాళం మొత్తాన్ని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి విద్య, వైద్య, పర్యావరణ కోవిడ్ లాంటి విపత్కర సమయాల్లో చేసిన సేవలు వెలకట్టలేనివని సేవాసమితి కార్యాలయం, ఉచిత శిక్షణా కార్యక్రమాలు మరియు నేత్ర సేకరణ కేంద్రం లకి భవన నిర్మాణం అవసరం ఎంతైనా ఉందని ఇందు కోసం ముస్ముందు మరింత సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో చిన్నారి సంవేద అబ్బా జేజి సులోచన, ప్రసాద్ రెడ్డి, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, సభ్యులు సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్.జి రంగా జయంతి వేడుకలు



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల లో ఆచార్య ఎన్.జి. రంగా జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు . కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.మాధవ , ఇతర అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు ఆచార్య ఎన్.జి. రంగా గారి చిత్రపటానికి పుష్పగుచ్చాలు పెట్టి నివాళులు అర్పించారు. అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ ఎన్.జి. రంగా రైతులు, కౌలుదారులు, వ్యవసాయ కూలీలు, దళితులు, ఇలా గ్రామీణ ప్రాంతాలలో తరతరాలుగా పేదరికంలో నలిగిపోతున్న ప్రతి రంగం వారి కోసం పని చేసారు అని అన్నారు. వ్యవసాయ రంగానికి మేలు చేసారని అని తెలిపి, రైతుల హక్కుల పరిరక్షణ చేసిన వారిలో ఎన్.జి. రంగా పేరు అగ్రస్థానాన ఉంటుందని పేర్కొన్నారు. అందుకే ఎన్.జి. రంగా పేరును మన వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పేరు పెట్టడం జరిగింది అని అన్నారు. కార్యక్రమంలో ఎన్.జి. రంగా జీవిత చరిత్ర గురించి అయన సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.మాధవ , డాక్టర్ నివేదిత, అధ్యాపకులు శ్రీమతి అరుణ, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ జాకిర్ బాషా , కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించమని దుకాణదారుని హెచ్చరించిన ఎస్సై




ప్రజాభూమి, పులివెందుల

దుకాణదారులు రోడ్డుకు అడ్డంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయరాదని, ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని ఎస్సై నారాయణ దుకాణ దారులను హెచ్చరించారు. గురువారం ఆయన సిబ్బందితో కలిసి ప్రధాన రహదారిలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్డుకు అడ్డంగా వాహనా లను ఉంచరాదని,వాహనదారులను హెచ్చరించారు. అలాగే ఒక దుకాణదారుడు రోడ్డుకు అడ్డంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ఆయన దుకాణదారునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు వెంటనే తొలగించా లని లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే ఉపేక్షించే ప్రసక్తి లేదని జరిమానాలతో పాటు, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రాజంపేట అభివృద్ధి టిడిపి ఇంచార్జి సుగవాసి తోనే సాధ్యం. మంటపంల్లి యం.పి.టిసి సుంకేసుల భాష.



ప్రజా భూమి ఒంటిమిట్ట:

రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సువాసి బాల సుబ్రమణ్యం తోనే సాధ్యమవుతుందని మంటపంపల్లి ఎంపీటీసీ సుంకేసుల భాష అన్నారు గురువారం నాడు రాజంపేట టిడిపి కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రాజంపేట నిర్వహించారు బాలసుబ్రమణ్యం గారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు అనంతరం ఎంపీటీసీ భాష మాట్లాడుతూగత పది సంవత్సరాలుగా రాజంపేట నియోజకవర్గం అగ్రవర్ణాల రాజకీయ నాయకులు రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం అబివృద్ధి కి సహకరించక పోవడం వల్ల రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం ప్రజలు అసహనానికి గురి అయి దిక్కు తోచని స్థితిలో ఉన్నారు.

కేవలం రాజకీయ నాయకులే తమ తమ వ్యూహాలు ప్రదర్శించి అభివృద్ధి కి అడ్డు తగిలి వారి రాజకీయ భవిష్యత్తు గురించి మాత్రమే ఆలోచిస్తూ ఓటరును డబ్బు భ్రమలో కి నెట్టి వారి అవసరాలను జరుపుకున్నారు. ఈరోజు కూడా వారు రాజంపేట అభివృద్ధిని అడ్డుకోవాలని తమ వ్యూహాలు ప్రదర్శించి ప్రయత్నాలు చేస్తున్నారు. వాటికి దీటుగా సమాదానాలు చెప్పుతూ తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు కు సాటి కార్యకర్తలు అందుబాటులో ఉంటూ. గుండెధైర్యం నింపుతూ ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కు ముఖ్యమంత్రి శ్రీ గౌ.నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం మీ ముందు నిలబడి అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి తెలుగు దేశం పార్టీని రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం లో కార్యకర్తలు. నాయకులకు తెలుగు తమ్ముళ్లు కు అందుబాటులో ఉంచుతూ సభ్యత్వం నమోదు లో కార్యకర్తలు చూపుతున్న అభిమానానికి పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ నా ప్రతి అడుగు తెలుగుదేశం పార్టీ కార్యకర్త కోసం వేస్తూ ముందుకు సాగడం జరుగుతుంది అని కార్యకర్తలు సమన్వయంతో ముందుకు నడవాలి అని కోరుకుంటూ రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం అబివృద్ధి కి కృషి చేస్తున్నారు..

# ఎన్డీఏ కూటమి సూపర్ సిక్స్ అమలు చేయడంలో వైఫల్యం

**ఆరు మాసాలు కావస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి డైవర్స్ పాలిటిక్స్ చేస్తున్నారు**

**రాజంపేట ఎమ్మెల్యే ఆక్వా పార్టీ అమర్నాథరెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి.**

ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ప్రజలకు అలవికాని హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చాక ప్రజలకు మొండి చేయి చూపారని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు గురువారం నాడు రాజంపేట వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మీడియా సంవేశం నిర్వహించారు ఈ సందర్భంగాఅకేపాటి అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వై.యస్ జగన్మోహన్ రెడ్డి అన్ని రకాల వర్గాల వారికి నవరత్నాలు అందించారు. నవరత్నాల కంటే సూపర్ సిక్స్ బెస్ట్ అంటూ చంద్రబాబు మభ్యపెట్టారు. ప్రజలు నమ్మి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారు. ఆరు మాసాలు కావస్తున్న సూపర్ సిక్స్ అమలు చేయకుండా




బోట్లు, లడ్డు. అంటూ డైవర్స్ పాలిటిక్స్ చేశారు కేబినెట్ లో రాష్ట్రంలోని ప్రధాన సమస్యలపై చర్చించకుండా సోషల్ మీడియాపై కక్ష సాధిస్తున్నారు గతంలో టిడిపి సోషల్ మీడియా అప్పటి ముఖ్యమంత్రి జగన్ పై, ఆయన కుటుంబం పై కామెంట్లు పెట్టారు గత ప్రభుత్వం ఇలాంటి ధోరణి అవలంబించలేదు. రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియా కార్యకర్తలను వారి కుటుంబాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వైఎస్ఆర్ జిల్లా ఎస్పీని బదిలీ చేయడం చూస్తే ఎంతటి దుర్మార్గమైన పాలన కొనసాగుతుందో అర్థమవుతుంది వామపక్షాలు సైతం రోడ్డు ఎక్కాయి. మేము కూడా సోషల్ మీడియా బాట పడతాం. మమ్మల్ని సైతం జైల్లో పెట్టండి. వెంటనే అరెస్టులు ఆపకపోతే పోలీస్ స్టేషన్ ల ఎదుట ధర్నాలకు దిగుతాం మాజీ శాసన సభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా కార్యకర్తలను సివిల్ డ్రస్సులలో తీసుకెళ్లి ఎక్కడ పెడుతున్నారో చెప్పడం లేదు. రాష్ట్రంలో మహిళలపై దాడులు అత్త కోడళ్ళపై అత్యాచారం, నందికొట్కూరు ఘటనపై లేని చిత్తశుద్ధి వైఎస్ఆర్ సిపి పై కక్ష సాధింపు పై దృష్టి పెట్టడం బాధాకరం. పోలీసు అధికారులను సస్పెండ్, బదిలీలతో వారి నైతిక స్థైర్యాన్ని దెబ్బతీస్తున్నారు. ఎప్పుడో జరిగిన నీరు చెట్టుకు బిల్లులు చేసుకుంటున్న ప్రభుత్వం, ఉద్యోగులకు జీతాల విషయంలో చిత్తశుద్ధి చూపకపోవడం బాధాకరం. ఫీజు రీయింబర్స్మెంట్, తల్లికి వందనం అందలేదని విద్యార్థులు రోడ్డుపైకి వస్తున్నారు. మహిళలకు 45 ఏళ్లకే పెన్షన్లు, 18 ఏళ్లు దాటిన వారికి 1500 సూపర్ సిక్స్ లో చెప్పి అమలు చేయలేదు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే రాష్ట్రంలో ఎక్కడెక్కడో కేసులు పెడుతున్నారు. అన్నమయ్య జిల్లాలో గాలివీడు మండలానికి చెందిన హనుమంత రెడ్డి కుటుంబం హనుమంత్ రెడ్డి జాడ తెలియక ఆందోళన చెందుతుంది అని ఆయన అన్నారు.

## తోపుడుబండ్ల కార్మికులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**- సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి**

ప్రజాభూమి పోరుమామిళ్ల



పోరుమామిళ్ల పట్టణం లోని తోపుడుబండ్ల వర్కర్ యూనియన్, ఏఐటీయూసీ అనుబంధ సంఘం చొరవతో మీటింగ్ పోలీస్ స్టేషన్ లో గురువారం ఉదయం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ సూచనలు అతిక్రమించవద్దని, అతిగా మైకులు పెట్టవద్దని, వ్యాపారస్తులు ఒకే ప్రాంతంలో తోపుడు బండి ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేసుకోవాలని, ట్రాపిక్ సమస్య ఎక్కువ ఉన్నందున రోడ్డుపైన తోపుడు బండ్లు అటు ఇటు తిప్పవద్దని పోరుమామిళ్ల పోలీసు వారు కార్మికులకు వివరించడం జరిగింది. పోరుమామిళ్ల పోలీసు వారి సౌజన్యంతో, తోపుడుబండ్ల వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం తోపుడుబండ్ల మండల కమిటీ సహకారంతో కార్మికులకు ఐడెంటి కార్డులు ఏర్పాటు చేసుకొని, సిఐ,ఎస్ఐ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సిఐ,ఎస్సై మాట్లాడుతూ రోడ్డుపైన వాహనాలు ఎక్కడబడితే అక్కడ ఆపి వ్యాపారం చేయడం సరైన పద్ధతి కాదు, మైకులు పెట్టడం, వ్యాపారస్తులతో అసభ్యకరంగా మాట్లాడడం, మందు తాగి రోడ్డుపైన వ్యాపారం చేస్తే ఊరుకునేది లేదని అన్నారు, అలాగే మైకులు వీధుల వెంబడి పెట్టుకోండి తప్ప మెయిన్ రోడ్ లో మైకులు ఏర్పాటు చేయవద్దు, అని తెలియజేసి, ఈ తీరు మీరు మార్చుకోకపోతే కార్మికులను కేసులు నమోదు చేసి కోర్టుకు పంపుతానని పోలీసు వారి హెచ్చరించడం జరిగింది. ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు పేరయ్య , సఫా, తోపుడు బండ్ల నాయకులు మహమ్మద్ రఫీ, ఆంజనేయులు, మహబూబ్బాషా, సుబ్రహ్మణ్యం, మస్తాన్, రఫీ, మహమ్మద్, గౌస్, వల్లి, శ్రీనివాసులు, సయ్యద్, హుస్సేన్, పొట్టి మహబూబ్ భాష, నారాయణ, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## వాల్టాచట్టం అతిక్రమించి ఇబ్బందులు పెడుతున్నారు

ప్రజాభూమి పోరుమామిళ్ళ:



వాల్టా చట్టాన్ని, నియమనిబంధనల ను అతిక్రమించి పంటలు పంచుకో కుండా అనేక రకాలుగా ఇబ్బందు లు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని,జిల్లా కలెక్టర్ మీరైన కాపాడాలని కాడే పెద్ద ఓబయ్య, ఆయన భార్య మహాలక్షుమ్మ లు కన్నీటి పర్యంతరమయ్యారు. కడప జిల్లా పోరుమామిళ్ల మండలం సంచర్ల గ్రామ పంచాయతి రామేశ్వరం గ్రామ నివాసి కాడే పెద్ద ఓబయ్య రామేశ్వరం రెవెన్యూ పొలంలోసర్వే నెంబర్ 205-3నందు4.80ఎకరములు భూమిఉన్నది. ఈపొలంలోపంట సాగు కొరకు ఒకసంవత్సరముక్రితం వ్యవసాయ బోరు వేసుకున్నాను. మొదట వేసినబోరుకు నీళ్ళువచ్చేవి. కాని నా బామర్థులైన శ్రీను అను పోలిసు కానిస్టేబుల్ నాపొలం గట్టున ఒక మీటరు దూరంలో బోరు వేశారు. దీంతో మొదటిబోరులో నీళ్ళు ఎండిపోవడంతో రెండు, మూడు బోర్లు వేయగా ఆబోరులకు దరి నిలబడ లేదు. నాలుగో బోరు వేయ గా సదరు బోరు నీటి ద్వారా నేను వ్యవసాయం చేసుకొని జీవనంసాగి స్తున్నాను. అయితే మా ప్రక్క పొలం కలిగిన గౌర శ్రీను అనువ్యక్తిఇటీవల కాలంలో ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి 10 గంటలసమయంలో రహస్యంగా నాబోరుకు సమీపంలో సుమారు40 మీటర్లు దూరంలో బోరువేసివాల్టా చట్టాన్నిఅతిక్రమించారు. కాని నా బోరుకు వాల్టాచట్టం అతిక్రమించారని కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్ పోలీసు అదికారులకు పిర్యాదు చేశాను. దీంతో గౌర శ్రీను పోలీసు కానిస్టేబుల్ అనినన్నుఎవ్వ రు ఏమి చేసుకోలేరని మాపైకి దాడికి దిగడం భయభ్రాంతులకు గురి చేయడం,ఇబ్బందులకు గురిచేస్తూ. నన్ను ఏ పైరు పెట్టుకోనీయకుండా ఇబ్బందులు పెడుతున్నారని వాపో యారు. ఈవిషయాన్ని తహశీల్దార్ కు తెలిపితే వారు గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా విచారణ చేయించి పొలంలో వరి పైరు అయిపోయేంత వరకు బోరు నీటినివాడుకొని,ఇతర పోలాలకు పంటలకు వాడుకోవద్దని ఇరువురి బోర్లుసీజ్ చేయడంజరిగిం దన్నారు. కాని నాకు పైరు లేనందున నా బోరు సీజ్ లలో ఉంది. గౌర శ్రీను మాత్రం ఒకప్రక్క వరిపొలం, మరొక ప్రక్క ఇంకొక పొలంలో మొక్క జొన్న పైరును సాగుచేసేందుకు సిద్ధంచేస్తు న్నారన్నారు. ఇదేబోరునీటినివినియోగం చేసేందుకు సిద్ధమయ్యారు. మేము తహశీల్దార్ కు మల్లి పిర్యా దు చేయగా మేము బోర్లు సీజ్ చేశా ము. మేము కావలి ఉండలేముకదా మీరే చూసి అడ్డుకోమని చెప్పార న్నారు. దీంతో మేము వరి పైరుకే కదా బోరు నీటిని వాడుకునేందుకు అనుమతి తహశీల్దార్ ఇచ్చారు. మీరు వేరే పొలంలో మొక్క జోన్నకు ఈబోరు నీటిని వినియోగించేందు కు వీలు లేదని చెప్పితే వారు నాపైకి దాడికి దిగుతున్నారన్నారు. నీవు ఎక్కడ కనిపించిన చంపేస్తామంటూ బెదిరిస్తున్నారన్నారు. వీరి వలన నాకు ప్రాణ హాని ఉంది. తమరు వారిని పిలిచి విచారించి వాల్ట చట్టా న్ని అతిక్రమించిన వారిపై కటినంగా శిక్షించి న్యాయం చేయుదురని కోరారు.

## మతిస్థిమితం లేని మహిళ ఆత్మహత్య



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని మారుతీ హాల్ రోడ్డు విజయలక్ష్మి వీధికి చెందిన రాజేశ్వరమ్మ (58 )అనే మతిస్థిమితం లేని మహిళ ఆత్మహత్యకు పాల్పడి నట్లు పోలీసులు తెలిపారు పోలీసుల కథనం మేరకు పట్టణంలోని మారుతీ థియేటర్ రోడ్డు, విజయలక్ష్మి వీధికి చెందిన సదాశివారెడ్డి,రాజేశ్వర మ్మలు దంపతులు వీరికి ఇరువురు కుమారులు, అయితే రాజేశ్వరమ్మకు గత రెండు సంవత్సరాల నుంచి మతిస్థిమితం తప్పింది దీంతో కుటుంబ సభ్యులు ఆమెను ఎక్కడికి పంపకుండా జాగ్రత్తగా చూసుకునేవారు రాజేశ్వరమ్మ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటిలోని పాత దుస్తులు అన్ని శరీరంపై కప్పుకొని నిప్పంటించుకుంది ఇంటి నుంచి దట్టమైన పొగలు రావడంతో చుట్టుపక్కల ఉన్నవారు పోలీస్ స్టేషన్కు సమాచారం అందించా రు. దీంతో ఏఎస్ఐ సురేష్ బాబు సంఘటనా స్థలానికి చేరుకొని పూర్తిగా గాయాలైన రాజేశ్వర మ్మ ను ఆస్పత్రికి తరలించారు రాజేశ్వరమ్మను పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కడపకు రిఫర్ చేశారు. కడపకు తరలిస్తుండగా మార్గమధ్యంలో రాజేశ్వర మ్మ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సదాశివారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సురేష్ బాబు తెలిపారు.

## కిషోరి బాలికలకు అవగాహన కల్పించిన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ లక్ష్మీదేవి



ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్ల పట్టణంలోని కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాలలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ లక్ష్మిదేవి కిషోరి బాలికలకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలు ఫోక్సో చట్టం, బాలికల హక్కులు, న్యాయ సంబంధ హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కౌమార దశలో ఉన్న అమ్మాయిలు తొందరపాటు నిర్ణయాలు తీసుకోరాదని, ఆలోచించి నిర్ణయం తీసుకోవా లన్నారు. గుడ్ టచ్... బ్యాడ్ టచ్లను వివరిస్తూ మంచి చెడులు గ్రహించాలన్నారు. ప్రతి అంశంపై అవగాహన ఉన్నపుడే బాలికలు ఉజ్వల భవిష్యత్తు అందుకుంటారన్నారు. సమస్యలు 1098 చైల్డ్ హెల్ప్ లైన్ ద్వారా తెలుపాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, పాఠశాల ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

## పార్టీ సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు ఆర్థిక భరోసా

**- టిడిపి మండల కన్వీనర్ సతీమణి సింగారెడ్డి సునీత**



ప్రజాభూమి, వేంపల్లె

తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు ఆర్థిక భరోసా కలుగుతుందని వేంపల్లి టిడిపి మండల కన్వీనర్. సింగారెడ్డి రామముని రెడ్డి సతీమణి సింగారెడ్డి సునీత పేర్కొన్నారు. వేంపల్లి పట్టణంలోని కాపు వీధిలో గురువారం టిడిపి సభ్యత్వ నమోదును ఆ పార్టీ నాయకులు ముమ్మరంగా నిర్వహించారు. మండల కన్వీనర్ సింగారెడ్డి రామమునిరెడ్డి సతీమణి సునీత సభ్యత్వం యొక్క ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. టిడిపి సభ్యత్వం ఉన్న వారికి పార్టీ రూ. 5 లక్షల ప్రమాద బీమాతో పాటు ఆ కుటుంబానికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. కనుక ప్రతి కార్యకర్త సభ్యత్వం పొందాలని సూచించారు. అనంతరం పలువురి చేత సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు వేమకుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధులకు అన్నదానం

ప్రజాభూమి, వేంపల్లె

అనాథ వృద్ధులకు అన్నదానం చేయడం తనకు ఆనందాన్ని కలిగిస్తోందని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు బండపల్లి శివకేశవరెడ్డి రెడ్డి అన్నారు. తండ్రి బండపల్లె పుల్లారెడ్డి 3వ వర్ధంతి సందర్భంగా ఆయన రాజీవ్ నగర్ కాలనీలోని మదర్ తెరిసా అనాథ వృద్ధాశ్రమంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం తో పాటు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాకుడు వెంకటసుబ్బయ్య, బండపల్లి చెన్నకేశవరెడ్డి, మారుతి ప్రసాద్, వేమయ్య తో పాటు తన స్నేహితులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

# హైకోర్టు న్యాయమూర్తులను కలిసిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు

## -న్యాయస్థానాల ప్రత్యామ్నాయ భవనాల కోసం వినతి




ప్రజాభూమి, హిందూపురంటౌన్

హిందూపురం బార్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం అమరావతిలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులను కలిసి సమస్యలపై విన్నవించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ ఆధ్వర్యంలో న్యాయవాదులు రామచంద్రారెడ్డి, సిద్దు, సుదర్శన్, నాగరాజు రెడ్డి లు ఉమ్మడి అనంతపురం జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ కే.శ్రీనివాస్ రెడ్డి, జస్టిస్ మహేశ్వర్ రావు, హైకోర్టు రిజిస్ట్రార్లు కమలాకర్ రెడ్డి, శ్రీనివాస్ శర్మలను కలిశారు. ఈ సందర్భంగా హిందూపురం న్యాయ సముదాయంలో ప్రస్తుతం జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి, ప్రత్యేక మెజిస్ట్రేట్ న్యాయస్థానాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. నేపథ్యంలో ఇటీవలే రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రత్యామ్నాయ భవనాలను సమకూర్చాలని ఆదేశించడంతో జిల్లా న్యాయమూర్తి జి.శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ లు అందుబాటులో ఉన్న పలు భవన సముదాయాలను పరిశీలించారు. ఇదే విషయాన్ని పరిపాలన న్యాయమూర్తి శ్రీనివాస్ రెడ్డి తదితర హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్లను బార్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి ప్రస్తుతం న్యాయస్థానంలో నిర్వహణకు భవన సముదాయాలు లేకపోవడంతో అటు కక్షిదారులు ఇటు న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. ఇందుకు హైకోర్టు న్యాయమూర్తులు స్పందిస్తూ త్వరలోనే తాత్కాలికంగా భవన సముదాయాలను న్యాయస్థానాల నిర్వహణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే పరిశీలించిన భవన సముదాయాల్లో న్యాయస్థానాల నిర్వహణకు అనువుగా ఉన్న భవన సముదాయాన్ని సమకూర్చేందుకు పరిశీలిస్తున్నట్లు చెప్పారని బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ వివరించారు. ఇందులో భాగంగా ఆయా హైకోర్టు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్లను బార్ అసోసియేషన్ ప్రతినిధులు బొకేలు అందజేసి ఘనంగా సన్మానించారు.

# గ్రామ గ్రామాన సిసి రహదారుల నిర్మాణం తెదేపా తోనే సాధ్యం

## -25 లక్షలతో పులలరేవులు సిసి రహదారుల నిర్మాణం

## -మాజీ ఎంపీటీసీ సాయినాథ్

ప్రజాభూమి, రాప్తాడు



తెదేపాకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ రోడ్లకు మహర్దశ వచ్చిందని గ్రామ గ్రామాన సిసి రోడ్ల నిర్మాణం తెదేపా తోనే సాధ్యమని మాజీ ఎంపీటీసీ సాయినాథ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పుల్లలరేవు గ్రామంలో 25 లక్షలతో నిర్మిస్తున్న సిసి రహదారులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయని మండల తెదేపా ఇన్చార్జ్ ధర్మవరం మురళి పర్యవేక్షణలో అన్ని గ్రామాల్లో పరిటాల రవీంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించి త్రాగు నీటిని ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ రాష్ట్ర పురోగతిని సాధిస్తున్నారని అన్నారు గత వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అధోగతి పాలైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరిగి స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గోపాల్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల శాతం పెంచి పనులను వేగవంతం చేయండి

## -ఎంపీడీవో విజయలక్ష్మి



ప్రజాభూమి, రాప్తాడు

గ్రామాల్లో ఉపాధి కూలీల శాతం పెంచి ఉపాధి పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు . గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందికి సమావేశ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా ఉపాధి హామీ సిబ్బంది చూడాలని గ్రామాల్లో ప్రజలు ఎవరు పనులు లేకుండా వలసలు వెళ్లే పరిస్థితి రాకూడదని ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి వారందరికీ పని కల్పించాలని అన్నారు. గోకులం షెడ్ల నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. ఏపీవో, టిఏలు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు .

# టవర్ క్లాక్ మున్సిపల్ కాంప్లెక్స్ లో అపరిశుభ్రతపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం

## వెంటనే స్పందించి.. శుభ్రం చేయించిన మున్సిపల్ సిబ్బంది

ప్రజాభూమి, అనంతపురము



స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహంతో మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది పరుగులు పెట్టారు. మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం టవర్ క్లాక్ వద్ద ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్ ను ఎంఎల్ఏ పరిశీలించారు. అక్కడ చెత్తాచెదారం పేరుక పోవడం, మద్యం బాటిళ్లు కనిపించడంతో ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. నగరం నడిబొడ్డున ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్ లో ఇంత అధ్వాన్న పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వెంటనే ఇక్కడ శుభ్రం చేయించాలని.. మరోసారి ఇలాంటి పరిస్థితి కనిపించకూడదని ఆదేశించారు. దీంతో మున్సిపల్ అధికారులు యుద్ధప్రాతిపదికన సిబ్బందిని రంగంలోకి దింపి.. మున్సిపల్ కాంప్లెక్స్ లో శుభ్రం చేయించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వినూత్నంగా చేపట్టిన మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం ఎలాంటి ఫలితాలు ఇస్తోందని చెప్పేందుకు ఇది ఒక ఉదాహరణగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. మరోవైపు మున్సిపల్ కాంప్లెక్స్‌లో దుకాణాదారులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

# "అనంత ఆణిముత్యాలు" కింద పేద విద్యార్థులకు సహాయం అందించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

"అనంత ఆణిముత్యాలు" ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ కింద ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. ఆదేశించారు. గురువారం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి "అనంత ఆణ "ముత్యాలు" ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అనంత ఆణిముత్యాలు కింద జిల్లాలో ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులకు ఎంతవరకు మేలు చేయగలుగుతామో.. అంత మేలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎవరైనా సామాజిక, ఆర్థికంగా వెనుకబడి చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్న పేద విద్యార్థులను గుర్తించి కమిటీ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న అర్జీలలో నిజంగా ఎవరైనా అర్హత కలిగిన వారు ఉంటే వారికి సహాయం అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా, జాయింట్ కలెక్టర్ ఉపాధ్యక్షులుగా, డిఆర్వో జనరల్ సెక్రెటరీగా, డిఆర్డిఏ పిడి జాయింట్ సెక్రటరీగా, కలెక్టరేట్ ఏవో ట్రెజరర్ గా, డీఈవో, బీసీ వెల్ఫేర్ డిడి, డిటిడబ్ల్యూఓ, సోషల్ వెల్ఫేర్ డిడి, ఎల్డిఎం ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా అనంత ఆణిముత్యాలు ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీని 2008వ సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాగా, ఈ సొసైటీ కింద బిసి సంక్షేమ శాఖలో తాత్కాలిక ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఎస్సీ మాదిగ కమ్యూనిటీకి చెందిన కే.వెంకటేశులు తన కూతురు కె.రాణికి బ్యాంక్ పరీక్షల శిక్షణ కోసం ఆర్థిక సహాయం చేయాలని దరఖాస్తు చేసుకున్నారని, ఈ విషయమై సంబంధిత తహసిల్దార్, ఆర్డీవో విచారణ నివేదిక ద్వారా అర్హతలు పరిశీలన చేసి విద్యార్థినికి నంద్యాలలోని శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ లో శిక్షణ ఫీజును చెల్లించేందుకు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో కలెక్టరేట్ నుంచి డిఆర్ఓ ఏ.మలోల, డిఈఓ ప్రసాద్ బాబు, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, బిసి సంక్షేమ శాఖ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, ఎల్డిఎం నర్సింగరావు, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఏపిఓ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

## -తల్లిపాలకు మించిన అమృతం మరొకటి లేదు -ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లింగన్న

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రతి తల్లి తమ బిడ్డ ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లింగన్న, గైనకాలజిస్ట్ డాక్టర్ బాబా బుడెన్, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అఫ్తాబ్ పేర్కొన్నారు. తల్లి తప్పనిసరిగా బిడ్డ పుట్టిన వెంటనే పాలు పట్టాలన్నారు. గురువారం స్థానిక జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రిలో న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ శిశు ఆరోగ్య సంరక్షణ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన తర్వాత గంటలోపు తల్లిలో ఉత్పత్తి అయ్యే ముర్రుపాలలో వ్యాధి నిరోధకశక్తి అధికంగా ఉంటుందన్నారు. తప్పనిసరిగా బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి పాలు ఇవ్వాలన్నారు. అదే విధంగా బిడ్డకు ఆరు నెలల వరకు తప్పనిసరిగా అదేవిధంగా బిడ్డకు ఆరు నెలల వరకు ఖచ్చితంగా తల్లిపాలు ఇవ్వాలన్నారు. తద్వారా తల్లి,బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉంటారని చెప్పారు. తల్లి బిడ్డకు సక్రమంగా పాలు పట్టడం వల్ల తల్లికి కూడా ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు. ఆరు నెలల అనంతరం తల్లిపాలతో పాటు ఇంట్లో వండిన అదనపు ఆహారాన్ని ఇవ్వాలన్నారు. పోత పాలు, రసాయనిక ఆహార పదార్థాలను ఇవ్వడం వల్ల పిల్లల ఆరోగ్యం దెబ్బతింటుందని పేర్కొన్నారు. భవిష్యత్తు సమాజానికి ఆరోగ్యవంతమైన యువతను అందించాలన్న ఉద్దేశంతోనే ఈ న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం పౌష్టికాహారానికి సంబంధించిన లోగోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ ఓబుళమ్మ, సుశీల, న్యాయవాదులు కళావతి, నవేరా, సంతోషి కుమారి, పార్వతి, భాగ్య, హబ్సా, లోక్ అదాలత్ శారద పాల్గొన్నారు.

# క్యాన్సర్ నివారణకు స్క్రీనింగ్ ముఖ్యం- డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి

ప్రజాభూమి, అనంతపురము



క్యాన్సర్ నివారణకు స్క్రీనింగ్ ముఖ్యమని డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి పేర్కొన్నారు. జాతీయ క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం క్యాన్సర్ పై విజయం-స్క్రీనింగ్ తో సాధ్యం అనే నినాదంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి తెలుగు తల్లి విగ్రహం వరకు వెళ్లి, తిరిగి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించిన అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈబిదేవి మాట్లాడుతూ, ఇప్పుడున్న మొత్తం క్యాన్సర్లలో రొమ్ము క్యాన్సరు, గర్భాశయం ముఖద్వారా క్యాన్సరు, నోటి క్యాన్సర్ దాదాపు 34 శాతం ఉన్నాయని ఒక అంచనా అని అన్నారు. ఈ నెల 14వ తేదీన ప్రభుత్వం లాంఛనంగా నిర్వహించే గృహ సందర్శనలో ప్రజలందరూ భాగస్వాములై క్యాన్సర్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రాథమికంగా క్యాన్సర్ వ్యాధిని గుర్తిస్తే తదుపరి చికిత్సలు సులభతరమవుతాయని, తద్వారా మనిషి ఆయుః ప్రమాణం పెంచుకోబడుతుందన్నారు. అలాగే ప్రజలందరూ పొగాకు, ధూమపానం వంటి వ్యసనాలకు దూరంగా ఉంటూ మంచి ఆహారపు అలవాట్లను, యోగ మరియు శారీరిక వ్యాయామం, మానసిక ఆరోగ్యం పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమం నిర్వహణ అధికారి డా.జి.నారాయణస్వామి, సెకండరీ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ పాల్ రవికుమార్, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్ డా. సుజాత, ప్రివెంటివ్ ఆంకాలజీ మెడికల్ కళాశాల యూనిట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ డా.మధుసూదన్, డాక్టర్లు నిహారిక, సుమన, కమ్యూనిటీ మెడిసిన్ పీజీలు డాక్టర్లు సునీల్, శ్రీహర్ష, మోనిక, మనీషా, రోనాల్డో, గీతాంజలి, మరియు రేడియో డయాగ్నసిస్ డాక్టర్ ప్రశాంతి, ఈఎన్టి వైద్యులు హెచ్వోడి డా.రాజేష్, డిపిఎమ్ఓ రవి, డియంఓ ఓబులు, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, ఎన్సిడి స్టాఫ్ ప్రేమ్ బాబు, అంజి, టొబాకో సోషల్ వర్కర్ శ్రీరాములు, కిషోర్ మౌనిక, డిఈఐసి మేనేజర్ డి.రజిత మరియు సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు, నర్సింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం విక్రేతలు అరెస్ట్

## -నిబంధనలు అతిక్రమిస్తే పీడి యాక్ట్ -తహసిల్దార్ ఎదుట బైండోవర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ స్టేషన్ పరిధిలో ఆకస్మిక దాడులు నిర్వహించి అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గత రెండు రోజులుగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కర్ణాటక అక్రమ మద్యం కార్యకలాపాలు నిర్వహిస్తున్న పరిగి మండలం కొడిగెనహళ్లికి చెందిన అశ్వర్త నారాయణ, నరసాపురం కు చెందిన సిన్న అలియాస్ శీనా, శీగుపల్లి కి చెందిన నాగరాజు, ఎర్రగుంటకు చెందిన నాగరాజు, సీతారాంపురం కు చెందిన గోవిందప్ప, రొద్దం మండలం శేషాపురం కు చెందిన సర్ఫుద్దీన్ లను అరెస్టు చేయడం జరిగిందన్నారు. అలాగే హిందూపురం పట్టణంలోని మోడల్ కాలనీకి చెందిన విజయ్ కృష్ణ, రియాజ్ ఖాన్ లను అరెస్టు చేసి మొత్తం ఎనిమిది మందిపై ఏడు కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. వారి నుండి కర్ణాటక రాష్ట్రానికి చెందిన 716 మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని, మూడు ద్విచక్ర వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. దీనికి తోడు ముగ్గురు పాత ముద్దాయిలకు సెక్షన్ 129 భారతీయ నాగరిక సురక్షా సంహిత చట్టం క్రింద హిందూపూర్ మండల తహసీల్దార్ దగ్గర ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల పూచికత్తు మీద, ఒక సంవత్సర కాలానికి బైండోవర్ చేసినట్లు చెప్పారు. అనంతరం కర్ణాటక రాష్ట్ర మద్యం విక్రయించినా, లావాదేవీలు చేసినా కేసులు నమోదు చేసి, ఒకే వ్యక్తి మీద రెండు కేసులు నమోదయితే పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ మద్యం వ్యాపారులు, అక్రమ మద్యం వ్యాపారం చేయకుండా సత్ప్రవర్తన మెలగాలని సూచించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫరూక్, హెడ్ కానిస్టేబుల్స్ నరసింహ, రమణ, సతీష్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్ ఆంజనేయులు, సురేష్,సుధాకరెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, రంగధామ, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి వేళల్లో అనవసరంగా తిరిగితే కఠిన చర్యలు!

## -10 గంటలకు మూసివేయాలి-వ్యాపార వర్గాలు సహకరించాలి

## - అసాంఘిక చర్యలు అణచి వేసేందుకే-డియస్పి కెవి మహేష్



ప్రజాభూమి, హిందూపురం

హిందూపురంలో పోలీస్ శాఖ సరికొత్త నిబంధనలను అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. వ్యాపార,వాణిజ్య కేంద్రమైన హిందూపురం పట్టణంలో ఇటీవల చోటు చేసుకున్న ఆసాంఘిక పరిణామాలను పోలీసు శాఖ తీవ్రంగా పరిగణలోకి తీసుకుంది. ప్రధానంగా వివిధ ప్రాంతాల్లోని కొందరు యువకులు మద్యం... గుట్కా వంటి వాటిని తీసుకొని అర్ధ రాత్రి అయినా అల్లరి, చిల్లరగా తిరుగుతూ అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్న సంఘటనలను డియస్పి మహేష్ తీవ్రంగా పరిగణస్తున్నారు. దీంతో పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఈనెల 11వ తేది నుండి కొత్త నిబంధనలు అమలు పరుస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎస్పి రత్న ఆదేశాలతో కఠిన చర్యలు తీసుకు%శీ%టామన్నారు. పట్టణలోని హొటళ్ళు, రెస్టారెంట్లు, వ్యాపార, వాణిజ్య సముదాయాలు, చిరు వ్యాపారులు తప్పకుండా ఈ నిబంధనలు పాటించాలన్నారు. కేవలం ప్రభుత్వ అనుమతి పొందిన బార్ మరియు రెస్టారెంట్లకు మాత్రం రాత్రి 11 గంటల వరకు అనుమతి ఉంటుందన్నారు. నేరాలను నియంత్రించాలన్న ఉద్దేశ్యంతో ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకోవడం జరుగుతోందన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డియస్పి కోరారు. ఇకపోతే నంబర్ ప్లేట్లు లేని వాహనాలు... సైలెంసర్లు తీసివేసి నడిపే వాహన చోదకులపై ఇకపై ప్రత్యేక దృష్టి వహిస్తామన్నారు. శాంతిభద్రతలు కాపాడేందుకు ఈ నిర్ణయాలకు అందరూ సహకారం అందివవాలన్నారు.

# కిడ్నీ బాధితుడికి వీరభద్రాలయ చైర్మన్ ఆర్థిక సహకారం

ప్రజా భూమి, లేపాక్షి

మండల పరిధిలోని గలిబిపల్లి గ్రామానికి చెందిన కిడ్నీ బాధితుడు చౌడప్పకు లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ ఆర్థిక సహకారమంద చేశారు. ఇటీవల చౌడప్ప తన వ్యాధి గురించి చైర్మన్ రామానందం కు తెలియజేసి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహకారం అందించాలని తన ఆవేదనను విన్నవించుకున్నారు. అందుకు స్పందించిన చైర్మన్ రమానందన్ గురువారం సాయంత్రం గలిబి పల్లి గ్రామానికి చేరుకొని కిడ్నీ బాధితుడు చౌడప్పను పరామర్శించి తన వంతు సహాయంగా అతని వైద్య ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా రమానందన్ మాట్లాడుతూ ,తాను వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్గా పదవి బాధ్యతలు చేపట్టినప్పటినుండి లేపాక్షి ఆలయానికి వచ్చే పర్యాటకులను పెంచేందుకు వివిధ రకాల ధార్మిక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. గతంలో జరిగిన శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు .ఇటీవల జరిగిన దసరా ఉత్సవాలను కూడా పది రోజులపాటు ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి తన వంతు ప్రయత్నం చేశానన్నారు .చోళ సముద్రం చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధికి తను విశేష కృషి చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు పలువురు వ్యాధి బాధితులకు ,అనాధలకు ఆర్థిక సహకారం అందించానన్నారు .అందులో భాగంగానే గురువారం సాయంత్రం కిడ్నీ వ్యాధి బాధితునికి ఆర్థిక సహకారం అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కిడ్నీ బాధితుడు చౌడప్ప కుటుంబ సభ్యులు తమకు ఆర్థిక సహకారం అందించిన చైర్మన్ రమానందన్ కు కృతజ్ఞతలు తెలియపారు.తన తల్లి పేరున చారిటబుల్ ట్రస్ట్ ను ప్రారంభించానని అందులో భాగంగా కూడా ఇప్పటికే పలు పాఠశాలలకు ,విద్యార్థులకు అవసరమైన వస్తు సామాగ్రిని సమకూర్చడం జరిగిందన్నారు. సమాజసేవే ధ్యేయంగా తాను ముందడుగు వేస్తానని చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బోర్ల ఆంజన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677